www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
విశ్వంభర
అక్షరం సాక్షిగా..
ఆదివారం
23-03-2025
సంపుటి : 01 | సంచిక : 319 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

ఢిల్లీ బడ్జెట్‌పై 10 వేల

సూచనలు అందాయి

- వాటిని పరిగణలోకి తీసుకొని బడ్జెట్‌ను రూపొందిస్తాం
- మహిళల ఆర్థిక సాధికారత, విద్య, ఆరోగ్యం, యమునా నది ప్రక్షాళన, కాలుష్యం వంటివాటికి ప్రాధాన్యం
- బీజేపీ ప్రభుత్వం ఢిల్లీని అభివృద్ధి బాటలో నడుపుతుంది
- సీఎం రేఖాగుప్తా

2

హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు

జ్ఞానపీఠ్ అవార్డు

- ఛత్తీస్‌గఢ్ నుంచి ఈ అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మొదటి రచయిత
- శుక్లా ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయిత
- హిందీ సాహిత్యం, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన కృషికిగానూ వరించిన అవార్డు



2

డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాం

- పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నాం
- తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నాం
- రూపాయి చెల్లిస్తే తెలంగాణకు 42 పైసలే తిరిగొస్తున్నాయి
- బిహార్‌మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది
- రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి
- డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది
- పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని కట్టడి చేయాల్సి ఉంది
- జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవు
- దక్షిణాదిని సెకండరీ సిటిజన్లుగా ఉత్తరాది మారుస్తుంది
- ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోం
- డీలిమిటేషన్‌పై ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- డీలిమిటేషన్‌పై రెండో సమావేశం హైదరాబాద్‌లో పెట్టాలని సూచించిన రేవంత్
- ప్రతిపాదనను అంగీకరించిన తమిళ సీఎం స్టాలిన్

చెన్నై: కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు.

'తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తెలంగాణకు 42 పైసలు తిరిగొస్తున్నాయి. తమిళనాడుకు 26 పైసలు, కర్ణాటకకు 16 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి.. **మిగతా2లో...**

రాబోయే రోజుల్లో..
అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే

- సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం
- తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు
- పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవు
- ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుంది
- మాజీ సీఎం కేసీఆర్

విశ్వంభర, సిద్దిపేట: రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామన్నారు. గోదావరి కన్నీటి గోస పేరిట రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో రామగుండం నుంచి ఎర్రవల్లి వరకు 180 కిలోమీటర్ల పాదయాత్ర శనివారం కేసీఆర్ ఫాం హౌజ్ కు చేరుకుంది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందంతో సమావేశమైన కేసీఆర్.. కీలక వ్యాఖ్యలు చేశారు.బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వచ్చినట్టుగా.. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం.. **మిగతా2లో...**

డీలిమిటేషన్‌పై

అన్ని రాష్ట్రాలు ఏకమవ్వాలి

- దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోంది
- డీలిమిటేషన్ వల్ల తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య తగ్గిపోతుంది
- కేంద్రం చూపించే వివక్షతో దక్షిణాది పూర్తిగా నష్టపోతుంది
- అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉంది
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

2

యువత జీవితాల్లో మార్పుకే రాజీవ్ యువ వికాస పథకం

- ఈ పథకం విజయవంతానికి అధికారులు అంకితభావంతో, పవిత్ర యజ్ఞంలా పనిచేయాలి
- ఈ పథకానికి నిధుల సమస్యనే లేదు
- జూన్ 2 నుంచి స్వయం ఉపాధి పథకాల మంజూరి పత్రాలు అందజేస్తాం
- మధ్య దళారీల పైరవీలను ఎక్కడికి అక్కడ కట్టడి చేయండి
- రాజీవ్ యువ వికాస పథకం అమలుపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష
- సమీక్ష సమావేశానికి హాజరైన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

విశ్వంభర, హైదరాబాద్ : ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస పథకం ద్వారా యువత జీవితాల్లో మార్పు తీసుకురావడం కోసం అధికారులు అంకితభావంతో పని చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్దేశించారు. శనివారం అసెంబ్లీ కమిటీ హాల్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రాజీవ్ యువ వికాస పథకం అమలు గురించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 59 వేల మంది పైగా ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, ఉద్యోగాలు రానటువంటి యువత వారి కాళ్ళ మీద వారు ఆర్థికంగా నిలబడటానికి రాజీవ్ యువ వికాస.. **మిగతా2లో...**

డీలిమిటేషన్‌పై కలిసిన వారంతా..

దొంగల ముఠానే

- గత పదేళ్లలో తెలంగాణలో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించలేదు
- కాంగ్రెస్ హయాంలోనూ రైతులను ఆదుకున్న దాఖలాలు లేవు
- కేంద్రమంత్రి బండి సంజయ్



2

స్టాక్ మార్కెట్ పేరుతో
రూ.1.22 కోట్లు టోకరా..

- మోసాలకు పాల్పడుతున్న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అంకిత్ అరోరా
- నిందితుడిని అరెస్టు చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు
- 11 ఏటీఎం కార్డులు, 2 సెల్‌ఫోన్లు, 11 సిమ్‌కార్డులు స్వాధీనం

2

అరుణ్ అంబేద్కర్ బోర్ర
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోంది'' అని రేవంత్‌రెడ్డి వివరించారు.

''రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని కట్టడి చేయాల్సి ఉంది. లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోడీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలి. జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవు. ఇలా చేస్తే దక్షిణాది రాజకీయ వాణి కోల్పోతుంది. దక్షిణాదిని సెకండరీ సిటిజన్లుగా ఉత్తరాది మారుస్తుంది. జనాభా ఆధారంగా చేపట్టే డీలిమిటేషన్‌ను ఆమోదించొద్దని ఈ భేటీలో నిర్ణయం తీసుకున్నాం. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోం'' అని రేవంత్ స్పష్టం చేశారు.

రేవంత్ ప్రతిపాదనకు స్టాలిన్ అంగీకారం..

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో చెన్నై వేదికగా జరుగుతోన్న డీలిమిటేషన్ సమావేశంలో కీలక నిర్మాణాలు చేశారు. 25 ఏళ్ల వరకు పునర్విభజన చేయకూడదని ఏకగ్రీవంగా తీర్మానించారు. పునర్విభజనకు వ్యతిరేకంగా తెలంగాణలోనూ సమావేశం పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. రేవంత్ ప్రతిపాదనకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో పాటు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా అంగీకారం తెలిపారు. అంతకుముందు స్టాలిన్ మాట్లాడుతూ.. ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. కేంద్రం ఏకపక్ష నిర్ణయాన్ని అందరం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అన్నారు. ప్రస్తుతమున్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరుగనివ్వకూడదని అన్నారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను కూడా చెప్పలేని పరిస్థితులు వస్తాయని అన్నారు.

కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుందని అన్నారు. ఎలాంటి చర్చలు చేపట్టకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రం భావిస్తోంది. అలా జరిగితే అది మనకు డేంజర్ బెల్ లాంటిదే అని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు పాల్గొన్నారు.

డీలిమిటేషన్‌పై హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల రెండో సమావేశం హైదరాబాద్ వేదికగా రెండు రోజుల పాటు జరుగబోతోంది. ఇందులో దక్షిణాది రాష్ట్రాల నేతల భేటీ అవుతారు. సమావేశం తర్వాత బహిరంగ సభ నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. త్వరలో తేదీలు ఖరారు చేస్తామని తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటించారు.

రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే

(మొదటి పేజీ తరువాయి)

సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.మ్యానిఫెస్టోలో పెట్ట కున్నా కల్యాణలక్ష్మి, రైతు బంధు పథకాలను ప్రజలకు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదీ, అయితే... హామీలను అమలు చేయని ఘనత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని అన్నారు. తెలంగాణకు ఆనాడు బలవంతంగా ఆంధ్రంలో కలిసి ఇందిరా గాంధీ మోసం చేశారన్నారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచే వాడే కాదని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్కో కేసీఆర్ లా తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ మెడపై కత్తి పెట్టిన తెలంగాణ ప్రయోజనాల కోసం వెనకడుగు వేయలేదని, తెలంగాణ కోసం పోరాడే దీ బీఆర్ ఎస్ పార్టీ నే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, పుట్ట మధు, వంటేరు ప్రతాప్ రెడ్డి, మాదాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు జ్ఞానపీఠ్ అవార్డు

ఢిల్లీ: ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లా జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికయ్యారు. 2024 ఏడాదికి సంబంధించి జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఛత్తీస్‌గఢ్ నుంచి ఈ అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న మొదటి రచయిత శుక్లానే కావడం విశేషం.భారతీయ సాహిత్యానికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 'జ్ఞానపీఠ్ అవార్డు'ను అందజేస్తారు. 1944లో ఏర్పాటైన ఈ పురస్కారాన్ని.. దేశంలోనే అత్యున్నత సాహిత్య గౌరవంగా పరిగణిస్తారు. శుక్లా ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయిత. ఈ పురస్కారం కింద రూ.11 లక్షల నగదు, సరస్వతి కాంస్య విగ్రహాన్ని అందజేస్తారు. హిందీ సాహిత్యం, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అద్భుతమైన కృషికిగానూ ఈ అవార్డు వరించింది. 1999లో ఆయన సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఇక గత ఏడాది ఉర్దూ కవి, సినీ గేయరచయిత గుల్జార్ , సంస్కృత పండితుడు జగద్గురు రామభద్రాచార్య ఈ పురస్కారాన్ని అందుకున్న సంగతి తెలిసిందే.

ఢిల్లీ బడ్జెట్‌పై 10 వేల సూచనలు అందాయి

ఢిల్లీ : త్వరలో ప్రవేశపెట్టనున్న వికసిత్ ఢిల్లీ బడ్జెట్ విషయంలో ప్రజల నుంచి 10 వేల సూచనలు అందినట్లు ముఖ్యమంత్రి రేఖాగుప్తా వెల్లడించారు. ఇందులో మహిళల ఆర్థిక సాధికారత, విద్య, ఆరోగ్యం, యమునా నది ప్రక్షాళన, కాలుష్యం వంటివాటికి బడ్జెట్ లో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆమె ప్రకటించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం 'ఖీర్' వేడుకతో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. దేశరాజధానిలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 24 నుంచి 28 వరకు జరగనున్నాయి. మార్చి 25న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను సిద్ధం చేసే ముందు ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు తమ ప్రభుత్వం నిపుణులతో సహా సమాజంలోని వివిధ వర్గాలను సంప్రదించిందని రేఖా గుప్త తెలిపారు. ప్రజల నుంచి మెయిల్ ద్వారా 3,303 సూచనలు రాగా.. వాట్సప్ ద్వారా 6,982 సూచనలు వచ్చినట్లు వెల్లడించారు. వాటిని పరిగణలోకి తీసుకొని బడ్జెట్‌ను రూపొందిస్తామని అన్నారు. ప్రజల ప్రాథమిక అవసరాలను, ఉపాధి కల్పనను దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఢిల్లీని అభివృద్ధి బాటలో నడుపుతుందని పేర్కొన్నారు.

స్టాక్ మార్కెట్ పేరుతో రూ.1.22 కోట్లు టోకరా..

విశ్వంభర, హైదరాబాద్: స్టాక్ మార్కెట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అంకిత్ అరోరాను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 11 ఏటీఎం కార్డులు, 2 సెల్‌ఫోన్లు, 11 సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అంకిత్ అరోరా స్టాక్ మార్కెట్ పేరుతో సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తి నుంచి రూ.1.22 కోట్లు కాజేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు.. అంకిత్‌ను అరెస్టు చేశారు. నిందితుడిపై దేశవ్యాప్తంగా ఇప్పటికే 23 కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

డీలిమిటేషన్‌పై కలిసిన వారంతా దొంగల ముఠానే

విశ్వంభర, హైదరాబాద్: గత పదేళ్లలో తెలంగాణలో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించలేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కాంగ్రెస్ హయాంలోనూ రైతులను ఆదుకున్న దాఖలాలు లేవని చెప్పారు. ప్రస్తుతం వడగళ్ల వానతో నష్టోయిన రైతులకు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో సమీక్షలు, సర్వేలు, నివేదికల పేరుతో కాలం గడిపారన్నారు. సర్వే చేసి వారం రోజుల్లో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలిపారు. ''డీలిమిటేషన్‌పై కలిసిన వారంతా దొంగల ముఠానే. భారాస, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటే. కేసుల నుంచి తప్పించుకునేందుకు భారాసకు కాంగ్రెస్ సహకరిస్తోంది. దిల్లీలో కలిసి ఉంటారు.. గల్లీలో కొట్లాడుకుంటారు. డీఎంకే భేటీకి రెండు పార్టీలు వెళ్లాయంటే.. ఇద్దరూ ఒక్కటా?కాదా? కేసుల విషయంలో కేసీఆర్ కుటుంబానికి ఒక్క నోటీసు కూడా ఇవ్వట్లేదు. భాజపాకు వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడుతున్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ ఇంకా మొదలు కాలేదు. ఆరు గ్యారంటీల హామీల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ యత్నిస్తోంది. తమిళనాడులో డీఎంకే రూ.వెయ్యి కోట్ల మద్యం కుంభకోణం చేసింది. డీఎంకేను సాగనంపేందుకు అక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ప్రజల దృష్టి మళ్లించేందుకు పక్కా ప్రణాళికతో ఇదంతా చేస్తున్నారు. దక్షిణాదిలో సీట్ల సంఖ్య తగ్గించబోమని అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. డీలిమిటేషన్‌కు ఎలాంటి నియమ నిబంధనలు పెట్టలేదని చెప్పారు. చెన్నైలో జరిగేది మాఫియా ముఠాల సమావేశం. అవినీతి, స్కామ్ పార్టీలు కలిసి భాజపాను అప్రతిష్ఠ పాలు చేసేందుకు యత్నిస్తున్నాయి.'' అని బండి సంజయ్ మండిపడ్డారు.

యువత జీవితాల్లో మార్పుకే రాజీవ్ యువ వికాస పథకం

(మొదటి పేజీ తరువాయి)

పథకం ద్వారా స్వయం ఉపాధి పథకాలు అందించాలని తీసుకున్న నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయడానికి అధికారులు చాలా నిబద్ధతతో, పవిత్ర యజ్ఞంలా పనిచేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించడానికి ముందే వనరుల సమీకరణకు సంబంధించి ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకున్నామని, ఈ పథకానికి నిధుల సమస్య కూడా లేదని ఈ సందర్భంగా వివరించారు. రాజీవ్ యువ వికాస పథకంలో లబ్ధిదారుడికి మంజూరి పత్రం అందజేసినప్పటి నుంచి ఎంపిక చేసుకున్న యూనిట్ ఏర్పాటు చేసుకొని వ్యాపారంలో స్థిర పడేంత వరకు కావలసిన సహకారాన్ని అందిస్తూ యువత జీవన ప్రమాణాలు పెంచే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. బ్యాంకు మార్జిన్‌తో కలిపి రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం 9వేల కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెడుతున్నదని, ఈ డబ్బులతో యువత వారి కాళ్ళ మీద వారు నిలబడి తమదైన శైలిలో వ్యాపారంలో రాణించి అభివృద్ధి చెందాలన్నా ప్రభుత్వ ఆలోచన విధానాన్ని వంద శాతం అమలు చేసే విధంగా అధికారుల పనితీరు ఉండాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఈడబ్ల్యూఎస్ శాఖలను సమన్వయం చేస్తూ ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి రాజీవ్ యువ వికాస్ మిషన్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ మిషన్ బాధ్యతలు సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా శాఖల వారీగా ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో పర్యవేక్షించడానికి ఒక అధికారిని ప్రత్యేకంగా నియామకం చేయాలని ఆదేశించారు. నిర్దేశించుకున్న ముందస్తు జాబ్ క్యాలెండర్ ప్రకారం ఏప్రిల్ 5లోగా దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేసి ఏప్రిల్ 6 నుంచి మూడు వారాల్లో మండల స్థాయిలో లబ్ధిదారుల ఎంపికకు స్క్రూటినీ చేయాలని చెప్పారు. ఆ తర్వాత లబ్ధిదారుల జాబితాను జిల్లా కలెక్టర్ కు మండల అధికారులు పంపించాలన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ వారం రోజుల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా ఇన్చార్జి మంత్రి అనుమతి కోసం పంపించి అప్రూవల్ వచ్చిన తర్వాత లబ్ధిదారులను ప్రకటించాలన్నారు. జూన్ రెండు నాడు స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు రాష్ట్ర వ్యాప్తంగా మంజూరి పత్రాలను అందజేయాలన్నారు.. జూన్ 2 నుంచి 9 వరకు లబ్ధిదారులకు సంబంధించిన పత్రాలను నియోజకవర్గాల్లో పంపిణీ చేయాలని చెప్పారు. ఆ తర్వాత లబ్ధిదారులకు వ్యాపార మెలకువలకు సంబంధించిన నైపుణ్యం అందించడానికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్దేశించారు. ఈ ప్రక్రియలో ఎక్కడ కూడా మధ్య దళారీల పైరవీలు లేకుండా ఎక్కడికక్కడ కట్టడి చేయాలని, లబ్ధిదారుల ఎంపిక చాలా పారదర్శకంగా ఉండాలని సూచించారు. నిర్దేశించుకున్న కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో వంది శాతం అమలు కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ ఉన్నత అధికారులు ఈ శ్రీధర్, శరత్, శ్రీధర్, దివ్య దేవరాజన్, తఫ్సీర్ ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

డీలిమిటేషన్‌తో రాజకీయ అధికారాలను కోల్పోతాం

పునర్విభజన మనకు డేంజర్ బెల్: పినరయి విజయన్

చెన్నై: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం జరిగింది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు.

'డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుంది. ప్రస్తుతమున్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలి. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుంది. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతాం'' అని స్టాలిన్ వ్యాఖ్యానించారు.

తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాజా భేటీని 'జాయింట్ యాక్షన్ కమిటీ ఫర్ ఫెయిర్ డీలిమిటేషన్'గా పిలుద్దామని తమిళనాడు సీఎం ప్రతిపాదించారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. ''జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయి. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించలేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డాం'' అని అన్నారు.

పునర్విభజన మనకు డేంజర్ బెల్: పినరయి విజయన్

ఈసందర్భంగా కేరళ సీఎం పినరయి విజయన్ మాట్లాడుతూ.. ''ఎలాంటి చర్చలు చేపట్టకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రం భావిస్తోంది. అలా జరిగితే అది మనకు డేంజర్ బెల్ లాంటిదే. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం తగ్గితే.. దేశ సంపదలో మన వాటా కూడా తగ్గుతుంది. దీన్ని మనం ఎన్నటికీ అనుమతించకూడదు'' అని అన్నారు.

చెన్నై వేదికగా తమిళనాడు సీఎం స్టాలిన్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సుకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పాల్గొన్నారు.

మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు..

- స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా.. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసుకు చర్యలు తీసుకోవాలని స్పీకర్ కు విజ్ఞప్తి చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి ఇచ్చిన సమాధానం సభను తప్పుదోవ పట్టించేదిగా ఉందని వినతి పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్ గా కొనసాగుతున్నాయి.ఈ క్రమంలో శనివారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రోడ్లు భవనాల శాఖకు సంబంధించిన ప్రశ్నపై సమాధానం ఇచ్చే సందర్భంలో బీఆర్ఎస్ పాలనలో సీఆర్ఎస్ నిధులు రాలేదని ,నల్లగొండ నియోజకవర్గ రోడ్లకు నిధులు కేటాయించలేదని ,ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్కు ఎస్క్రో అకౌంట్ తెరవలేదని చెప్పి, సభను సభ్యులను తప్పుదోవ పట్టించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో సీఆర్ఎఫ్ నిధులు వచ్చాయని, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ కు సంబంధించి ఎస్క్రో అకౌంట్ తెరవడం జరిగిందని, నల్లగొండ నియోజకవర్గంలో రోడ్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.

ఇక ఈ మూడు అంశాలకు సంబంధించిన ఆధారాలు లేఖ ద్వారా ఇచ్చామని చెప్పారు. ఇక ఇదిలా ఉండగా.. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా ఇచ్చిన సమాధానం పూర్తిగా అవాస్తవమని, ఉద్దేశపూర్వకంగా సభకు తప్పుడు సమాచారం ఇచ్చి, సభా గౌరవాన్ని తగ్గించడమే కాక సభ్యుల హక్కులను భంగం కలిగించారని తెలిపారు. దీనిపై శాసన నిబంధనల ప్రకారం బీఆర్ఎస్ శాసన సభాపక్షం తరపున మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, కేపీ వివేకానంద్ గౌడ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు.



డీలిమిటేషన్‌పై

అన్ని రాష్ట్రాలు ఏకమవ్వాలి

చెన్నై: డీలిమిటేషన్‌పై ప్రశ్నించకుంటే తమను చరిత్ర క్షమించదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ అంశంపై అన్ని రాష్ట్రాలు ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ''దక్షిణాది రాష్ట్రాలపై బీజేపీ ప్రభుత్వం వివక్ష చూపిస్తోంది. డీలిమిటేషన్ వల్ల తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య తగ్గిపోతుంది. కేంద్రం చూపించే వివక్షతో దక్షిణాది పూర్తిగా నష్టపోతుంది. జనాభా ఆధారంగా సీట్లు పెంచడం సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం. ఈ విధానాన్ని అవలంబిస్తే అనేక నష్టాలున్నాయి. దేశాభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు నష్టం కలిగిస్తుంది. డీలిమిటేషన్ విధానాన్ని అనుసరించడం ద్వారా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉంది'' అని కేటీఆర్ పేర్కొన్నారు.

కార్మికుల వెలికితీతలో ఎందుకింత జాప్యం?

- ఎస్ఎల్‌బీసీ ఘటనలో కార్మికులు చిక్కుకుపోయి నెల రోజులు గడుస్తుంది
- వారు ఏమయ్యారో ఇప్పటికీ తెలియని పరిస్థితి
- ఒక కార్మికుడి మృతదేహాన్ని వెలికి తీశారు
- ఏడుగురి జాడ గుర్తించలేకపోయారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

విశ్వంభర, హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కార్మికులు చిక్కుకుపోయి నెల రోజులు గడుస్తున్నా వారు ఏమయ్యారో ఇప్పటికీ తెలియని పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక కార్మికుడి మృతదేహాన్ని వెలికి తీయడం తప్ప మిగిలిన ఏడుగురి జాడ గుర్తించలేకపోయారని విమర్శించారు. ''పొట్ట కూటి కోసం వచ్చి ప్రమాదంలో చిక్కుకున్న వారిని తలుచుకుంటే గుండె తరుక్కుపోతోంది. వెలికితీతలో ఎందుకింత జాప్యం జరుగుతోంది. దీనిలో ప్రభుత్వ వైఫల్యం కూడా ఉంది'' అని అన్నారు.''ఈ ప్రమాదానికి, బాధిత కుటుంబాలు అనుభవిస్తున్న తీవ్ర వేదనకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి. సొరంగంలో చిక్కుకుపోయిన మిగతా కార్మికుల పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మంత్రులు చెప్పిన గడువు కూడా తీరింది. కానీ, సహాయక చర్యల్లో చెప్పుకోదగ్గ పురోగతి మాత్రం సాధించలేకపోయారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించాలి. వారి జాడ గుర్తించాలి. నెల రోజులుగా ఎస్ఎల్‌బీసీ వద్ద ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై పూర్తి వివరాలు వెల్లడించాలి'' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

డీలిమిటేషన్ విధివిధానాలే ఇంకా ఫైనల్ కాలేదు..

- తమిళనాడు సమావేశంపై కిషన్ రెడ్డి విమర్శలు

విశ్వంభర, హైదరాబాద్ : తమిళనాడులోని చెన్నై వేదికగా జరిగిన దక్షిణాది రాష్ట్రాల నేతల సమావేశంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డివిమర్శలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకేవి దిగజారుడు రాజకీయాలు అని అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అసలు డీలిమిటేషన్ విధివిధానాలే ఇంకా కాలేదు.. అప్పుడే దేశంలో దక్షిణాది, ఉత్తరాది అంటూ దేశాన్నే విభజించేలా కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఫైర్ అయ్యారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, తమిళనాడులో డీఎంకే ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిపోయింది. దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ కుట్రకు ప్లాన్ చేశారని విమర్శించారు. అంతేకాదు.. ఈ సమావేశంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అని మరోసారి రుజువైందని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రానికి డీలిమిటేషన్‌తో అన్యాయం జరుగదని.. అలాగే చట్టం రూపొందిస్తామని చెప్పారు. దక్షిణ భారత్‌పై ప్రధాని మోడీకి ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. బీజేపీపై విషం కక్కడమే కాంగ్రెస్, డీఎంకే, బీఆర్ఎస్ ప్లాన్ అని తెలిపారు.ఇదిలా ఉండగా.. డీలిమిటేషన్‌పై హైదరాబాద్‌లో దక్షిణాది రాష్ట్రాల రెండో సమావేశం హైదరాబాద్ వేదికగా రెండు రోజుల పాటు జరుగబోతోంది. ఇందులో దక్షిణాది రాష్ట్రాల నేతల భేటీ అవుతారు. సమావేశం తర్వాత బహిరంగ సభ నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వచ్చే ఏప్రిల్ 15వ తేదీన నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

నగరంలో శ్మశాన వాటికల కొరత ఉంది : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

విశ్వంభర, హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో స్మశాన వాటికల కొరత తీవ్రంగా ఉందని ఉన్నవాటిలో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని నాగమయ్యకుంట, అరుంధతి నగర్ ప్రాంతాల్లో సివరేజ్ లైన్, నూతన మంచినీటి పైప్ లైన్, సీసీ రోడ్డు, చేపట్టే నిర్మాణ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్, ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కలిసి ప్రారంభించారు. అదేవిధంగా బాపూజీ నగర్ లో గల హిందూ శ్మశాన వాటికలో 32 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి శ్మశాన వాటికల పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. శ్మశాన వాటికల కొరతల వల్ల కొన్ని చోట్ల స్థానిక ప్రజల మధ్య ఘర్షణలు సైతం జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ఉండే జనాభాలో 30% జనాభా నగరంలోని ఉన్నారని దీన్ని పరిగణలోకి తీసుకొని శ్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిహెచ్ఎంసి నిర్లక్ష్యం, నిధులు కేటాయించిన పోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హైదరాబాద్ నగరంలోని శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ,డివిజన్ అధ్యక్షుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఉన్నటువంటి శ్మశాన వాటికల పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. శ్మశాన వాటికల కొరతల వల్ల కొన్ని చోట్ల స్థానిక ప్రజల మధ్య ఘర్షణలు సైతం జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎందుకంటే రాష్ట్రంలో ఉండే జనాభాలో 30% జనాభా నగరంలోని ఉన్నారని దీన్ని పరిగణలోకి తీసుకొని శ్మశాన వాటికలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిహెచ్ఎంసి నిర్లక్ష్యం, నిధులు కేటాయించిన పోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నా యన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హైదరాబాద్ నగరంలోని శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ,డివిజన్ అధ్యక్షుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మురుగు.. పరుగు!

అస్తవ్యస్థంగా మురుగునీటి పారుదల వ్యవస్థ
అవుట్‌లెట్స్ లేక అపార్ట్‌మెంట్‌లోనే నిలుస్తున్న నీరు

విశ్వంభర, సరూర్ నగర్: అధికారుల నిర్లక్ష్యం..అస్తవ్యస్థమైన నిర్వహణతో కాల్వల్లో పారాల్సిన మురుగునీరు అపార్ట్‌మెంట్ సెల్లార్‌లో పొంగిపొర్లుతోంది. వీధి చివర్లో ఉన్న ఔట్‌లెట్స్‌ను నెలల తరబడి క్లీన్ చేయకపోవడంతో పై కాలనీల నుంచి వచ్చే మురుగునీరు..సరూర్‌నగర్ డివిజన్ హు డాకాంప్లెక్స్‌లోని సౌమ్య అపార్ట్‌మెంట్ ఈస్ట్‌ను ముంచెత్తుతోంది.

■ **తక్కువ సామర్థ్యం ఉన్న పైపులైన్లతోనే**

1990లో అప్పటి ప్రభుత్వం 25 ఎకరాల విస్తీర్ణంలో 48 అపార్ట్‌మెంట్లు నిర్మించింది. ఒక్కో అపార్ట్‌మెంట్‌లో 50 ప్లాట్ల చొప్పున ఉంటాయి. ఒక్కో ఇంట్లో సగటున నలుగురు చొప్పున నివసిస్తున్నారు. అప్పటి జనాభా నిష్పత్తికి అనుగుణంగా డ్రైనేజీ కాల్వలను నిర్మించారు. ప్రస్తుతం సమీప కాలనీల్లో వెలిసిన నివాసాల నుంచి కూడా మురుగునీరు వచ్చి ఇక్కడి జంక్షన్‌లో కలిసిపోతోంది. అయితే ఈ నీరు సులభంగా కిందికి వెళ్లే సామర్థ్యం ఉన్న లైన్ ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ఈ మురుగునీరు వీధుల్లో పొంగుతుంది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా లైన్లు వేస్తే కానీ సమస్య పరిష్కారం కాదని స్థానికులు అభి ప్రాయపడుతున్నారు. అధికారులు ఆమేరకు అంచనాలు రూపొందించి, త్వరితగతిన పను లుపూర్తి చేయాలని కోరుతున్నారు.

■ **గత మూడు నెలలుగా అదే ప్రవాహం**

గత మూడు నెలలుగా అపార్ట్‌మెంట్ సమీపంలో ఉన్న మ్యాన్‌హోల్ నుంచి బయటికి వస్తున్న మురుగునీరు తీవ్రమైన దుర్గంధాన్ని వెదజల్లుతుంది. స్థానికుల ముక్కుపుటాలను అదరగొడుతోంది. కళ్లముందే మురుగు నీరు ఏరులై పారుతున్న కనీసం అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతూ ఇటు జీహెచ్ఎంసీ, అటు స్థానిక ప్రజాప్రతి నిధులను కోరినా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదు. పైగా మరింత అధ్వానంగా తయారైంది.

■ **ముక్కుపుటాలు అదురుతున్నాయి**

శివనాగేశ్వర్‌రావు, స్థానికుడు.డ్రైనేజీ నుంచి వస్తున్న కలుషిత నీరు తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతుంది. ముక్కు పుటాలు అదురుతున్నాయి. అంతేకాదు దోమలు, ఈగలు నిల్వ ఉండి, అస్వస్థతకు కారణమవుతున్నాయి. రోడ్లపై నిల్వ ఉంటుండటంతో వాహన దారులు, పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా టు వీలర్లపై ప్ర యాణించే వారు బైక్‌లు స్కిడ్డై కిందపడిపోతున్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: మంత్రి సీతక్క

సైదాబాద్ జ్యూవెనల్ హోమ్‌లో డ్రగ్ డి అడిక్షన్ కేంద్రం ప్రారంభం

విశ్వంభర, మలక్ పేట: యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సైదాబాద్ జైలు గార్డెన్ ఆవరణలోని తెలంగాణ జువైనల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీసెస్ వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం పై అంతస్తు లో తెలంగాణ డిపార్ట్మెంట్ ఫర్ ఉమెన్ చిల్డ్రన్ డిజేబుల్ అండ్ సీనియర్ సిటిజన్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ డ్రగ్ డి అడిక్షన్ సెంటర్‌ను శని వారం ఆమె ముఖ్య అతిథి హాజరై ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి సారిగా జువైనల్ అబ్జర్వేషన్ హోంలో డి అడిక్షన్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు.మిషన్ పరివ ర్తన కార్యక్రమం ద్వారా దేశంలోని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలను సహకారం చేస్తూ ముందుకు వెళుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. డి అడిక్షన్ సెంటర్ నిర్వహణ కోసం వికలాంగులు,వయోవృద్ధులు,ట్రాన్స్ జెండర్ సాధికా రత శాఖ ద్వారా 13 లక్షల 80 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని భవిష్యత్తులో ఈ సెంటర్‌కు ఎలాంటి ఇబ్బందులు కలకుండా నడపడానికి నిధులు మంజూరు చేసినట్టు సీతక్క తెలిపారు. డి-అడిక్షన్ సెంటర్‌లో ప్రత్యేక మానసిక నిపుణుల ద్వారా మాదకద్రవ్యాలకు బానిసైన పిల్లకు కౌన్సిలింగ్, వైద్య చికిత్స,ఇతర అనేక సేవలు అందించడం జరుగుతుందని అన్నారు.త్వరలోనే డి-అడిక్షన్ సెంటర్ ను అన్ని అబ్జర్వేషన్ హెూం లో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణలో డ్రగ్ మహమారి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించి నివారణ చర్యలు తీసుకునేందుకు ఈ సెంటర్‌ను వినియోగించు కోవాలని సూచించారు.ప్రభుత్వ కార్యదర్శి అనిత రామచంద్రన్, తెలంగాణ డిపార్ట్మెంట్ ఫర్ ఉమెన్, చైల్డ్ డిజేబుల్ అండ్ సీనియర్ సిటిజన్స్ డైరెక్టర్ శైలజ, జ్యూవెనల్ హెూం డిపార్ట్మెంట్ డైరెక్టర్ క్రాంతి వెస్లి, డిప్యూటీ డైరెక్టర్ చారువాక, సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణా రవీందర్ రెడ్డి, పర్యవేక్షణ అధికారులు నవీన్ కుమార్, అఫ్జల్, జ్వాలపాల్గొన్నారు.

అడిషనల్ ఎస్పీ టి.ఎం.నందీశ్వర బాబ్జీ భౌతిక కాయానికి నివాళులర్పించిన రాచకొండ కమిషనర్

విశ్వంభర, హయత్ నగర్: డిజిపి కార్యాలయంలో అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న టి.ఎం. నందీశ్వర బాబ్జీ మరణం బాధాకరమని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. శనివారం నందీశ్వర బాబ్జీ భౌతిక కాయానికిభౌతిక కాయానికి సుధీర్ బాబు నివాళులర్పించారు. రాచకొండ కమిషనర్ పరిధిలో డీఎస్పీగా పనిచేసి ప్రమోషన్ మీద డిజిపి కార్యాలయంలో అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న నందీశ్వర బాబ్జీ శనివారం తెల్లవారుజామున హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఉదయం 4.40 గంటలకు బాబ్జీ హనుమాన్ ఆలయం సమీపంలోని లక్ష్మారెడ్డి పల్లెం వద్ద వాకింగ్ కోసం వెళ్లి రోడ్డు దాటడానికి ప్రయత్నిస్తుండగా ఒక బస్సు అబ్దుల్లాపూర్‌మెట్ నుండి హయత్‌నగర్ వైపు వెళుతుండగా అతివేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతున్న బస్సు ఢీకొట్టగా తీవ్ర గాయాలతో మరణించారు. బాబ్జీ పోలీసు శాఖలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎన్నో ఏళ్ళు వివిధ స్థాయిల్లో నిబద్ధతతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించారని, వారి సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటుందని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మేయర్ చిగురింత

విశ్వంబర, బడంగ్ పేట్: మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ అర్చిడ్ కాలనిలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పైలు శ్రీనివాసులు, జాని పాషా, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి, నాయకులు రాము గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అఫ్జల్ అహ్మద్, కాలనివాసులు సయ్యద్ శకీబ్, మహమ్మద్ కలిమ్, మోయిజ్, నాయిం, అహమ్మద్, అనీస్, ఖయ్యుం ఇఖ్బాల్, పాల్గొన్నారు.

బిల్డింగ్‌పై నుంచి పడి సెంట్రింగ్ కార్మికుడు మృతి

విశ్వంభర, వనస్థలిపురం: నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పై నుంచి పడి ఓ సెంట్రింగ్ కార్మికుడు చనిపోయిన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. సీఐ నాగరాజు గౌడ్ వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పూర్ మండలం చిమిర్యాల గ్రామానికి చెంది న నర్సింహ్మ (50) సెంట్రింగ్ కార్మికుడు. భార్య గాలమ్మ ముగ్గురు పిల్లలతో కలిసి .. నందనవనం కాలనీలో నివాసం ఉంటున్నారు. శనివారం హయత్ నగర్.. సాహెబ్‌నగర్‌కు సమీపంలో కుమ్మ రికుంట వెంకటేశ్వర కాలనీ .. రోడ్ నంబర్3లో ఓ బిల్డింగ్ నిర్మాణం నాలుగో ఫ్లోర్‌కు సెంట్రింగ్ పనులు చేస్తున్నారు. ప్రమాదవశాత్తు పైనుంచి కిందపడగా, తీవ్ర గాయాలై స్పాట్‌లోనే చనిపోయాడు. దీంతో బంధువులు, స్థానిక ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ నాయకులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అప్పటివరకు డెడ్? బాడీనీ అక్కడి నుంచి తరలించేది లేదని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బిల్డింగ్ యజమాని, బాధితులతో మాట్లాడి.. వారు సమ్మతించడంతో డెడ్ బాడీని పోస్ట్ మార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. నర్సింహ్మ భార్య గాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు గౌడ్ తెలిపారు.

జర్నలిస్టు పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలి..

విశ్వంభర, హుజూర్ నగర్ : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో జర్నలిస్ట్ కాంపాటి సందీప్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు దొంతగాని రాజా రమేష్, టీయూడబ్ల్యూజే 143 నియోజకవర్గ అధ్యక్షులు త్రిపురం రమేష్ రెడ్డి, ఆత్కూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గ రాజ్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కంపాటి సందీప్ పై మఠంపల్లి తహశీల్దార్ అక్రమంగా కేసు పెట్టారని ఈ విషయం పై కలెక్టర్ బహిరంగ విచారణ చేయాలని డిమాండ్ చేశారు.మఠంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులతో మండలంలోని భూముల వివరాలను స్కాన్ చేయించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విధి నిర్వహణలో భాగంగా వీడియోలు తీసిన కంపాటి సందీప్ పై తహశీల్దార్ అక్రమ కేసు పెట్టారని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేత ప్రభుత్వ రికార్డులను స్కాన్ చేయించిన అధికారులు వారి ఉద్యోగాలు కాపాడుకునే క్రమంలో వీడియో తీసిన జర్నలిస్ట్ పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. ప్రైవేట్ వ్యక్తులు రెవెన్యూ కార్యాలయంలో ఎలా స్కాన్ చేస్తారని ప్రశ్నించారు. ఆ సమయంలో తహశీల్దార్ లేకున్నా తాను అక్కడే ఉన్నానని చెబుతూ తన విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. జిల్లా కలెక్టర్ ఈ విషయం పై బహిరంగంగా విచారణ చేయాలని కోరారు. అక్రమ కేసును వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి పిల్లలమర్రి శ్రీనివాస్ జానీ పాషా, దినం కొండ శేషం రాజు, నాగుల్ మీరా, పాలేల్లి నరేష్, ఏరా బోలు వెంకట్ రెడ్డి, రమేష్, తండు వెంకన్న, తండు నరేష్, లక్ష్మణ్, దొంతగాని రమేష్, రుద్ర పంగు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ వెంకటేశ్వస్వామిని

దర్శించుకున్న కల్వ సుజాత కుటుంబ సభ్యులు

నూతన వధూవరుల ప్రత్యేక పూజలు

విశ్వంభర, సైనిక్‌పురి: సైనిక్‌పురి వినోబా నగర్ లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు తెలంగాణ వైశ్య కార్పోరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్త కుటుంబ సమేతంగా కుమారుడు, కోడలుతో శనివారం ఆలయ దర్శనమునకు చేసుకున్నారు. వారికి ఆలయ కమిటీ అధ్యక్షుడు కాసం వెంకట్ హరి స్వాగతం పలికారు. వారికి వేద పండితుల చేత ఆశీర్వచనం అందజేసారు.నూతన వధూవరులు ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరము అన్న ప్రసాద సేవ, అన్నా ప్రసాద వితరణ ను ఏర్పాటు చేశారు. తెలంగాణ వైశ్య చైర్మన్ కల్వ సుజాత గుప్త కుమారుడు, కోడలు వధూవరులను ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు ఉమ్మడిగానూతన వధూవరులను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రామారావు, యమా రవీందర్, కార్యదర్శి శ్రీనివాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులకు పదవులు తప్ప పాలన చేతకాదు : కల్వకుంట్ల కవిత

విశ్వంభర, గజ్వేల్: రాష్ట్రంలో సాగునీరు లేక లక్షల ఎకరాల పంట పొలాలు ఎండిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రం రైతుల కష్టాలు పట్టడం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రైతుల పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రామగుండం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరి కన్నీటి గోస పేరిట గోదావరిఖని నుంచి ఎర్రవల్లి వరకు మహా పాదయాత్రను చేపట్టారు. ఈ మహా పాదయాత్ర శనివారం ప్రజ్ఞాపూర్ కు చేరుకున్న సందర్భంగా పాదయాత్రకు ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ఆనాడు కాంగ్రెస్ మీద పిడికిలెత్తి పోరాటం చేస్తే తెలంగాణ వచ్చిందని, ఈనాడు అదే కాంగ్రెస్ మీద పిడికిలెత్తి పోరాటం చేస్తే గోదావరి నీళు తప్పకుండా మన పొలాలకు వస్తాయని అన్నారు. పడవల పోటీ పెట్టుకున్న గోదావరి నదిని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు ఏడారిలా మార్చిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల పంట పొలాలు సాగునీరు లేక ఎండుతున్నా సిగ్గు లేకుండా చూస్తూ కూర్చుంటున్నారు తప్ప కాంగ్రెస్ నాయకులకు రైతుల కష్టాలు పట్టలేవని మండిపడ్డారు. సమ్మక్క, సారక్క వద్ద కేసీఆర్ వచ్చాక డ్యామ్ నిర్మించిన అనంతరం స్టోరేజ్ వచ్చిందనీ, రాష్ట్రంలోని చెరువులు, కుంటలు నింపుకున్నామని, ఇంటింటికి తాగునీటిని అందించామన్నారు. ఒకప్పుడు తలాపున పారేటి గోదారి మన బతుకులు ఎడారి అని పాడుకున్న తెలంగాణను కేసీఆర్ గోదావరి నీటితో చెరువులను నింపి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని, ఎండకాలంలో సైతం చెరువులు మత్తడి దుంకేలా గోదావరి నీటిని కేసీఆర్ సద్వినియోగం చేశారని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం వల్లనే గోదావరి జలాలు హైదరాబాద్ మహానగరాల వరకు ప్రతి ఇంటికి చేరాయని స్పష్టం చేశారు. కేవలం రూ. 6 కోట్లు ఖర్చుపెడితే మోటార్లు రిపేర్ అవుతాయనీ దానితో లక్ష ఎకరాలకు పంట వస్తదనీ అన్నారు. అక్కడికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు వెళ్లి బటన్ నొక్కితే మోటార్లు పనిచేస్తలేవట అది కూడా తెలవకుండ ఇరిగేషన్ మంత్రి అక్కడికి పోయిండని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నియ్యత్ యెట్లా ఉందంటే ఏది ఏమైనా కానీ మా రాజకీయం మాకు కావాలి అని ఉంటదని, మేడిగడ్డ వద్ద ఏదో జరిగిందని ఎన్నికల ముందు కాంగ్రెస్, బీజేపీలు కలిసి కుట్ర పన్నాని ఆ మరుసటి నాడే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఎస్ఏ ను పంపించడం వంటివి జరిగాయని గుర్తు చేశారు. మరి ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి నెల రోజులు గడుస్తున్నా ఎన్డీఎస్ఏ వాళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లు వినియోగించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పొలాలను ఎండబెడుతూ రైతుల నోట్లలో మట్టికొడుతున్నదని అన్నారు. గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో గోదావరి నది యెట్లా పొంగిపోర్లిందో ఆ పూర్వ వైభవాన్ని తెచ్చుకోవడానికి నీళ్ల కోసం పోరాటం, పాదయాత్ర చేస్తున్న కోరుకంటి చందర్‌కు నా వందనాలని అన్నారు. గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, సమన్వయ సమితి సభ్యులు పంగ మల్లేశం, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, బొల్లారం ఎల్లయ్య, రఘుపతి రెడ్డి, కృష్ణా గౌడ్, గొడుగు స్వామి, రమేష్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకత్వం, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవీయ విలువల్ని స్పృశించిన బిడ్డా ఎప్పుడొస్తవ్

డా.హసేనకు మనుషులంటే ఇష్టం, మట్టి మనుషులు అంటే ఇంకా ఇష్టం , అమ్మంటే ప్రాణం. నాన్నంటే ఆరో ప్రాణం. ఓడిపోయిన చోట గెలవడం, గెలుపును అందరికీ పంచడం, డాక్టర్ హసేనాకు అలవాటు. ఫోన్లో పరిచయమైనా బాల్యంలో స్నేహమైనా, ఆ గొంతులో ఆ పలకరింపులో తేడా కనిపించదు. మాట్లాడే ప్రతి మాట ఆప్యాయానురాగాలను స్నేహాన్ని పంచేదిగా, పెంచేదిగా ఉంటుంది. కులమతాలు అతను అభిమతంలో కనిపించవు. అందుకే అతని కవిత్వాన్ని ఇష్టపడకుండా ఉండలేం. చదివాక అభినందించకుండా అస్సలు ఉండలేం.

ఒక మనిషితో సహవాసం చేస్తే అభిమానం పెరగడం సహజం కానీ ఒక పుస్తకం చదివి మనిషి హృదయాన్ని అంచనా వేయడం అంటే ఆ కవిత్వం హసేనదై ఉంటుంది. ఆ కవిత్వం మనదై, మన జీవితంలోనిదై ఉంటుంది. ప్రతి ఒక్కరి జీవిత అనుభవంలోనిదై ఉంటుంది. బిడ్డా ఎప్పుడొస్తవ్ అనగానే ఒక తల్లి, ఒక బిడ్డ , ఒక విషాదం, ఒక కష్టం, ఒక జ్ఞాపకం, ఒక ప్రేమ, ఒక బరువైన హృదయం, భయంకరమైన అనుభవం, మనదిగా మన చుట్టుపక్కల జీవిస్తున్న ఇరుగుపొరుగు వాళ్ళదిగాఅనిపిస్తుంది . అందుకే నిన్ను నీవు తెలుసుకోవాలంటే డాక్టర్ హసేనగారి కవిత్వం చదవాలి.

విదేశాలలో ఉన్న కొడుకు కోసం ముసలి తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారని లేదా గల్ఫ్ లో ఉన్న కొడుకు ఈ పండుగ కైనా వస్తాడని ఎదురుచూస్తూ కన్నవారు పడే వేదన అని పుస్తకం పై కవర్ పేజీ శీర్షిక చూడగానే అనిపిస్తుంది పాఠకులకు.... కానీ మళ్ళీ తిరిగి రాని లోకాలకు వెళ్లిన కొడుకును తలుచుకుని తల్లి పడే వేదనే ఈ బిడ్డా ఎప్పుడొస్తవ్ , అని తెలియగానే గుండె బరువెక్కుతుంది.....

కడుపుకు కత్తెర పెద్తేగాని
బయటకు రానని మారం చేస్తే
కత్తిగాట్లు భరించిన....
కాలానికి కన్నుకుట్టి మీ అయ్యను యములోడు లాక్కుపోతే .... అనే మాటలు ఒంటరి మహిళ జీవితం ఎంత బాధాకరంగా ఉంటుందో సమాజం లో చూస్తూనే ఉన్నాం.కొడుకును కోల్పోయిన స్త్రీ బతుకు , భర్తను కోల్పోయి ఎవరికోసం బ్రతకాలనే బాధను... మాతృ హృదయాన్ని ... హృదయ విదారక దృశ్యాలను తన అక్షరాలతో పాఠకుల గుండె లోతుల్లో నిలిచిన కవిగా డాక్టర్ హసేనను చెప్పవచ్చు.

నిజంగా కాలంతో పాటు మారిన వారే చరిత్ర పుటల్లో నిలిచిపోతారని అందుకు నిదర్శనం అభ్యాసం అనే కవిత ....

కిరాతుడు వాల్మీకిగా, /వేమన యోగిగా,/ భీమ్రావు రాంజీ, అంబేద్కర్ గా /మోహన్ దాస్ కరంచంద్ మహాత్ముడిగా/ పరివర్తనం చెందడం అంటే, జ్ఞాన సూర్యుడిలా వెలగాలంటే వ్యక్తిత్వం సమగ్రంగా వికసించాలి అనడంలో డాక్టర్ హసేన ఒక వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా కూడా మనకు ఈ కవితలో కనిపిస్తాడు...

భారతదేశం గురించి మాట్లాడాలంటే ముందుగా కులాల గురించి మాట్లాడాలి, కులం పునాదులపై నిర్మించబడ్డ దేశం అస్తిత్వం గురించి మాట్లాడాలి, ప్రేమకు ప్రేమలకు ఎప్పుడు అడ్డుగోడలా ఈ కులాలు నిలుస్తాయని కవి ప్రేమికులను గెలిపించాలని చూస్తాడు నువ్వు నేను కవితలో.....సాంకేతికత పెరిగినా , కులమతాల అడ్డుగోడలు కూలనప్పుడు, నువ్వు నేను ఏకం అయ్యేది ఎలా అని ప్రశ్నిస్తాడు.

అంగారక గ్రహం చేరినా అంధకారపు పోకడలు ఎందుకు అంటూ నిలదీస్తాడు ఓ చోట. కనిపించని దేవుడు, దయ్యం అంటే మనిషికి ఎందుకంత భయం అని , దేవుడి పేరుతో జరిగే మోసాలు , దయ్యం పేరుతో జరిగే హత్యలకు నేటి సమాజంలో జరిగే అజ్ఞానపు మూఢనమ్మకాలను గుర్తుకు చేస్తూ మానవత్వం పెరగాల్సిన చోట, మృగతత్వం ఎందుకు పెరుగుతుంది అనే శేష ప్రశ్న ను లేవనెత్తుతాడు.. కవి

"రవి గాంచని చోట కవి గాంచును" అనే వాక్యం డాక్టర్ హసేన గారికి సరిపోతుందని నా అభిప్రాయం, మనకు తెలిసిన విజ్ఞానం ఇతరులకు అందించడం , ఆ విజ్ఞానం ప్రేయసికి ఆపాదిస్తూ మన మనసులను తొలుస్తూ, కవుల్ని, కావ్యాల్ని, కవిత్వ తత్వాల్ని గుర్తు చేయడం అంటే ఒక కవిగా తన విస్తృతిని పెంచుకుని వస్తువు ను మనకు పరిచయం చేశాడుఅనిపిస్తుంది ఈ క్రింది కవితను చూస్తే.... నందూరి ఎంకివా

కృష్ణశాస్త్రి ఊర్వశివా బాపిరాజు శశికళ వా
విశ్వనాథ కిన్నెరసానివా
జక్కన చెక్కిన శిల్పానివా
రవి వర్మ శృంగార చిత్రానివా
డావెన్సీ సృష్టించిన మోనాలిసాకు ప్రతిరూపానివా
కాళిదాసు శకుంతలవా రతీ దేవి సోదరివా
అల్లసాని వరూధినివా...

అంటూ తెలుగు సాహిత్యాన్ని ప్రాచీన కావ్యాలను సాహిత్య స్పృహతో దేనిని ఎక్కడ ప్రతిష్టించాలో తనకు కచ్చితమైన కవితా దృష్టి ఉందని ఎవరు నువ్వు అనే ఈ కవిత ద్వారా అర్థం చేసుకోవచ్చు...

జ్ఞాపకాలు అనే కవితలో..

కరుగుతున్న కొవ్వొత్తి లాంటిది జీవితం/ పరుగెత్తే గుర్రం లాంటిది కాలం /వాడి పోయే పువ్వు లాంటిది యవ్వనం అనే జీవిత సత్యాల ను అల్పాక్షరాల తో ఇంత అద్భుతమైన అర్థాలను, అంగీకరించక తప్పని నిజాలను విప్పి చెప్పిన డాక్టర్ హసేన పరిణితి చెందిన కవి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు....

రక్త సంబంధాలు, అన్నదమ్ముల అనుబంధాలు , ఆత్మీయతలు, ఆప్తుల పలకరింపుల గురించి పట్టింపు హసేన కు ఉన్నంతగా ఎవరికీ ఉండదనిపిస్తుంది , అందుకే ప్రతి విషయాన్ని సాంకేతికతకు అభివృద్ధి కి ముడిపెట్టి మరీ చెప్తున్నారు. అది పెరిగినప్పుడు బంధం కూడా పెరగాలనే కవి భావన చాలా గొప్పనైనది... బంధం ఎప్పుడు బందీ కాదు /బరువు బాధ్యతల ఆవేదన కాదు/ రక్షాబంధన్ అయినా/ రక్తసంబంధం అయినా /సాంకేతిక విలువలతో ముడి పెట్టకు అని... సాంకేతిక విలువల కన్నా మానవ విలువలే గొప్పవని చెప్పే కవి హృదయం ప్రశంసనీయం.

నిజంగా ఒక కవి అక్షర సేద్యం చేస్తున్న కర్షకుడిని నేను అని చెప్పాలంటే ఎంతో ఆత్మనిర్భరత , ఆత్మ విశ్వాసం, సునిషిత దృష్టి , విమర్శలను ఎదుర్కొనే తత్వం , అన్నింటికీ మించి విశాల హృదయం, అభ్యుదయ ఆలోచనలు కలిగి ఉండాలని సుస్పష్టం... అవన్నీ పుష్కలంగా ఉన్న కవి కాబట్టి ఈ మాటలు ధైర్యంగా అన్నాడేమో అనిపిస్తుంది, అక్షర సేద్యం అనే కవితలో ...

నేను భవిష్యత్ తరాల వారధిని/వర్తమానానికి సారధి నేనే / యుద్ధము నేనే శాంతి నేనే/ నేనే రోగగ్రస్తుడిని/ఆరోగ్యవంతుడిని ఆకలి, పోరాటం, ఐశ్వర్యాన్ని ప్రశ్నించడం, ఆర్తనాధాల వైపు నిలబడడం లాంటి పదాలు వాక్యాలు చూస్తే నిజంగా అగ్నిని విరజిమ్ముతూ రాకెట్ ఆకాశంలోకి వెళ్లినట్టుగా పాఠకుని అంతరంగంలోకి అక్షరాలువెళ్లి హృదయ స్పందనలో కలిసిపోతాయి... ఒక సినిమాటిక్ చిత్రీకరణ లాగా మన మెదడును పరిగెత్తిస్తాయి...

నాన్న కోసం సైనికుడివై / దేశం కోసం అమరుడివై అనే రెండు పదాలు ఒక మనిషి 100 సంవత్సరాల జీవితాన్ని అక్షరీ కరించినట్లు అనిపించింది... తండ్రి ఆశయాన్ని , దేశభద్రత కోసం తన విధి నిర్వహణను, ప్రాణ త్యాగాన్ని... చేసిన కల్నల్ సంతోష్ బాబు గురించి ఇంత క్లుప్తంగా వివరించడం అంటే కలం తిరిగిన కవికే సాధ్యమయ్యే విషయం.. అది హసేన గారి విషయంలో నిజమని భావించవచ్చు. ఇందులోనే తన ప్రాంతాన్ని ప్రాంత అమరత్వాన్ని, మరువని కవిగా హసేన ను చూడవచ్చు...

ప్రతి కొడుకుకి మొదటి హీరో తన తండ్రి అందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు..అలాంటి తండ్రి ఇక మనకు కనిపించడని తెలిస్తే పడే వేదన వర్ణించలేనిది , దాన్ని హసేన..తన తండ్రిని కోల్పోయినప్పుడు...

రంజాన్ పండక్కి కొత్త బట్టలు కట్టుకోకుండానే, తెల్ల బట్టల్లో చుట్టబడితివి అనే వాక్యం లో శాంతికి చిహ్నమైన తెల్ల వస్త్రం కవి మనసును అశాంతికి గురిచేసిందని, తండ్రి మరణం మిగిల్చిన అంతులేని విషాదంగా నాన్న అనే కవితలో వివరించాడు...

ఇందులో కవితలు కవి స్వానుభంలోనివే , అని అవి మన తాలూకు జ్ఞాపకాలను కూడా గుర్తు చేసి, మనదైన కవిత గా అనిపిస్తూ చదివిస్తుంది ... అందుకే బిడ్డా ఎప్పుడొస్తవ్ అనే కవితా సం పుటి వర్తమాన యువ కవులు చదివి ఆదర్శంగా తీసుకోవాలనిపిస్తుంది....

ప్రాణం ఉన్నంతవరకు నేను నీ కాళ్ళ కింద/ ప్రాణం పోయాక నువ్వు నా కింద /చూశావా సృష్టి విచిత్రం/ నాలుగు రోజుల జీవితానికి/ నా పైనే అజమాయిషీ చేస్తున్నావ్......

గర్వం తలకెక్కితే ఒక్కసారి స్మశానం వైపు చూడు... అంటూ డబ్బు , గర్వం , స్వార్థంతో నిండిన సమాజానికి అద్భుతమైన సమాధానం అవును నేను మట్టినే అనే కవిత.

స్వార్థపూరిత మనుషుల మనస్తత్వాన్ని మానవత్వం వైపు మళ్ళించేదిగా ఈ కవితలో మనకు కనిపిస్తుంది... నవతరానికి కవిత్వ నడకలు నేర్పే కవిత రైతు ఎందుకో వెనకబడ్డాడు... మనం గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాలు చూస్తుంటే , రైతు గో డును , ఆత్మహత్యలను గుండెలవిసేలా ఏడవడాన్ని కళ్ళకు కట్టినట్టుగా ఈ కవిత చూపిస్తుంది... చంద్రమండలం పైకి రాకెట్లు పంపినా , ఆ టెక్నాలజీ రైతు పంటను నీళ్లలో కలవకుండా ఆపలేకపోయింది, రైతును కావాలనే ప్రభుత్వాలు వెనక బడేసాయా? అనిపిం చేలా ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుంది.. ఈ కవిత..

అన్నదాత గోడు ఆలకించేవాడు ఎవడు ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేసేదెవడు

.... కరోనా సృష్టించిన విలయాన్ని కూడా కవి వదిలిపెట్టలేదు... అది సృష్టించిన విలయతాండవం అంతా ఇంతా కాదు. ఆ జ్ఞాపకాలు ఇంకా గుండెపోటు రూపంలో భయపెడుతూనే ఉన్నాయి.

ఇల్లు ఖాళీ చేశారు హృదయం ఉన్న ప్రతి మనిషి కళ్ళను చెమ్మగిల్లేలా చేసే కవిత.... వ్యవసాయం చేసుకుంటూ ఊరిలో వాడు/ ఉద్యోగరీత్యాపట్నంలో నేను / 15 రోజుల క్రితం మిత్రుడు ఫోన్ చేశాడు ఇంటికి రమ్మని /..పని ఒత్తిడిలో పడి మర్చిపోయాను/ వాడు నాకు ప్రాణ స్నేహితుడు...

ఆ తర్వాత ఇంటికి వెళ్లి చూస్తే స్నేహితుడు కానరాని లోకాలకు వెళ్ళాడని తెలిసినప్పుడు ప్రతి స్నేహితుని గుండె బరువెక్కి కన్నీరు కారుస్తుంది , అది నిజంగా జరిగిన వాస్తవ సంఘటనను అక్షరాల్లో బంధించిన కవి, తన జ్ఞాపకాలను మన జ్ఞాపకంగా అనుభూతిని పొందేలా చేశాడు కవి.

పారిశుద్ధ్య కార్మికులను యోధులుగా, పర్యావరణ ప్రేమికులుగా, వర్ణించడం తోపాటు మనుషులు చెత్తలాగా, మురికి, మలినమంటిన మనస్సును కలిగి ఉన్నారని వారు మారాలని కోరుకోవడం సముచితం...

మలినమైన మనసులతో మనుషులు/ వీధుల పైకి చెత్తను విసిరేస్తే/ మన చెత్త పనులను చీపురుతో ఊడ్చేస్తారు / అంటూ శ్రమజీవుల పక్షపాతిగా కవి కనిపిస్తాడు...

మానవ సంబంధాలకు విలువనిస్తూ మనిషిని అహం నుండి బయట పడాలనే సందేశం నేటి సమాజానికి జీవన విధానం నేర్పించే తత్వవేత్తలాగా కవి ఆలోచనలు మనకు కనిపిస్తాయి. కవిత్వం, వర్ణన, భావం పోలికలతోనే ఆగిపోలేదు హసేన కవిత్వం...ప్రకృతి చుట్టూ, స్నేహం చుట్టూ, అమ్మ , నాన్న, చదువుల నిలయం , మార్గదర్శకులు , చెట్టు, రైతు , సఫాయి కార్మికులు, మనతో పాటు ఒక ప్రపంచం అని తెలియజేసిన కవి మనోనేత్రంతో దర్శించి పరిసరాలను , పరిస్థితులను జీవన చిత్రానికి అన్వయించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దిన పుస్తకమే బిడ్డా ఎప్పుడొస్తవ్ .

పాఠకుల మదిలోకి జ్ఞాపకాల తెరలను , దొంతరలుగా నిక్షిప్తం చేసి, ప్రతి వ్యక్తి తనలోకి తొంగి చూసుకొని తన్మయత్వం చెందే విధంగా రాయడం కొందరికే సాధ్యం. ఈ విషయంలో కవి డాక్టర్ హసేన విజయం సాధించాడని చెప్పవచ్చు......

ఒకచోట కృష్ణున్ని, మరోచోట జీసస్ ను , ఇంకోచోట అల్లాహ్ ను పరిచయం చేస్తూ మతాలు మనసుకు సంబంధం లేనివని మనిషే నిజమైన దైవత్వం కలవాడని చెప్పే వాక్యాలు కవి "లౌకికత్వాన్ని మానవీయతను" సమాజం పట్ల బాధ్యతను మనకు తెలియజేస్తూ, స్నేహభావము, ఆప్యాయతను కలగజేసి పాఠకునికి ఉత్సాహాన్ని, ఉద్రేకాన్ని కలిగిస్తూ కవిత లను చదివిస్తాయి....

డాక్టర్ హసేన గారి కవితలు మనతో మాట్లాడుతాయి, మనల్ని మాట్లాడిస్తాయి, మనల్ని ఓదార్చుతాయి, ధైర్యాన్నిస్తాయి, బ్రతుకుపై భరోసాను , జీవితంపై ఆశను కలిగిస్తాయి. కులమతాలు లేని కొత్త సమాజం ను కోరుకుంటూ కవి మనల్ని ఆ దారిలో నడిపించాలనుకోవడం తో పాటు సామాజిక అంశాలు, భవిష్యత్తులో జరగబోయే ప్రకృతి విపత్తులు, విలయాలు, వాటికి నివారణ అంశాల్ని కూడా తన కవితలలో స్పృశించడం అక్షరీకరించడం పాఠకుల్ని ముగ్ధుల్ని చేస్తుంది.

డాక్టర్ హసేన మొదటి కవితా సంపుటి లోనే పాఠకులకు దగ్గరై కవితా హృదయుల మదిని దోచుకున్నాడు....

కూరెళ్ళ శ్రీనివాస్ గారి చిత్రాలు ఈ పుస్తకానికి అదనపు ఆకర్షణ అని చెప్పవచ్చు..వాక్యాల అంతరార్థంను అలవోకగా తెలియజేస్తూ మనసుకు హాయిని ,ఆనందాన్ని కలుగ జేస్తాయి అతని చిత్రాలు. కవితల పక్కనే చిత్రాలు ఉండి ఉంటే పాఠకునికి సులభతరమైన అవగాహన ఉండేది.

పురాణ, ఇతిహాసాలు భావ వర్ణనతో కూడిన పదాలు ఉండడం వలన భావ కవిత్వం అనే భావన పాఠకునికి కలుగుతుంది అవి లేకుండా చూసుకుంటే ఇంకా బాగుంటుంది. ఈ పుస్తకానికి ముందు మాటలు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి గారు, ఏనుగు నరసింహారెడ్డి గారు, ఆచార్య సూర్య ధనుంజయ్ గారు, డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ గారు రాసి కవి యొక్క ఉద్దేశాన్ని, మానవీయ విలువలను స్పృశించడం కొసమెరుపు,

(డాక్టర్ హసేన గారి నుండి సమాజాన్ని చైతన్యవంతం చేసే మరిన్ని కవితా సంపుటాలు రావాలని సహృదయంతో కోరుకుందాం..)

- డా.మెంతబోయిన సైదులు
ఫోన్ : 9010910956

మనిషి మనుగడకు రక్షణ కవచం వాతావరణం

నేడు ప్రపంచ వాతావరణ దినోత్సవం

భూమిని చుట్టుముట్టి ఆవరించి ఉన్న వాయుమండలమే వాతావరణం. ఇది భూ మండలంలో జీవుల మనుగడకు అవసరమైన ఆక్సిజన్, రక్షణ మరియు సమతుల్యతను అందిస్తుంది. వాతావరణం వివిధ పొరలుగా విభజించబడి ఉంటుంది, ట్రోపో ఆవరణం భూమి ఉపరితలం నుండి ప్రారంభమయ్యే మొదటి పొర. దీని ఎత్తు సుమారు 815 కి.మీ. ఉంటుంది. ధ్రువ ప్రాంతాలలో తక్కువ, ఉష్ణమండలంలో ఎక్కువ గా ఉంటుంది. ఈ ఆవరణంలో ఎత్తు పెరిగే కొద్దీ ప్రతి కిలోమీటర్ కు సుమారు 6.5 సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత తగ్గుతుంది. మేఘాలు వర్షం తదితర అంశాలు సంభవించేది ట్రోపో ఆవరణంలోనే. ఇది జీవులకు ఆక్సిజన్ అందించే ప్రధాన పొర. ట్రోపోస్ఫియర్ పైన 1550 కి.మీ. వరకు ఆవరించి ఉన్న పొర స్ట్రాటోస్ఫియర్ . ఈ ఆవరణంలో ఎత్తు పెరిగిన కొద్దీ ఉష్ణోగ్రత పెరుగుతుంది. భూమి రక్షించే అతి కీలకమైన ఓజోన్ పొర స్ట్రాటో ఆవరణంలోనే ఉంటుంది. ఇది సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాలను శోషించి భూమిని రక్షిస్తుంది. స్ట్రాటో ఆవరణం తరువాత 5085 కి.మీ. ఎత్తు వరకు మీసో ఆవరణం ఉంటుంది. ఈ ఆవరణంలో ఎత్తుకుపోయిన కొద్దీ ఉష్ణోగ్రత తగ్గుతుంది. వాతావరణంలో 90డిగ్రీC వరకు ఉష్ణోగ్రత ఉన్న అతి చల్లని పొర మీసో ఆవరణం ప్రత్యేకత. ఉల్కలు ఈ పొరలో దహనం చెందుతాయి, దీని వల్ల ఉల్కాపాతం కనిపిస్తుంది. దీనిపైన 85600 కి.మీ. వరకు ఆవరించి ఉన్న పొర థర్మో ఆవరణం. 1,000డిగ్రీC కంటే ఎక్కువ ఉష్ణోగ్రత ఈ ఆవరణంలో ఉంటుంది. కానీ వాయు అణువులు చాలా తక్కువగా ఉండటం వల్ల వేడి కనిపించదు. ఉపగ్రహాలు ఈ పొరలో కక్ష్యలో తిరుగుతాయి. 600 కి.మీ. నుండి అంతరిక్షంలోకి విస్తరించే ఆవరణం ఎక్సో స్ఫియర్. ఈ ఆవరణంలో కూడా ఉష్ణోగ్రత చాలా ఎక్కువ, కానీ వాయు అణువులు దాదాపు లేవు. ఇది వాతావరణం మరియు అంతరిక్షం మధ్య సరిహద్దు పొర. వాయు అణువులు ఇక్కడ నుండి అంతరిక్షంలోకి వెళ్లిపోతాయి.

వాతావరణం యొక్క రసాయన నిర్మాణం పరిశీలించినట్లయితే నైట్రోజన్ (N_2) 78%ఆక్సిజన్ (O_2) 21%ఆర్గాన్ (Ar) 0.93%కార్బన్ డై ఆక్సైడ్ (CO_2) 0.0407%ఇతర వాయువులు మరియు ఆవిరి స్వల్ప మొత్తంలో.ఈ పొరలు మరియు రసాయన భాగాలు కలిసి భూమిపై జీవనాన్ని సాధ్యం చేస్తాయి, వాతావరణాన్ని సమతుల్యంగా ఉంచుతాయి మరియు హానికరమైన కిరణాల నుండి రక్షణ కల్పిస్తాయి.

హానికరమైన అల్ట్రా వైలెట్ కిరణాల నుండి భూమిని కాపాడే ప్రత్యేకమైన ఓజోన్. ఓజోన్ పొర అనేది భూమి వాతావరణంలోని స్ట్రాటోస్ఫియర్ పొరలో ఉండే ఒక ప్రత్యేక భాగం, ఇది ఓజోన్ (O_3) అణువులతో సమృద్ధిగా ఉంటుంది. ఈ పొర భూమిపై జీవనాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది, ఎందుకంటే ఇది సూర్యుని నుండి వచ్చే హానికరమైన అతినీలలోహిత కిరణాలను శోషించి, వాటిని భూమి ఉపరితలానికి చేరకుండా చేస్తుంది. ఓజోన్ పొర స్ట్రాటోస్ఫియర్‌లో, భూమి ఉపరితలం నుండి సుమారు 1535 కి.మీ. ఎత్తులో ఉంటుంది. ఇది మూడు ఆక్సిజన్ అణువులతో ఏర్పడుతుంది.సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాలు ఆక్సిజన్ అణువులను విచ్ఛిన్నం చేసి, అవి మళ్లీ కలిసి O_3ని ఏర్పరుస్తాయి. ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతూ ఓజోన్ పొరను నిర్వహిస్తుంది. అతినీలలోహిత కిరణాలు చర్మ క్యాన్సర్, కంటి రుగ్మతలు , మరియు జీవులలో రోగనిరోధక శక్తి తగ్గడానికి కారణమవుతాయి.

మానవ కార్యకలాపాల వల్ల, ముఖ్యంగా క్లోరోఫ్లోరో కార్బన్‌లు, హైడ్రోక్లోరోఫ్లోరోకార్బన్‌లు వంటి రసాయనాల వినియోగం ఓజోన్ పొరను దెబ్బతీస్తుంది.ఈ రసాయనాలు స్ట్రాటోస్ఫియర్‌లోకి చేరి ఓజోన్ అణువులను విచ్ఛిన్నం చేస్తాయి, దీనివల్ల ఓజోన్ రంధ్రాలు ఏర్పడతాయి. ఉదాహరణకు, అంటార్కిటికా పైన ఓజోన్ రంధ్రం భూమికి నేడు పెను ప్రమాదంగా మారనున్నది. ఓజోన్ పొర లేకపోతే, అతినీలలోహిత కిరణాలు భూమిపై జీవులకు తీవ్ర హాని కలిగిస్తాయి, పంటలు దెబ్బతింటాయి, మరియు సముద్ర జీవవైవిధ్యం నాశనమవుతుంది.దీనిని రక్షించడానికి అంతర్జాతీయంగా మాంట్రియల్ ప్రోటోకాల్ (1987) వంటి ఒప్పందాలు ఏర్పడ్డాయి, ఇవి CFCల వాడకాన్ని నిషేధించాయి. ఓజోన్ పొర భూమికి సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది, మరియు దాని సంరక్షణ జీవ వైవిధ్యం మరియు మానవ ఆరోగ్యానికి అత్యంత అవసరం

మానవుడు స్వయంకృతాపరాధంగా వాతావరణాన్ని విధ్వంసం చేస్తున్నాడు. వాతావరణ కాలుష్య ఫలితంగా తన చావును తానే కొని తెచ్చుకుంటున్నాడు. వాతావరణన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత నేడు ఎంతగానో ఉన్నది. వాతావరణ కాలుష్యాన్ని నివారించడం సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరం భావించాలి.

వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. ఈ కాలుష్యం ప్రధానంగా పరిశ్రమలు, వాహనాలు, అటవీ నిర్మూలన, మరియు ఇతర మానవ కార్యకలాపాల వల్ల సంభవిస్తుంది. బొగ్గు, పెట్రోలియం వంటి శిలాజ ఇంధనాల స్థానంలో సౌర శక్తి, పవన శక్తి, జలవిద్యుత్ వంటి పరిశుభ్రమైన శక్తి వనరులను ఉపయోగించడం వంటి పునర్వినియోగ ఇంధన వనరుల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చు. ఎలక్ట్రిక్ వాహనాలు లేదా హైబ్రిడ్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రజా రవాణా వ్యవస్థలను మెరుగుపరచడం, మరియు కార్‌పూలింగ్‌ను ప్రోత్సాహించడం ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు. పరిశ్రమల నుండి వెలువడే పొగ, రసాయనాలను నియంత్రించడానికి ఫిల్టర్లు, స్క్రబ్బర్లు వంటి సాంకేతికతలను ఉపయోగించడం మరియు కఠినమైన కాలుష్య నియమాలను అమలు చేయడం. ద్వారా వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించవచ్చు. మరి ముఖ్యంగా చెట్లు కార్బన్ డైఆక్సైడ్‌ను శోషించి ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. అటవీ నిర్మూలనను నివారించడం, కొత్తగా చెట్లు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడవచ్చు. వ్యర్థాలను సరిగ్గా రీసైక్లింగ్ చేయడం, కాల్చడం తగ్గించడం, మరియు జీవ విఘటనీయ వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చడం ద్వారా వాయు కాలుష్యాన్ని ప్రజఅరికట్టవచ్చు. వాతావరణ కాలుష్యం యొక్క దుష్ప్రభావాల గురించి తెలియజేయడం, పర్యావరణ స్నేహపూర్వక జీవనశైలిని అలవర్చుకోవడానికి ప్రోత్సహించడం ద్వారా ప్రజలను చైతన్య పరచాలి. కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వాలు కఠిన చట్టాలు రూపొందించడం, పరిశుభ్ర శక్తి ప్రాజెక్టులకు సబ్సిడీలు ఇవ్వడం, మరియు అంతర్జాతీయ ఒప్పందాలను (ఉదా: పారిస్ ఒప్పందం) పాటించడం.ఈ మార్గాలను వ్యక్తిగత, సామాజిక, మరియు ప్రభుత్వ స్థాయిలలో అమలు చేయడం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించి, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించవచ్చు.

- డాక్టర్ సాగర్ల సత్తయ్య
7989117415

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే

విశ్వంభర, చేవెళ్ల : చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో పిఎసిఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రంజాన్ మాసం ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా చేవెళ్ల శాసనసభ్యులు యాదయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు , స్థానిక నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లకు వినతిపత్రం అందజేత

విశ్వంభర, భద్రాచలం: జగదీశ్ కాలనీ - లంబాడి కాలనీ మధ్య గల ముత్యాలమ్మ తల్లి జాతర ఉగాది పండగ రోజున జరుగనుంది. జాతర ఏర్పాట్లను గ్రామ పంచాయతీ ద్వారా చేయాలని కోరుతూ బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ రావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ గుడి ఆలయ కమిటీ సభ్యులు గోసుల శ్రీనివాస్, రామకృష్ణ, గణేష్, బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, ప్రదీప్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

భద్రాచలంలో నిత్య కళ్యాణానికి భక్తుల రద్దీ

విశ్వంభర, భద్రాచలం: శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిత్య కళ్యాణం కార్యక్రమానికి భక్తుల అధిక స్పందన కనిపిస్తోంది. వీకెండ్‌లో శని, ఆదివారాలు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. త్వరలో శ్రీ సీతారాముల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహించనున్న నేపథ్యంలో, భక్తులు ముందుగానే వచ్చి స్వామివారి కళ్యాణ సేవలో పాల్గొంటున్నారు. భక్తుల రద్దీ కారణంగా ఆలయ ప్రాంగణంలో భక్తజన సందోహం నెలకొంది. కార్యనిర్వహణ అధికారి L. రమాదేవి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చాకచక్యంగా నిర్వహిస్తున్నారు. దేవస్థానం అధికారులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేస్తూ సకల సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

విశ్వంభర, రామన్నపేట: హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ఉద్యమాలు, ధర్నాలు, మీటింగులు పెట్టరాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసినందుకు గాను, దానిని ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ వ్యతిరేఖించినందుకు గాను ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ను అరెస్టు చేసారని, ముట్టడికి గానీ, ధర్నాకు గానీ ఎలాంటి పిలుపు ఇవ్వకున్నా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎర్ర రమేష్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కొమ్మాయిగూడెం గ్రామ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం యాదవ్, గుజ్జుల సంజీవరెడ్డి, నల్ల మహేష్ లను కూడా అక్రమంగా అరెస్ట్ చేసారని, విద్యార్థులకు బడ్జెట్ లో తగినన్ని నిధులు కేటాయించలేదని, విద్యార్థులకు ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ ఇంతకు ముందు పెండింగ్ రీయింబర్స్ మెంట్లకు, ఫీజులకే సరిపోవని, ఈ విద్యా సంవత్సరం బడ్జెట్ లేకుండా స్కూల్స్ ఎలా నడిపిస్తారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో ముందస్తు గానే బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని, కొమ్మాయిగూడెం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం యాదవ్ అన్నారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ఉద్యమాలు, ధర్నాలు, మీటింగులు పెట్టరాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసినందుకు గాను, దానిని ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ వ్యతిరేఖించినందుకు గాను ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ను అరెస్టు చేసారని, ముట్టడికి గానీ, ధర్నాకు గానీ ఎలాంటి పిలుపు ఇవ్వకున్నా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎర్ర రమేష్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కొమ్మాయిగూడెం గ్రామ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం యాదవ్, గుజ్జుల సంజీవరెడ్డి, నల్ల మహేష్ లను కూడా అక్రమంగా అరెస్ట్ చేసారని, విద్యార్థులకు బడ్జెట్ లో తగినన్ని నిధులు కేటాయించలేదని, విద్యార్థులకు ఇప్పుడు కేటాయించిన బడ్జెట్ ఇంతకు ముందు పెండింగ్ రీయింబర్స్ మెంట్లకు, ఫీజులకే సరిపోవని, ఈ విద్యా సంవత్సరం బడ్జెట్ లేకుండా స్కూల్స్ ఎలా నడిపిస్తారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన సందర్భంలో ముందస్తు గానే బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని, కొమ్మాయిగూడెం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం యాదవ్ అన్నారు.

ప్రాథమిక అంశాలపై పట్టు – ప్రగతికి మెట్టు

నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో స్పష్టీకరించిన శిక్షకుడు భరత్ భూసల్

విశ్వంభర, సంగారెడ్డి జిల్లా : ఏదైనా కొత్త అంశాలనునేర్చుకునేటప్పుడు, దాని ప్రాథమిక అంశాలపై పట్టు సాధిస్తే, అది దానిపై లోతైన అవగాహనను పెంచి ప్రగతికి బాటలు వేస్తుందని గీతంలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థి, జైశ్రీరామ్.ఐవోలో టెక్ లీడ్ భరత్ భూసల్ అభిప్రాయపడ్డారు. గీతం, హైదరాబాదులోని శిక్షణ, సామర్థ్య అభివృద్ధి డైరెక్టరేట్ ఆధ్వర్యంలో 'ఇంజనీరింగ్ గందరగోళం ఆరంభం: స్టార్టప్ లు, బృందాలను నడిపించడం, అమలు చేయడం' అనే అంశంపై శనివారం ఆయన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. నేపాల్ కు చెందిన భరత్, తన పరిశ్రమ అనుభవం, అభ్యాస ప్రయాణం నుంచి విలువైన విషయాను తోటి ఔత్సాహిక విద్యార్థులతో పంచుకున్నారు. సాంకేతికత, స్టార్టప్ ల సంక్లిష్టతలను అధిగమించడంపై కొత్త దృక్పథాన్ని అందించారు. నిరంతరం మారుతున్న సాంకేతిక రంగంలో రాణించాలంటే, ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడం, నిరంతర సాధన, సవాళ్లను ఎదుర్కొంటూ స్థిరంగా ఉండడం యొక్క ప్రాముఖ్యతను భరత్ నొక్కి చెప్పారు. అధునాతన సాంకేతికతలను సమర్థంగా నేర్చుకోవాల్సిన ఆవశ్యతకు వివరిస్తూ, పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా మనమూ మారాలని స్పష్టీకరించారు. నిరంతరం ప్రగతిశీలంగా యోచించే మనస్తత్వాన్ని అలవరచుకోవాలని తోటి విద్యార్థులను ప్రోత్సహించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

విశ్వంభర, ఆమనగల్లు: మున్సిపాలిటీ లోని సంకటోని పల్లి గ్రామానికి చెందిన బంగారిగళ్ళ నరసింహ మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా రూ. 3,000/- వేలు మాజీ 8వ వార్డు కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య రూ.2000/- వేలు కలిపి మొత్తం రూ . 5,000/- ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి భార్య బంగారిగల్ల లక్ష్మమ్మ వారి కుమారులు మల్లేష్, మధులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ దావ యాదగిరి, నాయకులు గద్ద నిరంజన్, రామలింగయ్య, బాలరాజ్, మహేష్, నరేష్, నరసింహ, యాదయ్య, వెంకటయ్య నరసింహ యాదయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి జెండా ఆవిష్కరణ

విశ్వంభర, చేవెళ్ల : షాబాద్ మండల ప్రధాన కార్యాలయంలో బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు పీసరిసతీష్ రెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష నేతలతో కేఎల్ఆర్ భేటీ

ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలం విలీనంపై చర్చ

విశ్వంభర, మహేశ్వరం: మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని అఖిలపక్ష నాయకులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కలిశారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ మహేశ్వరాన్ని మహానగరంగా మార్చాలంటే ఫోర్త్ సిటీలో కలపాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్ ఉండాలంటే ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ కోరిందని చెప్పారు.మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న రెండు మండలాలను ఫోర్త్ సిటీలో కలిపితేనే బాగుంటుందని ముఖ్యమంత్రి, మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తామని లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో దేప భాస్కర్ రెడ్డి, రఘుపతి, జంగయ్య యాదవ్, సుదర్శన్ రెడ్డి, మాదవాచారి, సుదర్శన్ యాదవ్, బీఆర్ఎస్ వర్కళ్ల యాదగిరి, మహేష్ యాదవ్. హనుమగళ్ల చంద్రయ్య, నందిగామ నరసింహ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వంభర దిన పత్రికలో మండల సమస్యలు పరిష్కారం దిశగా అధికారులు చర్యలు

విశ్వంభర, సూర్యాపేట : మోతే మండలంలోని ఇస్లాం నగర్ గ్రామంలో మసీదుల్లోని మత పెద్దలు 40 మంది కలిసి విశ్వంభర డైలీ ఎడిషన్ చూపించి మోతే మండలం లోని సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో మత పెద్దలు జానీ బాయ్ మాట్లాడుతూ మండల,లో చాలా సమస్యలు ఉన్నాయని నిరంతరం విశ్వంభర పత్రికలో ఆ సమస్యలపై విశ్వంభర దిన పత్రిక ద్వారా ప్రచురితం అయ్యి సమస్యల పరిష్కార సాధనకు ఈ పత్రిక పని చేస్తుందని అన్నారు. అనంతరం రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచన ఇఇచ్చారు. అందరితోటి కలిసి ఇఫ్తార్ విందు చేసుకున్నారు.

భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురు వారోత్సవ వేడుకలు

విశ్వంభర,ఆమనగల్లు: పట్టణంలోని మాస్టర్ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ సుఖదేవ్ రాజగురు ల వారోత్సవాలు సందర్భంగా శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో 94 వ వర్ధంతి సభ ఘనంగా మాస్టర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పళ్ళ శివశంకర్ మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధులైన దేశ స్వతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన చిన్న వయసులోనే ఉరికోయాలను ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్ సుఖదేవ్ రాజగురు అని అన్నారు సంపూర్ణ స్వతంత్ర కావాలని విప్లవ వర్ధిల్లాలి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రె సుదర్శన్ డివైఎఫ్ఐ నాయకులు వినోద్, జయరాం, సునీత, ప్రవళిక, కళాశాల ప్రిన్సిపాల్ చందు నాయక్, కళాశాల స్టాప్ బిక్షపతి, విశ్వం, యాదయ్య, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భవన నిర్మాణ కార్మికులకు మీ సేవలో తంబ్ విధానాన్ని రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్..

విశ్వంభర,సంస్థాన్ నారాయణపురం: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో నమోదు చేయుటకు మీ సేవలో ఏర్పాటు చేసిన తంబ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం కోప్పు సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్లైన్లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మేస్త్రీల సంఘ భవన నిర్మాణానికి ఎల్ఎన్ రెడ్డి చేయూత

విశ్వంభర, కడ్తాల్: కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మేస్త్రీ సంఘ భవన నిర్మాణానికి మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ స్థానిక నేతలతో కలిసి భవన నిర్మాణానికి 60,000/- వేల రూపాయల విలువైన భవన సామాగ్రిని మేస్త్రీ సంఘ సభ్యులకు సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గుప్తా,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, జోగు వీరయ్య,మంగళపల్లి నరసింహ,మాజీ సర్పంచులు హరిచంద్ర నాయక్, సాయిలు, ఉపసర్పంచ్ రామకృష్ణ, లాయక్ అలీ, వార్డు సభ్యులు రామచంద్రయ్య,మూడ అశోక్,మేస్త్రి సంఘం అధ్యక్షుడు కాలే శ్రీరాములు, బాల్ రాజ్, సురేష్,కంబాల అంజి, పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ముస్తాక్ అహ్మద్ రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ : హమీద్ షేక్

విశ్వంభర, మిర్యాలగూడ; మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ యువతకు స్ఫూర్తి ప్రదాత అని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని హమీద్ షేక్ కొనియాడారు.

పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

విశ్వంభర, హైదరాబాద్; గచ్చిబౌలి కొండాపూర్ నియోజకవర్గ పలు కాలనీలలో రూ/- 7,48,30000 లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్యాక్స్ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శ్రీకారం చుట్టారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు -ప్రవీణ్ రెడ్డి

విశ్వంభర,పరిగి : బిఆర్ఎస్వి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో శనివారం పరిగి పట్టణంలో పోలీసులు బిఆర్ఎస్వి నాయకులు రవికుమార్, రఘువీర్, నితిన్, హరి, నరేష్ లను అరెస్టు చేసీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారికి పరిగి మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, అంజనేయులు, జగన్, బలాల పరామర్శించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీలో వైస్ చాన్సలర్ తీసుకువచ్చిన సర్కులర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. బిఆర్ఎస్వి నాయకులు అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు.

అండర్ డ్రైనేజీ పనులకు భూమి పూజయాత్ర

విశ్వంభర, తలకొండపల్లి: వెల్జాల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్రాయపల్లి గ్రామంలో ఎస్సీ సభ్ ప్లాన్, శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మంజూరు చేయించిన ఐదు లక్షల రూపాయలతో అండర్ డ్రైనేజ్ పనులను ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు, వి. రాజు, పులిజాల విష్ణు, మిడత రమేష్, ఆఫ్తాబ్, శ్రీశైలం,వెంకటేష్, శ్రీశైలం, జంగయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోండి

- వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్

విశ్వంభర,ఆమనగల్లు: రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం క్రింద సన్న, చిన్నకారు రైతులకీ, షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చెందిన రైతులకు మరియు స్త్రీలకు, ఒక(1) ఎకరం మరియు ఏకరం కంటే తక్కువ ఉన్న రైతులకు వ్యవసాయ శాఖ, 5 బ్యాటరీ ఆపరేటర్ పంపులు, 5 పేపర్ స్ప్రేయర్స్ , రెండు రోటో వేటర్స్, మూడు కల్టివేటర్స్, ఒక స్ట్రా బేలర్, వంటి మూడు లక్షల మూడు వేల రూపాయల విలువైన వ్యవసాయ పనిముట్లు మంజూరైనట్టు అర్హులైన వ్యవసాయదారులకు 50% సబ్సిడి మీద 2024-25 ఆర్థిక సంవత్సరమునకు రైతులకు అందచేయడం జరుగుతుందని,వివరాలకు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి దరఖాస్తు ఫారాలను ఆన్లైన్ పంపాలని ఏడిఏ శోభారాణి, ఆమనగల్లు వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వానం

విశ్వంభర, భద్రాచలం : భద్రాచలంలో నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంనకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సమక్షంలో ఆహ్వాన పత్రిక అందుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో వేదపండితులు వారి ఆశీర్వచనాలతో సభను పవిత్రతతో అలంకరించారు. భద్రాచలంలో ఆలయ ప్రాంగణం సాంస్కృతిక మహోత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి విచ్చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని భక్తులందరినీ ఆహ్వానిస్తున్నాం అని తెలిపారు.

సరైన వసతులు లేక ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎంప్లాయిస్ కాలనీ నందు న్యాయవాది అశోక్ ఇంటి నుంచి శ్యామల శంకర ఇంటి వరకు ఎటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక దుర్గంధంతో ప్రవహిస్తున్న డ్రైనేజీ నీళ్లు రోడ్డుపై, ఇండ్ల మధ్యలో నుంచి వెళ్తున్నప్పటికీ, అదే నీళ్లలో పందులు, కుక్కలు దొర్లుతున్నా, ఏ ఒక్కరోజైనా గ్రామ కార్యదర్శి సందర్శించడం లేదని కాలనీవాసులు తెలియజేశారు. ఇప్పటికైనా సందర్శించి రవాణా కోసం సిసి రోడ్డు, మురికి నీరు వ్యవస్థ కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేయాలని తెలిపారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

విశ్వంభరం, నాగారం : అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ బిల్లును ఆమోదించడాన్ని హర్షిస్తూ మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ , ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనలను రాష్ట్ర శాసన సభ ఆమోదించడం చారిత్రాత్మకమన్నారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన, బీసీ కులగణన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పసుపులేటి వెంకట్‌రెడ్డి, వడ్డే యాదగిరి, శీల కృష్ణమూర్తి, ఈదుల ఉప్పలయ్య, పిన్నమరెడ్డి సోమిరెడ్డి, నాతి మహేష్, మధు, రవి, వడ్డే మహేష్, తాటి వాసుదేవ, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల చైతన్య యాత్ర ప్రారంభం

విశ్వంభర, వలిగొండ: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వాన ఉద్యమకారుల చైతన్య యాత్ర తేదీ మార్చి 23, 2025 రోజున హైదరాబాద్ రాష్ట్ర కేంద్ర కార్యాలయం మౌలాలి నుండి ప్రారంభం అవుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి తెలిపారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండల కేంద్రంలో శనివారం రోజు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు జోగు అంజన్న మాట్లాడుతూ, ఉద్యమకారుల హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమం నడిపిస్తామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల కాలంలో మొత్తం తెలంగాణ 33 జిల్లాల నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉత్తరాలు పంపే కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మరోసారి తీసుకువచ్చామని, అసెంబ్లీలో ఈ విషయాన్ని సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, ఉద్యమకారులకు న్యాయం చేయాలని అసెంబ్లీలో గొంతు ఎత్తడం హర్షదాయకం అన్నారు.

ప్రభుత్వ విధానాలకు నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం.

విశ్వంభర,మిర్యాలగూడ: సమస్యలు పరిష్కరించాలని అసంఘటిత రంగ కార్మికులు ఆందోళనకు సిద్ధం కాగా ప్రభుత్వం పోలీసులతో నాయకులను ముందస్తు చేయడం నిరసిస్తూ శనివారం మిర్యాలగూడ లోని సాగర్ రోడ్డులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా హమాలీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఆందోళన చేసేందుకు వెళుతున్న నాయకులను అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. వెంటనే అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుణగంటి రామచంద్ర, దానం గాలయ్య, వల్లపు రావు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు

విశ్వంభర, మహబూబాబాద్ : శనివారం మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డులో గల ఐఎంఏ హాల్లో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖ లో ని సీడీపీఓలు, సూపర్ వైజర్లు, బాలరక్ష భవన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఉమెన్ హబ్, సఖి సెంటర్ సిబ్బందికి అడ్వకేసి సమావేశం సెన్సిటైజేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ పాల్గొని మాట్లాడుతూ, సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా హెచ్ఐవి మరియు సుఖ వ్యాధులకు సంబంధించిన సేవలు అన్ని ఒకేచోట ఉచితంగా లభిస్తాయని అంతేకాకుండా కన్సల్టేషన్ చికిత్స ఇతర సంబంధిత సేవలు కూడా ఉచితంగా అందుతాయని తెలిపారు. ఈ మధ్యకాలంలో క్యాన్సర్లు ఎక్కువగా వస్తున్నాయని,ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో అంగన్వాడి సెంటర్ల ద్వారా మహిళలకు, విద్యార్థులకు గర్భిణీ లకు, బాలింతలకు హెచ్ఐవి ఎయిడ్స్ సుఖ,లైంగిక వ్యాధుల పట్ల నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సూపర్వైజర్ లు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు

ఇచ్చిన హామీలలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి

విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో పూర్తిగా వైఫల్యం చెందిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా విచ్చేసి మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు ప్రజల కోసం పోరాడాలని సూచించారు. అనంతరం నారాయణపురం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి సాగు తాగునీరు ప్రాంతానికి అందించాలని తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, భాస్కర్ నరసింహ,జక్కర్తి బిక్షం, నందగిరి జగత్,సురపల్లి శివాజీ, బండమీది కిరణ్, సంపత్తి సుధాకర్, కట్కూరి

వెంకటేశం, కోడూరు బీరప్ప, ఆంబోతు హతిరం,గూడూరు ఇంద్రసేనారెడ్డి, నరి నరసింహ, ఆత్కూరి రాములు, ఎలిజాల శ్రీను, బుచ్చిరెడ్డి,బద్దం యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో విషాద ఛాయలు

రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపిన రోడ్డు ప్రమాదం

ఓ ఆర్ ఆర్ పై యాక్సిడెంట్
ఒకరి మృతి ఇద్దరు పరిస్థితి విషమం...

విశ్వంభర, నల్గొండ: జిల్లా కేంద్రంలోని వీటి కాలనీ ఉడిపి హోటల్ ఎదురుగా ఫిష్ ఎక్వేరియం వ్యాపారస్తుడు ఇంతియాజ్ (వీటి కాలనీ) కు ఇద్దరు పిల్లలు కూతురు అమతుల్ (22) తన ఎంబీబీఎస్ మూడవ సంవత్సరం

మేడ్చల్ లోని ప్రైవేట్ కళాశాలలో చదువుతూ ఉన్నది, కొడుకు ఫౌజన్ (24) బీటెక్ ఫైనల్ ఇయర్ హైదరాబాద్ ఓ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నాడు. తమ్ముడి వరుస అయిన శాదాబ్ (28) (రెహమాన్బాగ్ కాలనీ) తన షిఫ్ట్ డిజైర్ కారులో నల్లగొండ నుంచి చెల్లెలిని రంజాన్ పండుగ కోసం నల్లగొండ కు తీసుకురావడానికి హైదరాబాద్ కు సౌజన్ షాదాబ్ ఇద్దరు కలిసి వెళ్లారు.. హైదరాబాదులో మేడ్చల్ ఓ ప్రైవేటు కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్న తన చెల్లెలిని తీసుకొని నల్లగొండకు తిరుగు ప్రయాణమయ్యారు. దారిలో వస్తుండగా సుమారు రాత్రి 11 గంటల ప్రాంతం లో ఓ ఆర్ ఆర్ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు కీసర ప్రాంతంలో వర్షపు నీటితో తడిసి ఉన్న రోడ్డుపై కారు సడన్గా అదుపుతప్పి పక్కనగల డివైడర్లను ఒకేసారి గుద్దటంతో చెల్లెలు అమతుల్(22) అక్కడికక్కడే మరణించింది.. కారు నడుపుతున్న కజిన్ బ్రదర్ షాదాబ్ (28) చిన్నచిన్న గాయాలతో సంతోష్ నగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. తమ్ముడు ఫౌజన్ (24) చావు బతుకుల మధ్య యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు... ఇంతటి ఘోరాన్ని కుటుంబ సభ్యులు పట్టణ ప్రజలు జన్మించుకోలేకపోతున్నారు. విషాద ఛాయలు నల్గొండలో అలుముకున్నాయి. ఆనందంగా రంజాన్ పండుగ నిర్వహించుకోవాలన్న కుటుంబాలు వారి రోదనలు ప్రజల్ని కన్నీటి పర్వతాన్ని చేస్తున్నాయి...

కేటీఆర్, ఎంపీలును సన్మానించిన తమిళనాడు ముఖ్యమంత్రి

విశ్వంభర, చెన్నై : తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కే.ఆర్.సురేష్ రెడ్డి, మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ సుంకర (శంభీపూర్)రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించారు.ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యాన చెన్నైలో "జేఏసీ ఫర్ ఫేర్ డీలిమిటేషన్"పేరుతో శనివారం సమావేశం జరిగింది.నియోజకవర్గాల పునర్విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ అఖిల పక్ష సమావేశం ఏర్పాటైంది. ఐటీసీ గ్రాండ్ చోళా హోటల్ లో జరిగిన ఈ సమావేశానికి హాజరైన సందర్భంగా స్టాలిన్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి,మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ వినోద్ కుమార్, ఎమ్మెల్సీ రాజు తదితర ప్రముఖులను శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలను బహుకరించారు.ఈ సందర్భంగా స్టాలిన్ వెంట ఆయన కుమారుడు,ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, ఎంపీలు దయానిధి మారన్,కనుమొలి తదితర ప్రముఖులు ఉన్నారు.

జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

టియూడబ్ల్యుజే ఐజేయు జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు.

సూర్యాపేట, హుజుర్ నగర్ : సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో జర్నలిస్ట్ కాంపాటి సందీప్ పై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు దొంతగాని రాజా రమేష్, tuwj, 143 నియోజక వర్గ అధ్యక్షులు త్రిపురం రమేష్ రెడ్డి, ఆత్కూరి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్డిఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. హుజూర్నగర్ నియోజకవర్గ రాజ్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ కంపాటి సందీప్ పై మఠంపల్లి తహసిల్దార్ అక్రమంగా కేసు పెట్టారని ఈ విషయంపై కలెక్టర్ బహిరంగ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. మఠంపల్లి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులతో మండలంలోని భూముల వివరాలను స్కాన్ చేయించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు విధి నిర్వహణలో భాగంగా వీడియోలు తీసిన కంపాటి సందీప్ పై తాహసిల్దార్ అక్రమ కేసు పెట్టారని అన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేత ప్రభుత్వ రికార్డులను స్కాన్ చేయించిన అధికారులు వారి ఉద్యోగాలు కాపాడుకునే క్రమంలో వీడియో తీసిన జర్నలిస్ట్ పై అక్రమ కేసు పెట్టారని ఆరోపించారు. ప్రైవేట్ వ్యక్తులు రెవెన్యూ కార్యాలయంలో ఎలా స్కాన్

చేస్తారని ప్రశ్నించారు. ఆ సమయంలో తాహసిల్దార్ లేకున్నా తాను అక్కడే ఉన్నానని చెబుతూ తన విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై బహిరంగంగా విచారణ చేయాలని కోరారు. అక్రమ కేసును వెంటనే తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి పిల్లలమర్రి శ్రీనివాస్ జానీ పాషా, దినం కొండ శేషం రాజు, నాగుల్ మీరా,పాలెల్లి నరేష్, ఏరా బోలు వెంకట్ రెడ్డి, రమేష్, తండు వెంకన్న, తండు నరేష్, లక్ష్మణ్, దొంతగాని రమేష్,రుద్ర పంగు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు .

కనీస వేతనాల జి.ఓ.లను వెంటనే విడుదల చేయాలి

ఇందిరాపార్కు ధర్నాలో కార్మిక సంఘాల డిమాండ్

విశ్వంభర, హైదరాబాదు : హైదరాబాదు ఇందిరాపార్కు ధర్నా చౌక్ లో అన్ని కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించాయి. ఈ ధర్నాకు అధ్యక్షవర్గంగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు అంజద్ అలీ, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఎస్.ఎల్.పద్మ, ఐఎఫ్‌టియు, ఎఐయుటియుసి, టిఎన్‌టియుసి నాయకులు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు మరియు కనీస వేతనాల సలహా మండలి సభ్యులు యం.డి. యూసుఫ్ ధర్నా ప్రారంభించారు.* వారు ప్రసంగిస్తూ కనీస వేతనాలు సవరించి 13 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలు అవుతుందని, 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం డి.ఎ. లింకప్ అయిన జి.ఓ.లను ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి వేతనాలు సవరించి జి.ఓ.ను విడుదల చేయాలి. కానీ 13 నుండి 18 సంవత్సరాల కాలంలో జి.ఓ.లు సవరించకపోవటం వలన కార్మికులు నామమాత్రపు వేతనాలు పొందుతున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల బోర్డును నియమించకుంటే కార్మికులు కోర్టుకు వెళ్ళి బోర్డును ఏర్పాటు చేయించుకోవటం జరిగింది. బోర్డు కాలపరిమితి ముగిసిన వెంటనే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 2వ బోర్డును కూడా ఏర్పాటు చేయించుకోవటం జరిగింది. ఈ రెండు బోర్డులలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించటం జరిగింది. ఈ రెండు బోర్డుల కాలపరిధిలో అన్ని కార్మిక సంఘాలు కలిసి శాస్త్రీయ పద్ధతిలో 1948 కనీస వేతనాల చట్ట పరిధిలో కనీస వేతనాలు ఏలా ఉండాలనే అంశాలను చర్చించి 2017లో లేబర్ కమీషనర్ కి నివేదించటం జరిగింది.

భద్రాచలంలో భగత్ సింగ్ వర్ధంతి

–పీడీఎస్యూ డివిజన్ కమిటీ ఎన్నిక

విశ్వంభర, భద్రాచలం: భద్రాచలం సాయి డిగ్రీ కళాశాలలో శనివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా PDSU ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు దేశానికి మార్గదర్శకులని, వారి స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలన్నారు. భారత దేశాన్ని హిందుత్వ ఫాసిజం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తోందని, విద్యా వ్యవస్థను బలహీనపరచే నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సెమినార్ అనంతరం భద్రాచలం పీడీఎస్యూ డివిజన్ కమిటీని 15 మంది సభ్యులతో ఎన్నిక చేశారు. పీడీఎస్యూ భద్రాచలం డివిజన్ నూతన కమిటీ డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్, డివిజన్ అధ్యక్షుడు గండుగుల రామ్ చరణ్, సహాయ కార్యదర్శి భూమిక, ఉపాధ్యక్షుడు అక్షయ్ కుమార్, కోశాధికారి పండు, కమిటీ సభ్యులు సరయు, నాజీనా, మౌనిక, రజిన, నవీన్, సంజు, హేమంత్ తదితరులు ఎన్నిక అయ్యారు.

మానవత్వం చాటిన బీజేపీ రాష్ట్ర నాయకులు

విశ్వంభర, చౌటుప్పల్ : పంతంగి గ్రామానికి చెందిన రొడ్డ మధు వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు శాగ చంద్రశేఖర్ రెడ్డి ఆ కుటుంబానికి అండగా 15000రూపాయలను ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఆయన తో పాటు చినికుని మల్లేష్, బోయ యాదయ్య, పాలకూర్ల జంగయ్య, అంతటి వేణు, బాతరాజు యాదయ్య, తూర్పుంటి రవి, మార్గం వెంకటేష్, బండ శేఖర్, బాతరాజు వెంకటేష్, సిద్ధగోని సంతోష్, బొమ్మల రాజు, పల్లె వెంకటేష్, తూర్పుంటి వంశీ, బాతరాజు సాయి పాల్గొన్నారు.

భూగర్భ జలాలపై అవగాహన సదస్సు

విశ్వంభర, మహబూబాబాద్ జిల్లా : ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో శనివారం కురవి మండల కేంద్రం లోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి హాజరై మాట్లాడుతూ నీటి వృధాను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం విరివిగా చేపట్టాలని, తద్వారా భూగర్భ జలాల సంరక్షణకు వీలవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా భూగర్భజలశాఖ అధికారి వేముల సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని, ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు.

నీటి విలువను గుర్తించి, రక్షించడంలో భాగస్వాములమవుదాం

విశ్వంభర, హైదరాబాదు : శనివారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి హైదరాబాద్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ భవిష్యత్తులో నీటి సమస్యలను ఎదుర్కొనడంలో అందరికి బాధ్యత ఉందని, నీటి సద్వినియోగం మరియు దానిని వృథా కాకుండా చూసుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని సూచించారు. మన దైనందిన జీవితాల్లో నీటి విలువను గుర్తించి, దాన్ని రక్షించడంలో భాగస్వాములమవుదాం అని ప్రజలను కోరారు. ఆమె ఇంతటితో ఆగకుండా, నగరంలోని నీటి రీసైక్లింగ్ పథకాలు, వర్షపు నీటి నిల్వలు, మరియు నీటి పొదుపు చర్యల గురించి వివరించారు. ఇప్పటికే అమలు చేస్తున్న ప్రాజెక్టులు, వాటి ప్రాధాన్యత మరియు ప్రజల భాగస్వామ్యంతో అవి మరింత విజయవంతం అవుతాయని ఆమె చెప్పారు.

దేవేంద్ర ప్రధాన్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాళి

విశ్వంభర, హైదరాబాదు : కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి భువనేశ్వర్ లోని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని పరామర్శించారు. ఇటీవలే ధర్మేంద్ర ప్రధాన్ తండ్రి, మాజీ కేంద్ర మంత్రి దేవేంద్ర ప్రధాన్ పరమపదించిన సంగతి తెలిసిందే. శనివారం, భువనేశ్వర్ లోని ప్రధాన్ నివాసంలో వారి తండ్రి చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రధాన్ తోపాటు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు తెలిపారు.

పనుల జాప్యంతో ప్రజలకు పరేషాన్

విశ్వంభర, హైదరాబాదు : హైదరాబాద్ బర్కత్పురా నుండి నారాయణగూడ వైపు వెళ్ళు ప్రధాన మార్గంలోని కూడలి వద్ద గత కొన్ని రోజులుగా పైపులైను పనుల మరమ్మత్తుల కోసం తవ్వకాలు జరిపి రోజులు గడిస్తున్న మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం పనుల జాప్యం కారణంగా నిత్యం వాహనాల రాకపోకలు జరిగే ఈ దారిలో మలుపు మార్గం వద్ద ఈ పనుల జాప్యం కారణంగా ఉదయము మధ్యాహ్నము సాయంత్రం ఈ మూడు సమయాలలో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది భారీగా. రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . అంతేకాకుండా ఉదయం వేళ మధ్యాహ్నం వేళలో అటుగా రాకపోకలు సాగిస్తూ పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు వెళుతున్న వారికి ఇబ్బందిగా మారే అవకాశం ఉన్నది. సంబంధిత అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించి ప్రయాణికులకు పరీక్షా కేంద్రాలకు వెళ్లే వారికి ఇబ్బందులు తన ఎత్తకుండా చూడవలె నని విశ్వంభర దినపత్రిక సూచిస్తుంది.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

విశ్వంభర, నాగారం: సీఎం సహాయనిధిని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య అన్నారు. మండల కేంద్రంలో నాగారంబంగ్లా గ్రామానికి చెందిన తొడుసు నాగమల్లు కుమారుడు మణికర్ ఇటివల అనారోగ్యానికి గురికావడంతో ఆయనకు రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60,000ల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన రాంమూర్తి, కొనిరెడ్డి మోహన్‌రెడ్డి, బయ్యం వెంకన్న, మంగదుడ్ల దశరథ, కొలిపాక సాయి, కన్నెబోయిన నాగరాజు, కన్నెబోయిన అంజయ్య, చీరిక నరేందర్‌రెడ్డి, కొనిరెడ్డి లింగారెడ్డి, పులగం సంజీవరెడ్డి, మమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర యువజన విధానాన్ని రూపొందించాలి.
డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు మట్టిపల్లి సైదులు

విశ్వంభర, మోతే : యువతి, యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమగ్ర యువజన విధానాన్ని రూపొందించాలని డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు మట్టిపల్లి సైదులు అన్నారు. శనివారం మోతే మండల కేంద్రంలో జరిగిన డివైఎఫ్ఐ మోతే మండల ఐదవ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో 52 శాతం యువతి,యువకులు ఉన్నారని వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని కోరారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో యువజన సంక్షేమానికి మొండి చేయి చూపారని ఆరోపించారు.

వీళ్ళ కు ప్రతిరోజు ఇదే సమయం

విశ్వంభర, మహబూబాబాద్ జిల్లా: పర్వతగిరి గ్రామ శివారు దూద్య తండా, చిన్నగూడూరు గ్రామ శివారు చేపూరు తండా (హేము తండా,), మరియు కొరవి మండలం నేరడ గ్రామ శివారు కాకలబోడు తండా , ఈ గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చాలా ఆలస్యంగా వస్తున్నారని ఆ గ్రామస్తులు అంటున్నారు. అంతేకాకుండా ఎండ తీవ్రత ఎక్కువ అవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల అనగా మార్చి 15 2025 నుండి ఒక్కపూట బడులు నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వం టైం టేబుల్ నిర్ణయించి విడుదల చేసింది . స్కూళ్ళు ప్రారంభమయ్యాయి . ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్నటువంటి టీచర్లు వాస్తవానికి ప్రభుత్వం నిర్ణయించిన సమయం ఉదయం 7 గంటల 45 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు ఉండాలి, కానీ వీరు మాత్రం తమ సొంత వ్యక్తిగత పనులు కూడా స్కూలు నడిచే సమయంలోనే పనులు ముగించుకొని బడులల్లోకి ఆలస్యంగా వస్తున్నారని పలువురు అన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం..
30 ఏళ్ల పోరాటం ఫలించింది ఎమ్మార్పీఎస్.

విశ్వంభర, నెల్లికుదురు: ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడంతో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తూల్ల వెంకన్న నేతృత్వంలో ఎస్సీ, ఎస్సీ ఉపకులాల నాయకులు కార్యకర్తలు ఉద్యమ సూర్యుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ చిత్రపటానికి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం పాలాభిషేకం చేశారు.డప్పుల దరువులో పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుండెపాక ఉప్పలయ్య, ముఖ్య సలహాదారు కదారి ఐలయ్య, జెల్ల వెంకటేష్ లు మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా మందకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయినప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు.ఈ మధ్య తలపెట్టిన లక్ష డబ్బులు కార్యక్రమానికి ముందు వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించారన్నారు. కార్యక్రమంలో బైండ్ల సంఘం రాష్ట్ర నేత జిలకర యాలాద్రి,మా తంగి హరీష్,జెల్ల మురళి,హెచ్.అశోక్, సోమనర్సయ్య,గాదె కృష్ణ, హెచ్.మల్లేష్,హెచ్.రవి,యాకయ్య,వేణు,వివేక్, ఎల్లయ్య,వెంకటయ్య,హెచ్.రామస్వామి,రంగస్వామి,జెల్ల అశోక్,రాజు,డప్పు కళాకారులు రాములు, సుభాన్,శివయ్య,ఉప్పలయ్య, రాంబాబు,శ్రీకాంత్,శ్రీపాల్, నితిన్,హెచ్.సమ్మయ్య, మహేష్,రాంబాబు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసుల ధర్నా.

విశ్వంభర,పెద్ద శంకరంపేట : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లోని దుర్గ భవాని మందిరం వీధిలో రెండవ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం కాలనీవాసులు రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. నిన్న సాయంత్రం కురిసిన వర్షానికి మురికి కాలువలు పొంగిపొర్లడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని దీనికి తోడు మిషన్ భగీరథ ద్వారా మంచినీరు కూడా సక్రమంగా రావడం లేదని వీధి దీపాలు వెలగడం లేదని పలు సమస్యలను వారు వివరించారు. చిన్నపాటి వర్షం కురిస్తే పెద్ద శంకరంపేటలోని పాత గ్రామపంచాయతీ వీధిలో మురికి కాలువలు పొంగిపొర్లుతున్నాయి. మాణిక్ ప్రభు మందిరం వీధిలో పోచమ్మ దేవాలయం వీధిలో పాత గ్రామపంచాయతీ నుండి భవాని కమాన్ వరకు మురికి నీరు రహదారిపై పొంగిపొర్లుతుండడంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు పలుమార్లు సంబంధిత పంచాయితీ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు గత కొన్ని రోజులుగా పలు వార్డులలో సైతం మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా కాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు పట్టణవాసులు పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షల కేంద్రాల వద్ద సైతం పాల కేంద్రం వద్ద రహదారిపై నీరు నిలిచి ఉండడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

సాగరతీరానికి రానున్న ప్రపంచ సుందరిమణులు.

ప్రపంచ సుందరి పోటీలు హైదరాబాదులో మే 7 నుంచి మే 31 వరకు.
ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎస్పి శరత్ చంద్ర పవార్.

విశ్వంభర, నల్గొండ : ఈ సంవత్సరం మే నెల లో హైదరాబాదులో నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు బుద్ధవనాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పర్యటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఇందుకుగాను బుద్ధవనంలో అవసరమైన ఏర్పాట్ల నిమిత్తం శనివారం ఆయన నాగార్జునసాగర్ సమీపంలోని బుద్ధవనం లో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరత్ చంద్ర పవార్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.సమీక్ష అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మేలో నిర్వహించనున్న ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన పోటీదారులు ధ్యానం నిమిత్తం బుద్ధ వనాన్ని సందర్శించే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఇక్కడ ఏర్పాట్ల నిమిత్తం సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. వారు బుద్ధవనం తోపాటు,విజయ విహార్, నాగార్జునసాగర్ డ్యాం ను సందర్శించే అవకాశం ఉందని అన్నారు. వివిధ దేశాల నుండి వచ్చిన వారందరికీ బుద్ధవనాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా,ధ్యాన కేంద్రంగా చూపించడంతోపాటు, ప్రపంచవ్యాప్తంగా బుద్ధవనం పేరు, ప్రతిష్టలు చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు . ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొని ఇక్కడికి సందర్శనకు వచ్చే వారికి గద్వాల, పోచంపల్లి వంటి చీరల ప్రాముఖ్యత, తెలంగాణ టూరిజం ,చేతివృత్తులు, కలంకారీలు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు . అంతకుముందు ఎమ్ డి జిల్లా కలెక్టర్ ,ఎస్పీ,పర్యాటక శాఖ అధికారులు,ఇతర సంబంధిత శాఖ ల అధికారులతో బుద్ధవనం సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు మే 7 నుండి 31 వరకు హైదరాబాదులో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయని, మే 12న బుద్ధపూర్ణిమ సందర్భంగా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం లో నిర్వహించే కార్యక్రమాలతో పాటు ధ్యానం లో పాల్గొనేందుకు ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొన్న వారు రానున్నట్లు తెలిపారు. సుమారు 140 దేశాల నుంచి 140 మంది ప్రపంచ సుందరి పోటీలలో పోటీదారులు పాల్గొంటున్నారని, ఆసియా ఖండం నుంచి సుమారు 30 మంది పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు .మే 12 న బుద్ధపూర్ణిమ సందర్భంగా వీరు ధ్యానంలో పాల్గొనే నిమిత్తం 140 మంది లేదా ఆసియా ఖండానికి చెందిన 30 మంది ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులతో కోరారు. మే 12 న వీరు హైదరాబాద్ నుండి బయలుదేరి విజయ విహార్ చేరుకొని బుద్ధవనాన్ని సందర్శిస్తారని, బుద్ధ వనంలో బుద్ధ చరితవనం సందర్శన తర్వాత బుద్ధ స్తూపాన్ని సందర్శించి అక్కడ ధ్యానం చేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని, కళాకారులతో స్వాగత కార్యక్రమం, డ్రోన్ షో వంటివి ఏర్పాటు చేయాలని, ఆరోజు అటవీ శాఖ ద్వారా బుద్ధ వనంలో మరింత పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలు ఏర్పాటు చేయాలని చెప్పారు. బుద్ధ వనం సందర్శించే ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొన్న వారందరికీ అవసరమైన రాత్రి భోజనం, వసతి సౌకర్యాలు అన్నిటిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని, ఇందుకు సమగ్రంగా ప్రణాళిక రూపొందించాలని కోరారు. బుద్ధవనం మినీ కాన్ఫరెన్స్ హాల్లో జనరేటర్, ఏసీలు ఏర్పాటు చేయాలని, తెలంగాణ పర్యాటకాన్ని తెలిపే విధంగా వీడియో షో ఏర్పాటు చేయాలని, డ్రోన్ షో ఏర్పాటు చేయాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొని ఇక్కడికి వచ్చే వారందరికీ అవసరమైన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం తరఫున చేస్తామని, వారికి అవసరమైన వసతి, సౌకర్యాలు కల్పిస్తామని, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఇంచార్జ్ గా ఉంటారని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ బుద్ధ వనం సందర్శించే ప్రపంచ సుందరి పోటీదారులందరికి పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తామని, ఆరోజు బుద్ధ వనం వచ్చే వారికి పాసులను జారీ చేయడంతో పాటు, పోలీస్ సెక్యూరిటీని, అంబులెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.అనంతరం ఎండి, జిల్లా కలెక్టర్, ఎస్పీలు బుద్ధ చరిత వనం, బోటింగ్ పాయింట్, నాగార్జునసాగర్ డ్యాం, తదితరాలను సందర్శించారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు,బుద్ధ వనం ఓఎస్డి సుబాన్ రెడ్డి,పురావస్తు శాఖ కన్సల్టెంట్ శివ నాగిరెడ్డి , పర్యాటకశాఖ జనరల్ మేనేజర్లు సూర్యప్రకాష్, ఇబ్రహీం,పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు, అటవీశాఖ అధికారి సంగీత ఇతర శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ సర్పంచుల పెండింగ్ బిల్లులపై లేదా.. !
రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

విశ్వంభర, కడ్తాల్: తెలంగాణ రాష్ట్రంలో 2019 - 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా మా యొక్క గ్రామపంచాయతీ పరిధిలలో ప్రభుత్వ సూచనలు మరియు ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో అంతర్గత మురుగు కాలువల నిర్మాణాలు,సిసి రోడ్లు, వీధిలైట్ల నిర్వహణ,మన ఊరు - మనబడి, గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు,మిషన్ భగీరథ, రైతు వేదిక,వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాల లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలోని ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దితే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించక మాజీ సర్పంచులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.సొంత డబ్బులు వెచ్చించి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు విడుదల చేయక మాజీ సర్పంచులను ఆర్థిక అస్తిత్వంలో కూడుకునే విధంగా నెట్టేసిందని అన్నారు. ఒక పక్క మాజీ సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకుంటుంటే,మరోపక్క అందాల పోటీలు పెడతామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.ఎన్నికలకు ముందు సర్పంచులు అధైర్య పడొద్దు సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లిస్తామని ఎన్నో సభా వేదికల మీద ప్రకటించిన ప్రభుత్వ పెద్దలు అధికారం దక్కిన తర్వాత సర్పంచులను విస్మరించి రోడ్డున పడేసి రాజకీయ పైశాచికానందం పొందుతున్నారని ధ్వజమెత్తారు.

స్నేహితుని జ్ఞాపకార్థంగా
మెగా రక్తదాన శిబిరం

విశ్వంభర, ఆమనగల్లు: మండల కేంద్రానికి చెందిన జూలూరి రాఘవేందర్ గత వారం రోజుల క్రితం అరుణాచలం పుణ్యక్షేత్రం వెళ్లి వస్తుండగా ప్రమాదవశాత్తు దుర్మరణం చెందారు. అతని జ్ఞాపకార్థంగా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం గాంధీ చౌక్ వద్ద అతని స్నేహితులు విగ్నేష్ యూత్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 70 మంది యువకులు రక్తదానం చేశారు. మొదట తల్లిదండ్రులు జూలూరి రాధ -నరసింహ, అక్క బావ రోజా - అనంత్, చెల్లి బావ- హారిక - విక్రాంత్ పాపిశెట్టి రాము, కందే పాండురంగయ్య, రామ్మోహన్, రమేష్, శ్యామ్ సుందర్, ఉదయ్, కండె సాయి, అప్పి మిత్రులు రాఘవేందర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో వస్పుల శ్రీకాంత్,రాజేష్, వివేక్, సాయి ప్రసాద్, సాయిరాం, శివా,గిరీష్, నరేందర్,నితిన్, నితిన్యాదవ్,ప్రణీత్,రాజు, శ్రీకాంత్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు



విశ్వంభర, ఆమనగల్లు: మండల పరిధిలో ఉన్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నామని పరీక్షా కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి అని మండల విద్యాధికారి,చీఫ్ సూపెరిడెంట్ , డిపార్ట్ మెంటల్ అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాల పరీక్షా కేంద్రాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాండు ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కిండర్ గ్రాడ్యుయేషన్ వేడుకలు

విశ్వంభర, కరీంనగర్ : స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ విజయ మేరీ, ప్రధాన ఉపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ ఇన్నాలు, ముఖ్య అతిథిగా ఫ్రా. ఆర్ థామస్, ప్రైమరీ బ్లాకు ఇంచార్జ్ రెవరెండ్ సిస్టర్ ఆరోగ్యం పాల్గొని పిల్లలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వారి వేషధారణతో నృత్యాలతో అలరింప చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య మనన్నే కాదు మన చుట్టూ ఉన్న వారిని కూడా మార్చగలదు అని, జ్ఞానం లేకపోవడం కంటే మనిషికి క్రమశిక్షణ లేకపోవడం ఎక్కువ హానికరం అని, క్రమశిక్షణతో కూడిన విద్య చాలా అవసరమని పిల్లలకు తన అమూల్య సందేశాన్ని అందించారు, చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ సెయింట్ జాన్స్ పాఠశాల కులమతాలకు అతీతంగా అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మెటీరియల్ పంపిణీ అభినందనీయం.
-హెచ్ఎం రూపారాణి.

విశ్వంభర,ఇనుగుర్తి: విద్యార్థులకు ఎన్ ఎఫ్ హెచ్ సి ఫౌండేషన్ ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమని హెచ్.ఎం.రూపా రాణి అన్నారు. స్థానిక జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు శనివారం వివిధ పోటీ పరీక్షలకు చెందిన మెటీరియల్ తో పాటు,వివేకానంద,అబ్దుల్ కలాం పుస్తకాలు సంబంధిత ఫౌండేషన్ ప్రతినిధులు ఉచితంగా అందజేశారు.కెరీర్ గైడెన్స్ ఇచ్చి మోటివేషన్ చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సేవ సైనికులు జయకృష్ణ,నరేష్,యాదగిరి, ఎ.యాకయ్య, ప్రవీణ్ కుమార్, కె.యాకయ్య, సమ్మిరెడ్డి, కిషన్, నారాయణ, సంపత్, ఉప్పలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం
జిల్లా విద్యాధికారి రాధా కిషన్

విశ్వంభర, పెద్ద శంకరంపేట : మెదక్ జిల్లాలో అన్ని పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. శనివారం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగానే జరుగుతున్నాయని ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పరీక్ష కేంద్రాలలో సైతం విద్యార్థులకు అన్ని విధాల మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

నీరును వృధా చేయవద్దు..
అగ్రి స్టూడెంట్స్..

విశ్వంభర, ఇనుగుర్తి: ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ వ్యవసాయ కళాశాలరావెప్ విద్యార్థులు స్థానిక విజ్ఞాన్ హైస్కూల్లో శనివారం నీటి ఆవశ్యకతపై బాలబాలికలకు ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు నీటి సంపదను సృష్టించలేమని నీరును వృధా చేయవద్దని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు సుమయా ఫాతిమా,త్రిష, శ్రీజ ,సంధ్య,ఫాతిమ సమయ,జునేర,ఆల్మాస్,పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమోహన్,కుంచాల నిర్మల, మద్దెల నీరజ,కొనతం స్వప్న,యనమల్ల అనిత, తోట అనిత, బోళ్ల సుజాత విద్యార్థులు పాల్గొన్నారు.,ఇతర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తీగల పరుశ రాములు, జక్కి యాదయ్యను పరామర్శించిన మాజీ మంత్రి

విశ్వంభర, జనగాం జిల్లా : దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలో కొద్దిరోజుల క్రితం తాట్టి చెట్టు పై నుండి మోకు జారి కింద పడ్డి గాయపడిన తీగల పరుశ రాములు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన జక్కి యాదయ్య కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల నాయకులు బస్వా మల్లేష్, యేలా సోమసుందర్, చింత రవి, తీగల యాదగిరి, శీల తిరుమల్లేష్, రామగిరి ఉపేందర్, తీగల యాకన్న, తీగల సుదర్శన్, తీగల సోమయ్య, తీగల యాదలక్ష్మి, బోండ్ల సాలమ్మ, తీగల శోభ తదితరులు పాల్గొన్నారు.

ఆన్ లైన్ బెట్టింగ్ మాయలో యువత పడొద్దు

విశ్వంభర, నల్గొండ : సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో కొందరు ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి సర్వం పోగొట్టుకుంటున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపిఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో ముఖ్యంగా యువత,విద్యార్థులు బెట్టింగ్ మోజులో పడి ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని చాలామంది పందేలు కాసి నష్టపోయి అప్పుల పాలవుతున్నారని కొందరు ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబీకులను కోలుకోలేని విషాదంలోని ముంచుతున్నారు. చాలామంది బైకులు బంగారు చైన్లు, పొలాలు, చివరకు భార్యల మీద ఉన్నటువంటి పుస్తెలతాడు కూడా తాకట్టు పెట్టి బెట్టింగ్లో ఆడుతున్నారని ఏదేమైనా బెట్టింగ్ కారణంగా ఎంతో మంది జీవితాలు సర్వనాశనం అవుతున్నాయని ఈ యొక్క వ్యసనాలను విడనాడాలని ఆయన యువతకు సందేశం ఇచ్చారు.

ఘనంగా ఆక్స్ ఫర్డ్ జూనియర్స్ కిండర్ గార్టెన్ గ్రాడ్యు యేషన్ డే

విశ్వంభర, బషీర్ బాగ్: ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ జూనియర్స్ పాఠశాల ఆడిటోరియంలో 'కిండర్ గార్టెన్ గ్రాడ్యు యేషన్ డే'ను ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ స్కూల్ వైస్ చైర్పర్సన్ ప్రార్థన మణికొండ తెలిపారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులు ఆహ్లాదకరమైన, రంగు రంగుల దుస్తులు ధరించిన సంగీతం, నృత్యం, ప్రసంగాల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. యువ గ్రాడ్యుయేట్లు సాధించిన విజయాలను అభినందించారు. కెజి గ్రాడ్యుయేషన్ డిప్లొమాల పంపిణీ తల్లిదండ్రులకు భావోద్వేగ క్షణం అన్నారు. వారు ఒక చిరస్మరణీయమైన, సుసంపన్నమైన విద్యా సంవత్సరం ముగింపును చూశారన్నారు. ఈ వేడుక విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు చిరస్మరణీయమైన జ్ఞాపకాలను మిగిల్చిందన్నారు యువ గ్రాడ్యుయేట్లు తమ ఏడాది పొడవునా ప్రయాణం గురించి అనుభవాలు పంచుకున్నారు. ఈ వేడుకల్లో కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, ప్రిన్సిపాల్ ఫాతిమా కాజిమ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నూతన వ్యవసాయ మార్కెట్

విశ్వంభర,సూర్యాపేట : తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరుగాంచిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను ట్రాఫిక్ కు దూరంగా ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు చేసిన ఘనత మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దే అని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ ఆవరణలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాన్ని ఆలయ కమిటీ సన్మానించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు ఊరికి దూరం అన్న మార్కెట్ నేడు అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనాలు చేకూరుస్తూ ఫలితాలను అందిస్తుందన్నారు. విశాలమైన స్థలంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేసిన ఘనత మాజీ సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దే అన్నారు.

పలు నాటుసారా స్థావరాలపై విస్తృత ఎక్సైజ్ శాఖ దాడులు

విశ్వంభర, మహబూబాబాద్ జిల్లా : సారాయి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కురవి మండలంలోని చెర్లతండా, బయ్యారం మండలంలోని చుంచుబంధం తండా, గార్ల మండలంలోని బాలాజీ తండా, మహబూబాబాద్ మండలం కమ్మల బండ తండా లో భారీగా మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ , డి ఎఫ్ టి మహబూబాబాద్ టీంలు సంయుక్తంగా మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ జి. చిరంజీవి ఆధ్వర్యంలో సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు .ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ చిరంజీవి మీడియాతో మాట్లాడుతూ ఈ దాడుల్లో (12) గురు ముద్దాయిలపై కేసు నమోదు చేశారు. అంతేకాకుండా 78 లీటర్ల సారాయి, 50 కిలోల బెల్లం, 30 కిలోల పట్టిక పట్టిక, మరియు వీటిని రవాణా చేయుటకు ఉపయోగించిన వాహనాలను కూడా స్వాధీనం పరుచుకున్నామని సీఐ తెలిపారు. బాధితులను అందర్నీ సంబంధిత అధికారులు ఎమ్మార్వోల దగ్గర తీసుకెళ్లి బైండ్ఓవర్ చేశా మని తెలిపారు.

కలెక్టరేట్ లో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం

విశ్వంభర, మహబూబాబాద్ జిల్లా : శనివారం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరము నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత సిబ్బందితో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల లక్ష్యం పూర్తి చేయుటకు అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. కూలీల సంఖ్య పెంచి వంద రోజులు పని దినాలు కల్పించాలన్నారు. ప్రస్తుత ఎండాకాలం దృశ్య ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు. కూలీలకు త్రాగునీరు , ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.

రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవి రేస్ లో తల్లోజు ఆచారి పేరు పరిశీలన

విశ్వంభర, ఆమనగల్లు: తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవికి సంఘ్ బ్యాక్ రౌండ్ ఉన్నవారికే పదవి అప్పగించాలని సంఘ్ నేతలు పట్టు పడుతున్నట్టు విశ్వసనీయ య సమాచారం. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, బ్యాకింగ్ రౌండ్ అభ్యర్థులపై సంఘ్ పట్టుబట్టడంతో రాష్ట్ర అధ్యక్ష పదవికి ఆచార్య పేరు పరిశీలనలో ఉంది అని తేలింది రాష్ట్ర అధ్యక్ష పదవి అత్యంత ప్రతిష్టాత్మకమైనదని దీంతో ఆచారి పేరు పరిశీలనకు రావడంతో రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో గణనీయ పరిణామం చోటు చేసుకుంది. సంఘ్ యొక్క వైఖరి సంస్థ యొక్క ఆదర్శాల పట్ల వారి నిబద్ధత మరియు అంకితభావాన్ని ప్రదర్శిస్తూ, కఠినమైన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అభ్యర్థులకు మద్దతు ఇవ్వడం మరియు బిజెపి జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీజేవైఎం అధ్యక్షులుగా, దాదాపు 50 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతూ మూడు, నాలుగు సార్లు తృటిలో స్వల్ప మెజారిటీతో ఎమ్మెల్యేగా ఓడిపోయారు. అయినా పట్టు వదలకుండా పార్టీ ఎజెండాను ముందుకు తీసుకెళ్తూ కార్యకర్తల్లో పార్టీలో ధైర్యం నింపుతూ పార్టీని వదలకుండా పోరాడుతున్నారు. ఆచారి పేరు పరిశీలనకు రావడంతో ప్రాముఖ్యత సంతరించుకుంది కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఈ విషయంలో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పదవ తరగతి పరీక్ష సెంటర్లో తనిఖీ

విశ్వంభర, మహబూబాబాద్ : ఎస్ఎస్సి పరీక్షల్లో రెండవ రోజు 08 మంది విద్యార్థులు గైర్హాజారు అయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ రవీందర్ రెడ్డి జిల్లాలోని ఉదయము 9:30 నుండి మధ్యాహ్నం రెండు 12 గంటల 30 నిమిషాల వరకు జరిగిన ఎస్ఎస్సి పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా జరిగినాయి ఈ పరీక్ష లు మొత్తం సెంటర్లు 46 పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలలో మొత్తం రెగ్యులర్ విద్యార్థులు 8185 అలాట్మెంట్ కాగా 8177 మంది విద్యార్థులు హాజరు కాగా 08 మంది విద్యార్థులు గైర్హాజారు అయ్యారు.అలాగే మొత్తం ప్రైవేటు విద్యార్థులు ఈరోజు 02మంది విద్యార్థులు అలాట్మెంట్ గాక 02 ఇద్దరు గైర్హాజరు అయ్యారు.ఈ పరీక్ష సెంటర్లను విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి గారు 04 సెంటర్లను తనిఖీ నిర్వహించగా ఏసీజీఈ మందుల శ్రీరాములు 05 సెంటర్లను తనిఖీ చేయగా మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 21 పరీక్ష సెంటర్లను తనిఖీలునిర్వహించారు.

వెల్జాల్ లో పందుల బెడద నివారించండి

విశ్వంభర,తలకొండపల్లి: తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామం లో పందుల బెడద రోజు రోజుకు పెరుగుతోంది. షెడ్లు వేసి పెంచాల్సిన పందులు గ్రామం లో విచ్చలవిడిగా వదలటం తో ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి.పందులు పెంచుతున్న నిర్వాహకులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవటం లేదు అని బాధితులు వాపోతున్నారు. పంట పొలాల్లో వేసిన వేరుశనగ పంట. మక్కలు. ఆవులకు పెంచుతున్న గడ్డి. మరియు ఇతర పంటలను నాశనం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడవిలో ఉండే పందుల బెడద ఒక వైపు. దానికి తోడు గ్రామం లో ఉండే పందుల బెడద ఒక వైపు అని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారం చెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భద్రాచలంలో ఇసుక సమస్యపై బీఆర్ఎస్ నిరసన

విశ్వంభర, భద్రాచలం: భద్రాచలం పట్టణంలో సామాన్యులకు ఇసుక అందుబాటులోకి రావాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో విఫలమైందని, పేదలకు అవసరమైన ఇసుకను అందించకుండా అన్యాయం చేస్తోందని ఆరోపించారు. స్థానిక అవసరాలకు ఉచితంగా ఇసుక అందించేలా ప్రత్యేక జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ప్రమోద్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, కొల్లం జయ ప్రేమ కుమార్, అంబటి కర్ర కృష్ణ, అయినాలా రామకృష్ణ, తాండ్ర ప్రసాద్, దానియేలు ప్రదీప్, కొల్లిపాక శివ, రావూరి రవి కిరణ్, ఇమంది నాగేశ్వరరావు, ప్రియాంక, రాహుల్, కుందూరు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి భక్తులకు రోటరీ క్లబ్ మజ్జిగ

విశ్వంభర, భద్రాచలం: భద్రాచలం శ్రీరామనవమి మహోత్సవానికి హాజరయ్యే భక్తుల కోసం భద్రాచలం రోటరీ క్లబ్ తరపున 12,000 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు క్లబ్ నిర్వాహకులు తెలిపారు.శనివారం ఆర్డీవో అధ్యక్షతన జరిగిన స్వచ్ఛంద సంస్థల సమావేశంలో రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు ప్రభాకర గుప్త, కమింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీమ్, ప్రస్తుత కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గత 15 సంవత్సరాలుగా శ్రీరామనవమి సందర్భంగా మజ్జిగ, ముక్కోటికి మిర్యాల పాలు పంపిణీ చేస్తోందని వారు తెలిపారు.

వరంగల్ కోటను మరింత పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం -వరంగల్ కుడా చైర్మన్, కలెక్టర్

విశ్వంభర, వరంగల్: కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ కలెక్టర్ సత్య శారద దేవి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఈరోజు వరంగల్ కోట ప్రదేశాలను మొగిలిచెర్ల గ్రామాన్ని పరిశీలించి పర్యావరణ పర్యాటక వారసత్వ పర్యాటక, సాంస్కృతిక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలకు ప్రణాళికా రూపొందించి పనులను వేగవంతం చేయాలని సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ*.. వరంగల్ కోటను మరింత పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనలో భాగంగా కోట లోని శృంగారపు భావి, ఖుష్మహాల్ పరిసరాలను, గుండు చెరువు చుట్టూ నిర్మిస్తున్న బండ్ ప్రదేశాన్ని, ఏకశిలా పార్క్, మరుగున పడిన కాటేజ్ లకు మరమ్మత్తులు, కాకతీయుల వారసత్వమయిన దేవాలయాలు ఇతర ప్రదేశాల అభివృద్ది పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసే దిశగా పనిచేయాలని.. సందర్శకులకు మంచి పర్యటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని అన్నారు. కాకతీయుల కీర్తి ప్రతిష్టలను దశదిశలా వ్యాపింపచేసిన అద్భుత నిర్మాణం వరంగల్ కోటని.. దక్షిణ

భారతదేశ వాస్తు శిల్ప కళకు గొప్ప తార్కాణంగా నిలిచిందని.. వరంగల్ కోటను పరిరక్షించుకుంటే రామప్ప లాగే దీనికి కూడా యునెస్కో వారసత్వ గుర్తింపు దక్కే ఆస్కారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్కియాలజీ, పర్యటకరంగం అధికారులు, వరంగల్ ఆర్డీవో, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

దళితుడిపై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

అంబేద్కర్ యువజన సంఘం అశ్విన్.

విశ్వంభర,నెల్లికుదురు: దళితుడి పై దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు హెచ్ అశ్విన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో దళిత నాయకులతో కలిసి ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కేసముద్రం కు చెందిన యెహోవా నిషి రైస్ మిల్లులో బిర్రు సందీప్ అనే వ్యక్తి పై,పడాల రాజు దాడికి దిగి కులం పేరుతో దూషించారని, రైస్ మిల్ ఫర్నిచర్ ధ్వంసం చేశారన్నారు. సంబంధిత దుండగుణిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారని తక్షణమే ఆయనను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఇసంపల్లి సైదులు,హెచ్ వెంకన్న, రాజు, క్రిష్ణ,రమేష్, మల్లేష్,యాదయ్య , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాయకుడు వెంకన్న అస్తమయం.

వద్దిరాజు కిషన్ తో పాటు పలువురు నివాళి

విశ్వంభర, ఇనుగుర్తి: కార్మికులు, కర్షకుల పక్షాన కమ్యూనిస్టు నాయకునిగా నిరంతరం పోరాడే ప్రజా నాయకులు ఆవుల వెంకన్న శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో హఠాత్తుగా అస్తమయం చెందారు. మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన వెంకన్న సిపిఎం ఇనుగుర్తి పట్టణ కార్యదర్శిగా కొనసాగుతున్నారు.తాపీ మేస్త్రి గా పని చేస్తున్న వెంకన్న భవన నిర్మాణ కార్మికుల పక్షాన పలు సమస్యలపై పోరాటానికి నాయకత్వం వహించేవారు. ఎంతోమందికి తాపీ వృత్తిని నేర్పి ప్రయోజకులను చేశాడు.వెంకన్న ఆకస్మిత కన్నుమూతతో ఇనుగుర్తిలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయనకు భార్య కుమారుడు కూతురు ఉన్నారు.వెంకన్న పార్థివదేహానికి గాయత్రి గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత వద్దిరాజు కిషన్,మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ,పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,పింగిలి శ్రీనివాస్,సిపిఎం తో పాటు పార్టీల నాయకులు, వివిధ గ్రామాల మున్నూరు కాపు సంఘం నాయకులు సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రాజకీయాల్లో మహిళల పాత్ర కీలకమైంది -ఝాన్సిరెడ్డి

విశ్వంభర, జనగామ జిల్లా: దేవరుప్పుల మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ మహిళల పాత్ర రాజకీయాల్లో కీలకమైందని,గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి మహిళల భాగస్వామ్యం అవసరమని,ప్రతి మహిళా అధ్యక్షురాలు తమ గ్రామంలో పార్టీ కార్యక్రమాలు,ప్రజల సమస్యలు,అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,పార్టీ కార్యాచరణలో మహిళల భాగస్వామ్యం,మహిళలూ నాయకత్వ పదవులు పొందాలని,యాక్టివ్‌గా పార్టీలో భాగం కావాలని,గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహిళా అధ్యక్షులు పక్కాగా సమాచారం కలిగి ఉండాలని,సమస్యలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లే బాధ్యతను నిర్వహించాలని ,ప్రతి బూత్‌లో పార్టీ బలపడేలా కార్యాచరణ రూపొందించాలని,మహిళల ద్వారా ఓటర్లతో నేరుగా సంబంధాలు పెంపొందించాలని అన్నారు.

అక్రమ కట్టడాలపై చేసిన ఫిర్యాదులు. ఇన్-వార్డ్ విభాగానికే పరిమితం.



To,

Respected,

Kompally municipal commissioner.

Subject : Complaint on illegal GPLUS 3 construction by Aparna palm grooves

Sir

I am kandadi sudharshan reddy R/O of devender ~~nagar~~ colony kompally, this is here by to inform you that Aparna palm grooves has done illegal GPLUS 3 construction at ward no 1 , kompally, medchal malkajgiri district Telangana. So requesting to please take immediate action without any delay to protect the integrity of municipality rules and regulations.

Thanking you,

Yours Faithfully,
K.Sudharshan Reddy,
9866669713

విశ్వంభర, కొంపల్లి : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న భవనాలకు అనుమతులను దిక్కరించి అధిక అంతస్తులు వేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై కార్యాలయంలో పలువురు చేస్తున్న ఫిర్యాదులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అపర్ణ ప్రామి-గ్రోలో సొసైటీ కార్యాలయం వెనకాల నిర్మిస్తున్న జి+2 అనుమతులు పొందిన భవనం అధిక మరో అంతస్థు నిర్మిస్తూన్న మున్సిపాలిటీ కార్యాలయంలో మాత్రం అక్కడ కన్నెత్తి చూసే అధికారే కనుమరుగయ్యారు. దీనిపై మర్చి-12వ తేదీన మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాడి సుదర్శన్ రెడ్డి చేసిన ఫిర్యాదు పై ఇప్పటికి చర్యలు తీసుకోలే అంటూ శనివారం నాడు ఓ ప్రకటనలో వారు తెలిపారు.వారు మాట్లాడుతూ టి.పి.ఓ.ఇంచార్జ్ అధికారిని సమాచారం కోరగా ఇష్టానుసారంగా మాట్లాడుతూ తూతూ మంత్రంగా సమాధానం చెప్తూ కాలయాపన చేస్తున్నాడని మండిపడ్డారు.ప్రస్తుత మున్సిపాలిటీ అధికారులు ఇంకా ప్రతిపక్ష పార్టీల కనుసైగల్లో విధులు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం మరీనా అధికారుల పనితీరు మారడం లేదన్నారు.

ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.

విశ్వంభర, సూర్యాపేట: పట్టణంలోని 60 ఫీట్ రోడ్ లో గల కాకతీయ హైస్కూల్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షను, నిర్వహించిన తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు.ప్రశ్న పత్రాలను పోలీస్ ఎస్కార్ట్ తో వచ్చార, తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీటి వసతి, విద్యుత్తు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పక్కాగా పరీక్షలు జరిపించాలని అన్నారు.

ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

విశ్వంభర, హైదరాబాద్: ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారము అసెంబ్లీలో టీఎన్జీవోల కేంద్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్.ఎం హుస్సేన్ ముజీబ్‌లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని వారి చాంబర్‌లో ప్రత్యేకంగా కలిసి ఏప్రిల్ మాసంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా టీఎన్జీవో సంఘం ఏర్పాటు చేస్తున్న రక్త దానా శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొనలని ఆహ్వానించారు. ఉద్యోగుల సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించిన తరువాత త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలన్నీ పరిష్కరిస్తామని స్పీకర్ గడ్డం ప్రసాద్ హామీ ఇచ్చినందుకు టీఎన్జీవో సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇఫ్తార్ విందులో సబితమ్మ

విశ్వంభర,జల్‌పల్లి: మహేశ్వరం నియోజ కవర్గం లోని జల్ పల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ ప్రీమియర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, ఉపవాస దీక్ష ప్రాముఖ్యత, మత సామరస్యంపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆమె గత ప్రభుత్వ హయాంలో ముస్లింలకు అందించబడిన రంజాన్ తోఫా ప్రస్తావిస్తూ, ప్రస్తుత ప్రభుత్వాన్ని ముస్లింల సంక్షేమం కోసం వెంటనే రంజాన్ తోఫా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవినాష్, కైసర్ బాం, నాసర్ అవల్గి, అబ్దుల్లాబీన్, పైసల్బామ్, సూ రెడ్డి కృష్ణారెడ్డి, అబ్దుల్లా లడ్డి, మేరాజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ గుర్తింపు పునరుద్ధరణ

విశాఖ: రుషికొండ బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపును పునరుద్ధరించారు. ఈ మేరకు గుర్తింపు పత్రాన్ని బ్లూ ఫాగ్ సంస్థ ప్రతినిధులు విశాఖ జిల్లా కలెక్టర్‌కు శనివారం అందించారు. రాష్ట్రంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన ఏకైక బీచ్‌గా విశాఖలోని రుషికొండకు పేరుంది. అంతటి ప్రాధాన్యమున్న గుర్తింపు గతంలో తాత్కాలికంగా రద్దయింది. బీచ్ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫ్లాగ్ బీచ్‌గా 2020లో ధ్రువీకరించారు. ఈ గుర్తింపును డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ అందిస్తుంది. కొంతకాలంగా బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, వ్యర్థాలు పేరుకుపోవడం, నడక మార్గాలు దెబ్బతినడం వంటివి చోటుచేసుకున్నాయి. మూత్రశాలలు, దుస్తులు మార్చుకునే గదులు సరిగా లేవు. నిర్వహణ అధ్వానంగా ఉన్న చిత్రాలతో కొందరు డెన్మార్క్ సంస్థకు ఫిర్యాదు చేశారు. బ్లూఫాగ్ గర్తింపు రద్దు కావడంతో రుషికొండ బీచ్ పరిశుభ్రతపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. బ్లూఫాగ్ హెూదా కొనసాగేలా చర్యలు తీసుకుంది. బీచ్‌పై అభ్యంతరాలు వచ్చిన అంశాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టింది. బీచ్ వద్ద అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. బీచ్ పరిశుభ్రతపై పర్యటకులకు అవగాహన కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించింది. బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపు రద్దుకు బాధ్యులుగా పలువురు అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు సైతం వేసింది. పర్యటక శాఖ తీసుకున్న అనేక చర్యల కారణంగా ఎట్టకేలకు రుషికొండ బీచ్‌కు తిరిగి బ్లూఫాగ్ గుర్తింపు మళ్లీ లభించింది.

గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు: పవన్ కల్యాణ్

పూడిచర్ల: సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌అన్నారు. ఆయన నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు జిల్లా పూడిచర్లలో పంట కుంట నిర్మాణానికి పవన్ భూమిపూజ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల పంట కుంటల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బలమైన, అనుభవజ్ఞులైన సీఎం ఉండబట్టే పల్లె పండుగ విజయవంతమైందన్నారు. "గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుంది. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశాం. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది. నీటిని నిల్వ చేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధి హామీ కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం. వంద మందికిపైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాం. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం" అని పవన్ అన్నారు.

ఘనంగా కిండర్ క్లే పదో వార్షికోత్సవం

విశ్వంభర, నాగోల్: హైదరాబాద్ లోని నాగోల్, కొత్తపేట, బడంగ్ పేటలలో నడుస్తున్న కిండర్ క్లే ప్లే స్కూల్ పదో వార్షికోత్సవం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. నాగోల్‌లోని ఈషా ఫంక్షన్ హాలులో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ కళా నైపుణ్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. చిన్నారి తన్వి వినాయక ప్రార్ధనతో కార్యక్రమం ప్రారంభమైంది. పాఠశాల వ్యవస్థాపకుడు, విద్యావేత్త మోర హన్మాండ్లు, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రిన్సిపల్ రజిత మోర ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం పాంశాలల పదేళ్ల ప్రస్థానాన్ని చిత్రరూపకంగా ప్రదర్శించారు. హలో పేరెంట్ యాప్ తో అనుసంధానమైన విషయాన్ని తెలిపి, దాంతో ఒనగూరే ప్రయోజనాలను సచిత్రంగా వివరించారు. ప్లే గ్రూపు నుంచి మొదలుకొని సెకండ్ క్లాస్ వరకు విద్యార్థినీ విద్యార్థులు పౌరాణికాలు, పంచభూతాల థీమ్ తో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. పెద్ద ఎత్తున హాజరైన తల్లిదండ్రులు, ప్రేక్షకులు వాటికి మంత్ర ముగ్ధులయ్యారు. తమ కరతాళ ధ్వనులతో చిన్నారులను ఉత్సాహపరిచారు. టీచర్లు, కొందరు తల్లిదండ్రులు కూడా డ్యాన్సులు చేసి అలరించారు. వార్షికోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పాఠశాల నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇకపై ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే': మంత్రి లోకేశ్

అమరావతి: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇప్పటివరకు నెలలో మూడో శనివారం మాత్రమే ఉన్న 'నో బ్యాగ్ డే'ని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం అమలు చేస్తామన్నారు. ఆ రోజు విద్యార్థులకు క్విజ్‌లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని లోకేశ్ తెలిపారు.

ఆర్థిక శాఖపై చంద్రబాబు సమీక్ష.. అధికారులకు కీలక సూచనలు

అమరావతి: ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై సంబంధిత అధికారులతో సీఎం చర్చించారు. కేంద్ర పథకాలు, దిల్లీ నుంచి రావాల్సిన నిధులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు వెంటనే వచ్చేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. సకాలంలో నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. కేంద్ర పథకాలకు సంబంధించి 5 శాఖల నుంచి నిధులు రావాల్సి ఉందని ఈ సందర్భంగా అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవాలన్నారు.

వైసీపీ కార్యకర్త పవన్‌కుమార్‌ను ప్రశ్నించిన పులివెందుల పోలీసులు

పులివెందుల: వైకాపా కార్యకర్త పవన్‌కుమార్‌ను పులివెందుల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం మధ్యాహ్నం నుంచి కడప సైబర్ క్రైం పీఎస్‌లో అతడిని విచారించారు. అనంతరం కడప నుంచి పులివెందులకు తీసుకెళ్లారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో రెండో నిందితుడిగా ఉన్న సునీల్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్ సహా ఐదుగురిపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల విడుదలైన 'హత్య' సినిమాలో తనను, తన తల్లిని అవమానించే విధంగా చూపించారని, వివేకాను హత్య చేసిన సన్నివేశాలను 'అవినాష్ అన్న యూత్' పేరుతో వాట్సప్ గ్రూప్‌లో వైరల్ చేస్తున్నారని పవన్‌కుమార్‌పై ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే అతడిని పులివెందుల పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు.

విశాఖ మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమైన కూటమి నేతలు.. కలెక్టర్‌కు వినతి పత్రం

విశాఖ (కార్పొరేషన్): విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కూటమి సభ్యులు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు కూటమి నేతలు పీలా శ్రీనివాసరావు, వెలగపూడి, గణబాబు, గండి బాబ్జి, మరి కొంత మంది నేతలు శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఇటీవలే వైకాపాకు చెందిన ఆరుగురు కార్పొరేటర్లు తెదేపాలో చేరిన విషయం తెలిసిందే. నాలుగేళ్ల పాటు మేయర్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టకూడదన్న చట్టం అమల్లో ఉండటంతో, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా.. ఇప్పటివరకు అవిశ్వాసం పెట్టలేదు. మార్చి 18తో నాలుగేళ్ల కాలపరిమితి పూర్తవనున్న నేపథ్యంలో మహా విశాఖ నగర పాలక సంస్థ 'మేయర్' పీఠం దక్కించుకోవడానికి కూటమి నేతలు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు.

సువెన్ ఫార్మా, అక్షర సామాజిక సేవలు వెలకట్టలేనివి : రాంరెడ్డి సరోత్తమ్ రెడ్డి, కొప్పుల వేనారెడ్డి

విశ్వంభర, సూర్యాపేటః సువెన్ ఫార్మాస్యూటికల్ సూర్యాపేట వారి సౌజన్యంతో అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో సువెన్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ ఫండ్ లో భాగంగా సూర్యాపేట పట్టణంలోని 6 వ వార్డు దాసాయిగూడెం పాఠశాల విద్యార్థులకు ఏఐసీసీ వైస్ ప్రెసిడెంట్ రాంరెడ్డి సరోత్తమ్ రెడ్డి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి గార్లు షూస్ , నోట్ బుక్స్, టై అండ్ బెల్టులు, ప్యాడ్స్, ఎక్సామ్స్ కిట్స్ మొదలగు స్టేషనరీ అందజేశారు. సరోత్తమ్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థితిలోకి రావాలని, ప్రభుత్వాలు, ప్రయివేటు రంగ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు విద్య, వైద్య రంగాల పై దృష్టిసారించాలని కోరారు. వేనారెడ్డి గారు మాట్లాడుతూ కష్టపడితే ఏదైనా సాధించవచ్చని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదవాలని, అక్కడే ఆరోగ్యం, ఎదుగుదల ఉంటుందని అన్నారు. సామాజిక సేవలు చేస్తున్న సువెన్ ఫార్మా, అక్షర ఫౌండేషన్ ను అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో సేవలు అందించడం మా అదృష్టం అని, దాసాయిగూడెం పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని సువెన్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శంకర్ నాయక్,అక్షర ఫౌండేషన్ అధ్యక్షులు యాస శృతి రాంకుమార్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు చిలుముల సునీల్ రెడ్డి, సువెన్ సీనియర్ మేనేజర్ వెంకటరమణ, సువెన్ సైదులు, జీవన్, ఉపాధ్యాయులు, సువెన్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ సహాయ కార్యక్రమాలకు రూ.5 కోట్లు మంజూరు

విశ్వంభర, హైదరాబాద్: నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ వద్ద గత నెల 22న జరిగిన ప్రమాదం నేపథ్యంలో సహాయక చర్యలను కొనసాగించేందుకు ప్రభుత్వం రూ.5 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్) విభాగం ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ అభ్యర్థనను పరిశీలించిన అనంతరం ఆర్థిక విభాగం ఈ నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వం సూచించింది. నిధులను సమర్థంగా వినియోగించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

నీటి సంరక్షణ మన అందరి బాధ్యత : సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా

విశ్వంభర, మలక్‌పేట్: భవిష్యత్ తరాలకు నీటిని అందించడానికి నీటి సంరక్షణ ఒక్కటే మార్గమని మలక్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, సేఫ్ సాటిన్ నెట్వర్క్ ఇండియా ప్రాజెక్ట కోఆర్డినేటర్ శ్రీకాంత్‌లు అన్నారు. శనివారం పాఠశాలలో వరల్డ్ వాటర్ డే సందర్భంగా సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ల మొట్టమొదటిది నీటి సమస్య అని, భారత దేశ అభివృద్ధికి ప్రధాన కారణమైన వ్యవసాయ రంగం , పారిశ్రామిక రంగం , ప్రజల యొక్క త్రాగునీటి అవసరాలకు సరిపడా నీరు దేశం లోపల లేనందున రోజురోజుకు నీటి సమస్యలు అధికమవుతున్నాయని అన్నారు. ఈ సమస్యను అధికమించడానికి సమాజంలో పౌరులందరూ నీటి సంరక్షణ పద్ధతులు పాటించాలని, గృహాలలో తప్పనిసరి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వర్షపు నీటిని సద్వినియోగపరిచే పద్ధతి లభించాలని, నీటి వృధాని అరికట్టాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నిర్మల, సేఫ్ వాటర్ నెట్వర్క్ ఇండియా ప్రతినిధులు జితేందర్ యాదవ్, టి వీరశేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి

గిరిజన ఆదివాసి కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్.

విశ్వంభర, ఎల్బీనగర్: ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రాజకీయంగా పనికిరాడు అని, అసలు ఎమ్మెల్యే పదవికి అనర్హుడు అని గిరిజన ఆదివాసి కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ ను ఆమె నివాసంలో శనివారం కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆయన పరామర్శించారు. అనంతరం బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉండి మహిళలను అగౌరపరిచే విధంగా మాట్లాడడం సుధీర్ రెడ్డికి సరికాదన్నారు. తను చేసిన వ్యాఖ్యలకు నైతికంగా బాధ్యత వహించి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చట్టపరంగా అతడిపై చర్యలు తప్పవని, కఠినశిక్ష పడే వరకు మేము పోరాడుతూనే ఉంటామన్నారు. త్వరలోనే నేషనల్ ఎస్టీ కమిషన్ ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సుధీర్ రెడ్డికి కులపిచ్చి ఉందని, స్త్రీలు అంటే గౌరవం లేదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాత నాయక్, టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గౌని నర్సింహ గౌడ్, కాంగ్రెస్ చంపాపేట డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, మహిళా నాయకురాలు లత, అనసూయ, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం

విశ్వంభర, భద్రాచలంః భద్రాచలం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు మంత్రులకు ఆహ్వానం అందించారు. తెలంగాణలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన భద్రాచలం రాముల వారి సన్నిధిలో ప్రతీ ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా వచ్చే నెల 6 నుంచి భద్రాద్రిలో సీతారాముల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. దీని కోసం అధికారులు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే భద్రాద్రి బ్రహ్మోత్సవాలకు రావాలని అధికారులు పలువురు ప్రముఖులకు ఆహ్వానాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శనివారం తెలంగాణ మంత్రులకు కూడా ఆహ్వానాలు అందించారు. భద్రాద్రి రాములవారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కూడా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భద్రాచలం ఈవో రమాదేవి ఆహ్వానం అందించారు. మంత్రులకు ఆలయ పండితులు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు సమర్పించారు. మంత్రులు బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ కూడా పాల్గొన్నారు.

మంత్రి ఫరూక్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

విశ్వంభర, అమరావతిః ఆంధ్రప్రదేశ్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను సీఎం చంద్రబాబు పరామర్శించారు. శనివారం సాయంత్రం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ఫరూక్ నివాసానికి చంద్రబాబు వెళ్లారు. మంత్రి ఫరూక్ సతీమణి షెహనాజ్ మృతి పట్ల సంతాపం తెలిపారు. మనో ధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులతో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దాదాపు గంట సమయం పాటు మంత్రి కుటుంబ సభ్యులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు.మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య, సీపీఐ నేత రామకృష్ణ, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, భూమా అఖిలప్రియ, కేఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, గిత్త జయసూర్య, పరిటాల సునీత, టిడిపి నాయకులు భార్గవ్ రామ్, తుగ్గలి నాగేంద్ర, తిక్కారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మాండ్ర శివానందరెడ్డి,పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మార్కుఫెడ్ మాజీ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు మంత్రి ఫరూక్ ను పరామర్శించారు.

ఎయిర్ ఇండియాపై సుప్రియా సూలే అసహనం

ఢిల్లీ: ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణించాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.
'ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. మీరు ప్రయాణించే విమానానికి అలాంటి సమస్యే ఎదురైనట్లు వెల్లడించింది. సమస్యలు తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్స్ వేదికగా పేర్కొంది.

న్యూ మెక్సికోలో కాల్పులు.. ముగ్గురు మృతి, 14 మందికి గాయాలు

అమెరికా: అమెరికాలోని న్యూ మెక్సికో రాష్ట్రంలో కాల్పులు కలకలం రేపాయి. లాస్ క్రూసెస్‌లోని యంగ్ పార్కులో శుక్రవారం రాత్రి జరిగిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందగా మరో 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులకు స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. చనిపోయిన వారిలో ఇద్దరు 19 ఏళ్ల వయసు వారు కాగా.. మరొకరి వయసు 16 ఏళ్లుగా పోలీసులు గుర్తించారు. గాయపడిన వారు కూడా 16 నుంచి 36 ఏళ్లలోపు వారేనని వెల్లడించారు. అమెరికా-మెక్సికో సరిహద్దుకు సమీపంలోని చివాహువాన్ ఎడారికి దగ్గరల్లో లాస్ క్రూసెస్ ఉంది. ప్రతి నెలా ఇక్కడ మార్పులు చేసిన స్పోర్ట్స్ కార్లను ప్రదర్శిస్తుంటారు. శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాదాపు 200 మంది పాల్గొన్నారు. దాంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. ఇదే సమయంలో యువకుల మధ్య వాగ్వాదం చోటుచేసు కోవడం.. అందులో కొందరు దుండగులు ఒక్కసారిగా కాల్పులు జరిపి పరారయ్యారు.

ఉద్ధవ్ రెండుసార్లు ఫోన్ చేశారు ..

దిశా శాలియన్ కేసులో మాజీ మంత్రి కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాజీ మేనేజర్ దిశా శాలియన్ మృతి కేసు మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. మాజీ మంత్రి, శివసేన (యూబీటీ) నేత ఆదిత్య ఠాక్రే పై కేసు నమోదు చేయాలంటూ ఆమె తండ్రి ఇటీవల బాంబే హైకోర్టును ఆశ్రయించారు. మహారాష్ట్ర అసెంబ్లీలోనూ ఈ వ్యవహారంపై దుమారం రేగింది. ఈ పరిణామాల నడుమ భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి నారాయణ్ రాణె కీలక వ్యాఖ్యలు చేశారు. దిశా మృతి కేసులో తన కుమారుడి పేరును లాగొద్దంటూ అప్పటి సీఎం ఉద్ధవ్ ఠాక్రే తనకు రెండు సార్లు ఫోన్ చేశారని తెలిపారు. "ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొవిడ్ సమయంలో నన్ను రెండుసార్లు ఫోన్‌లో సంప్రదించారు. దిశా శాలియన్ కేసులో తన కుమారుడు, అప్పటి మంత్రి ఆదిత్య ఠాక్రే పేరు లాగొద్దని విజ్ఞప్తి చేశారు. దీనికి సమాధానంగా.. "నేను ఎవరి పేరూ పేర్కొనలేదు. ఒక మంత్రి గురించి మాత్రమే ప్రస్తావించాను" అని ఠాక్రేతో చెప్పాను. దిశ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను లెక్కలోకి తీసుకుని ఆదిత్యపై పోలీసులు కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలి" అని మీడియా సమావేశంలో రాణె డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను ఉద్ధవ్ ఇప్పటికే కొట్టిపారేశారు. తన కుమారుడికి ఈ కేసుతో ఎటువంటి సంబంధం కూడా లేదని స్పష్టం చేశారు. ఆదిత్య సైతం తనను అప్రతిష్టపాలు చేసే ప్రయత్నంగా పేర్కొన్నారు. కోర్టులోనే వాటికి సమాధానం చెబుతానన్నారు. దిశా శాలియన్ 2020 జూన్ 8న అనుమానాస్పద స్థితిలో మరణించారు. పోలీసులు ఆమెది ఆత్మహత్యగా తేల్చారు. ఆ తరువాత 2022 డిసెంబరులో 'సిట్' ఏర్పాటైంది. అయితే, ఇంతవరకూ 'సిట్' తన నివేదికను సమర్పించలేదు. ఈ నేపథ్యంలో దిశ తండ్రి సతీశ్ శాలియన్ బుధవారం మరోసారి తాజాగా దర్యాప్తు జరపాలని డిమాండు చేశారు. తన కుమార్తెపై సామూహిక అత్యాచారం జరిపి హత్య చేశారని, గత ఎంవీఏ ప్రభుత్వం ఈ అంశాన్ని తొక్కి పెట్టిందని పేర్కొంటూ కోర్టులో పిటిషన్ వేశారు. అసెంబ్లీలోనూ ఈ వ్యవహారం ప్రస్తావనకు రాగా.. 'సిట్' దర్యాప్తు కొనసాగుతోందని, కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటామని హోంశాఖ సహాయ మంత్రి యోగేశ్ కదం వివరణ ఇచ్చారు.

నారాయణమూర్తి 70 గంటల పని వ్యాఖ్యలపై

స్పందించిన సుధామూర్తి

ఢిల్లీ: ఇన్ఫోసిస్సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి ఇటీవల పని గంటలపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై ఆయన భార్య, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి స్పందించారు. ఏదైనా పనిని ఇష్టంతో, ఉత్సాహంగా చేయాలనుకుంటే సమయం ఎప్పుడూ పరిమి తంగా మారదని ఆమె వ్యాఖ్యానించారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో ఆమె మాట్లాడారు.'ప్రజలు ఏదైనా పనిని ఇష్టంతో, ఉత్సాహంగా చేయాలనుకుంటే దానికి సమయం ఎప్పుడు పరిమితిగా మారదు. నా భర్త డబ్బులు లేని సమయంలో కూడా ఇన్ఫోసిస్‌ను నిర్మించాలని నిర్ణ యించు కున్నారు. అప్పుడు అంకితభావం కలిగిన వ్యక్తులతో కలిసి 70 గంటలు అంతకంటే ఎక్కువ సమయం పని చేయడం వల్లే అది సాధ్య మైంది. నా భర్త మాత్రమే కాదు.. జర్నలిస్టులు, డాక్టర్లు వంటి ఇతర రంగాల్లోని వారు కూడా 90 గంటలు పని చేస్తున్నారు. భగవంతుడు అందరికీ రోజుకి 24 గంటల సమయమే ఇచ్చాడు. దానిని మీరు ఎలా వినియోగించుకుంటారు అనేది మీ ఇష్టం' అని సుధామూర్తి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె వ్యక్తిగత జీవితం గురించి కూడా మాట్లాడారు. నారాయణమూర్తి ఇన్ఫోసి స్‌ను చూసుకున్నప్పుడు తాను ఇంటి బాధ్యతలు తీసుకున్నానని ఆమె గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తాను ఇంటిని చూసుకోవడం, పిల్ల లను పెంచడంతో పాటు కళాశాలలో కంప్యూటర్ సైన్స్ బోధించినట్లు తెలి పారు. ప్రస్తుతం తాను తన భర్త కంటే ఓవర్‌టైమ్ పని చేస్తున్నానని, దానికి ఆయన వెనక నుంచి సపోర్ట్‌గా ఉండి ముందుకు నడిపిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి మహిళ విజయం వెనక అర్థం చేసుకునే వ్యక్తి ఉంటారని ఆమె చెప్పారు.వృత్తి జీవితంలో భార్యాభర్తలు ఒకరికొకరు సాయం చేసుకోవాలని అదేజీవిత మని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటల పాటు పని చేయాలని నారాయణమూర్తి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.మరి కొందరు వ్యతిరేకించారు. వారానికి 90 గంటల పాటు పనిచేయాలంటూ ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలూ నెట్టింట చర్చకు దారితీశాయి.

భారత్‌లో గ్రోక్ హిందీ తిట్ల వివాదం.. మస్క్ రియాక్షన్

ఢిల్లీ: ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన కృత్రిమ మేధ అంకుర సంస్థ ఎక్స్ఏఐ గ్రోక్ ఏఐ చాట్‌బాట్ సేవల్ని అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల కొందరు యూజర్లు అడిగిన ప్రశ్నలకు గ్రోక్ హిందీ యాసలో కొన్ని అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం సామాజిక మాధ్యమాల్లో వివాదానికి దారితీసింది. తాము అడిగిన ప్రశ్నలకు గ్రోక్ హిందీ తిట్లతో బదులిస్తోందని యూజర్లు ఆరోపిస్తున్నారు. మరోవైపు.. సినిమాలు, రాజకీయాలు, క్రీడలపై ఏఐ చాలా నిజాయతీగా సమాధాన మిస్తోందని పలువురు నెటిజన్లు పేర్కొటున్నారు. ఈనేపథ్యంలో భారత్‌లో గ్రోక్ ఏఐ తుపాను సృష్టిస్తోంది అంటూ ఓ అంతర్జాతీయ మీడియాలో కథనం వెలువడింది. దీనికి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ స్పందించారు. ఆ నివేదికను షేర్ చేస్తూ.. నవ్వుతున్న ఎమోజీతో రిప్లై ఇచ్చారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో నెటిజన్లు భిన్నరకాలుగా స్పందిస్తున్నారు. మస్క్ పోస్ట్‌కు అర్థమేంటని ఓ నెటిజన్ ఏఐ చాట్‌బాట్‌ను ప్రశ్నించగా.. భారత్‌లో నెలకొన్న ఈ రాజకీయ వివాదం నవ్వు తెప్పించేదిగా ఉందని ఆయన భావిస్తున్నట్లు పేర్కొంది. మస్క్‌కు చెందిన 'ఎక్స్ఏఐఈ గ్రోక్ చాట్‌బాట్‌ను విడుదల చేసింది. ఈ మోడల్ భూమిపైన అత్యంత తెలివైన ఏఐ సాధనంగా మస్క్ అభివర్ణించారు. ఇటీవల యూజర్లు అడుగుతున్న ప్రశ్నలకు గ్రోక్ ఇచ్చిన సమాధానాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాయి. హిందీ యాసను సైతం ఈ ఏఐ చాట్‌బాట్ ఉపయోగిస్తుంది. అయితే, అందులో కొన్ని అభ్యంతరకర పదాలు ఉండటం వివాదానికి దారితీసింది. దీని పరిష్కారంపై కేంద్రప్రభుత్వం దృష్టిసారించింది. గ్రోక్ వివాదంపై ఎక్స్ ప్రతినిధులతో కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వశాఖ అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారని అధికార వర్గాలు తెలిపాయి. మరోవైపు.. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి పేరును గ్రోక్ సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు సృష్టించే వ్యక్తుల జాబితాలో చేర్చింది. దీనిపై దర్శకుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడంతో ఆయనకు క్షమాపణలు చెప్పింది. ఇకపై అలాంటి తప్పు జరగదని.. వాస్తవాల ఆధారంగానే సమాధానాలు అందిస్తామని పేర్కొంది.

ఆన్‌లైన్ మనీ గేమింగ్ వెబ్‌సైట్‌లపై డీజీజీఐ కొరడా

ఢిల్లీ: ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థల పై కేంద్రం కొరడా ఝుళిపించింది. అక్రమంగా నిర్వహిస్తోన్న 357 వెబ్‌సైట్లను ఆర్థిక శాఖ పరిధిలోని డీజీజీఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తం ఉండాలని, వాటిని ఎవరూ వాడొద్దని డీజీజీఐ హెచ్చరించింది. 'సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నాం. ఐటీశాఖ సమన్వయంతో 357 వెబ్‌సైట్‌లను బ్లాక్ చేశాం" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటితో పాటు బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌కు పాల్పడుతోన్న సుమారు 700 సంస్థలపై నిఘా ఉంచింది. దేశం వెలుపల ఈ తరహా సంస్థలు నడుపుతోన్న పలువురు భారతీయులపై డీజీజీఐ మరో ఆపరేషన్ చేపట్టింది. వారికి చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసింది. అలాగే ముగ్గురిని అదుపులోకి తీసుకుంది. "సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు బాలీవుడ్ సెలబ్రిటీలు, క్రికెటర్లు ఈ సంస్థల ప్రచారంలో పాల్గొంటున్నారని గుర్తించాం. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. వాటికి దూరంగా ఉండాలి. ఆ ప్లాట్‌ఫామ్‌లు వ్యక్తుల ఆర్థిక భద్రతను దెబ్బతీయవచ్చు. దేశ భద్రతను దెబ్బతీసే కార్యకలాపాలకు అవి పరోక్షంగా మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి" అని ఆర్థిక శాఖ హెచ్చరించింది.

ట్రంప్ కోసం ప్రార్థనలు చేసిన పుతిన్..!

ఢిల్లీ: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. రష్యాకు అనుకూలంగా ఆయన ప్రకటనలు, నిర్ణయాలు ఉంటున్నాయి. ఈ తరుణంలో వారి స్నేహం గురించి ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. గత ఏడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. పెన్సిల్వేనియాలో ప్రచారంలో ఉండగా 20 ఏళ్ల యువకుడు జరిపిన కాల్పుల్లో.. ట్రంప్ చెవికి స్వల్పంగా గాయమైంది. భద్రతా సిబ్బంది వెంటనే ట్రంప్ చుట్టూ రక్షణగా చేరి.. వేదికపైనుంచి దించి ఆస్పత్రికి తరలించారు. ఆ ఘటన అప్పట్లో సంచలనమైంది. ఆ విషయం తెలుసుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్.. ట్రంప్ క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. "పుతిన్ స్థానిక చర్చ్‌కు వెళ్లి, మత గురువును కలిసి, అధ్యక్షుడి కోసం ప్రార్థించారు. అధ్యక్షుడితో పుతిన్‌కు స్నేహం ఉంది. స్నేహితుడి కోసం ఆయన ప్రార్థించారు. ఇదే విషయాన్ని నేను ట్రంప్‌నకు చెప్పాను. పుతిన్ చర్య ఆయన హృదయాన్ని హత్తుకుంది" అని అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కోఫ్ ఓ పాడ్‌కాస్ట్‌లో భాగంగా వెల్లడించారు. గత ఏడాది ట్రంప్‌పై వరుసగా జరిగిన హత్యాయత్న ఘటనలపై గతంలో పుతిన్ స్పందించారు కూడా. "అమెరికా చరిత్రలోనే ఈసారి దురదృష్టకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఎన్నికల్లో ట్రంప్‌పై పోరాడేందుకు కొందరు అనాగరిక పద్ధతులు పాటించారు. ఆయన కుటుంబాన్ని, పిల్లలను లక్ష్యంగా చేసుకొని రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పించడం దిగ్భ్రాంతి కలిగించింది. పలుమార్లు ఆయనపై హత్యాయత్నాలు జరగడం విచారకరం. నా అంచనా ప్రకారం.. ఇప్పుడు ట్రంప్ ఏమాత్రం సురక్షితంగా లేరు. అయితే ఆయన తెలివైన వ్యక్తి. ముప్పును అర్థం చేసుకొని జాగ్రత్తగా ఉంటారని విశ్వసిస్తున్నా" అని అన్నారు.

రెండేళ్ల ఆలస్యం తర్వాత.. తేజస్‌కు అమెరికా ఇంజిన్లు

ఢిల్లీ: టారిఫ్ ఆందోళనల వేళ.. భారత్-అమెరికా మధ్య రక్షణ రంగ సహకారానికి సంబంధించి కీలక పురోగతి కనిపించింది. తేజస్ యుద్ధ విమానాల తయారీలో ముఖ్యమైన ఎఫ్-404 ఇంజిన్లు అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ ఏరోస్పేస్ నుంచి డెలివరీ కానున్నాయి. రెండేళ్ల ఆలస్యం తర్వాత అవి ఈనెల భారత్‌కు రానున్నాయి. ఈ ఏడాది మొత్తం 12 ఇంజిన్లు అందనున్నాయి.తేజస్ మార్క్ 1-ఎ యుద్ధ విమానాల్లో ఎఫ్-404 ఇంజిన్లు అత్యంత కీలకం. అయితే డెలివరీ జాప్యంతో హాల్ (హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్)లో తేజస్ యుద్ధ విమానాల తయారీ ప్రక్రియ నెమ్మదించింది. పాకిస్థాన్, చైనా నుంచి పొంచి ఉన్న ముప్పు, అలాగే డ్రాగన్ అత్యాధునిక ఫైటర్ జెట్లను రూపొందించి పాక్‌కు అందిస్తుంటే.. మనం ఇంజిన్ల కోసం వేచిచూడాల్సి రావడం ఆందోళనకు దారితీసింది. 2021లో కుదిరిన 761 మిలియన్ల డాలర్ల కాంట్రాక్ట్ ప్రకారం.. ఏటా 20 ఇంజిన్లు అందుతాయని సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలాఉంటే.. 98 కేఎన్ థ్రస్ట్ (కిలోన్యూటన్ల శక్తి) కలిగిన ఎఫ్-414 ఇంజిన్‌నూ అమెరికా నుంచి సమకూర్చుకోవాలని భారత్ తలపెట్టింది. మార్క్ 2లో వాటిని అమర్చాలని యోచిస్తున్నారు. అయితే వీటి సరఫరా కూడా ఇంకా మొదలుకాలేదు. ఇదిలాఉంటే.. ప్రస్తుతం ప్రపంచంలో సొంతంగా ఫైటర్ ఇంజిన్‌ను తయారుచేసే సత్తా అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనాలకే ఉంది. ఆ సామర్థ్యాన్ని సాధించేందుకు భారత్ 1984లోనే కావేరి ఇంజిన్ ప్రాజెక్టు చేపట్టింది. అణ్వస్త్ర పరీక్షల వల్ల అంతర్జాతీయ ఆంక్షలకు గురవడంతో ఈ ప్రాజెక్టు దెబ్బతింది. అయితే, 2016లో ఫ్రెంచి కంపెనీ శాఫ్రాన్ సహకారంతో 110 కేఎన్ శక్తి గల ఇంజిన్‌ను తయారీని తలపెట్టింది.

నాగ్‌పూర్ హింస వెనుక బంగ్లా హస్తం..! ఫడణవీస్ ఏమన్నారంటే?

నాగ్‌పూర్: మహారాష్ట్రలో నాగ్‌పూర్‌లో మార్చి 17న రెండు వర్గాల మధ్య చెలరేగిన హింసతో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలి సిందే. అయితే ఈ అల్లర్లలో బంగ్లాదేశీయుల హస్తం ఉందా అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉందని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ అన్నారు. ప్రస్తుతం దీనిపై ఏమీ చెప్పలేమని..దర్యాప్తు కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. దీని వెనుక ఉన్నది ఎవరైనా కఠిన చర్యలు తప్పవని అన్నారు. నాగ్‌పూర్‌లో నెలకొన్న హింసకు సంబంధించిన కారణాలపై మహారాష్ట్ర భాజపా అధ్యక్షుడు చంద్రశేఖర్ సమక్షంలో పోలీసు ఉన్నతాధికారులతో జరిగిన సమావేశం అనంతరం ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. హింసకు కారణమైన వారినుంచే ఆస్తి నష్టం మొత్తాన్ని వసూలు చేస్తామని ఫడణవీస్ పేర్కొన్నారు. వారు డబ్బు చెల్లించని పక్షంలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయిస్తామని అన్నారు. "మతపరమైన వస్తువులు దహనం చేసినట్లు కొంతమంది సోషల్ మీడియా వేదికగా తప్పుడు పుకార్లు వ్యాప్తి చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి కారణమైన 104 మందిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియాలో తప్పుడు వదంతులు వ్యాప్తి చేసి..అల్లర్లకు కారణమైన వారిని కూడా నిందితులుగా పరిగణిస్తాం. ఇప్పటి వరకు 66 పోస్టులను తొలగించాము" అని ఫడణవీస్ అన్నారు. మార్చి 17న నాగ్‌పూర్ లో కొందరు మతపరమైన వ్యాఖ్యలు చేయడంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. అనంతరం కొందరు ఉద్రిక్తతలను మరింత రెచ్చగొట్టేలా నినాదాలు చేయడంతో హింసాత్మకంగా మారింది. ఘర్షణలో 34 మంది పోలీసులు గాయపడ్డారని, ఇందులో ముగ్గురు డిప్యూటీ కమిషనర్లు ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. ఈ అల్లర్ల వెనుక బంగ్లాదేశీయుల హస్తం ఉండి ఉంటుందని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

లోహ వ్యర్థాలతో అందమైన ఆకృతులు.. సుందరంగా రైల్వే స్టేషన్ ముస్తాబు

ఢిల్లీ: లోహ వ్యర్థాలను ఎందుకూ పనికిరావని పక్కన పడేయకుండా.. వాటితో సుందరమైన ఆకృతులను రూపొందించారు ఉత్తర్‌ప్రదేశ్‌లోని కళాకారులు. బరేలీలోని ఇజ్జత్‌నగర్ రైల్వే స్టేషన్‌ను లోహవ్యర్థాలతో చేసిన శిల్పాలతో సుందరంగా ముస్తాబు చేశారు. డైనోసార్లు, పురివిప్పిన నెమళ్ల రూపాలను.. వాటితో అద్భుతంగా తీర్చిదిద్దారు. రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఎకో పార్క్‌లో ఏర్పాటు చేసిన ఈ కళారూపాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ఇజ్జత్ నగర్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు అధికారులు చెప్పారు.

లండన్‌కు.. ఎయిరిండియా సహా

ఇతర సర్వీసులు పునఃప్రారంభం

ఢిల్లీ: ఓ సబ్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదం కారణంగా లండన్‌లోని హీత్రో విమానాశ్రయాన్ని అనేక గంటలపాటు మూసివేసిన విషయం తెలిసిందే. తాజాగా పరిస్థితులు మెరుగుపడటంతో విమాన సర్వీసులను పునరుద్ధరించారు. ఈ క్రమంలో హీత్రో విమానాశ్రయానికి రాకపోకలను పునఃప్రారంభించినట్లు ఎయిరిండియా వెల్లడించింది. దీంతోపాటు వర్జిన్ అట్లాంటిక్, బ్రిటిష్ ఎయిర్‌వేస్‌లు కూడా షెడ్యూల్ ప్రకారమే సర్వీసులు నడిపించినట్లు తెలిపాయి. ఎయిరిండియా విమానం ఏఐ111తోపాటు లండన్‌కు రాకపోకలు సాగించే అన్ని విమానాలు షెడ్యూల్ ప్రకారమే నడుస్తున్నాయని ఎయిరిండియా వెల్లడించింది. దీంతోపాటు ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించిన ఏఐ161 కూడా అక్కడి నుంచి బయలుదేరుతుందని తెలిపింది. దిల్లీ నుంచి లండన్‌కు ఎయిరిండియా నిత్యం ఆరు విమాన సర్వీసులు నడిపిస్తోంది. ఇక మనదేశం నుంచి బ్రిటిష్ ఎయిర్‌వేస్ మొత్తం ఎనిమిది విమానాలు లండన్‌కు నడిపిస్తుండగా.. ఇందులో మూడు ముంబయి, రెండు దిల్లీ నుంచి సేవలందిస్తున్నాయి. మిగతావి ఇతర ప్రాంతాలనుంచి ఉన్నాయి. వర్జిన్ అట్లాంటిక్ కూడా దిల్లీ, ముంబయి, బెంగళూరు నుంచి మొత్తం ఐదు సర్వీసులు నడిపిస్తోంది. హీత్రోలో నెలకొన్న పరిస్థితులతో సాధ్యమైనన్ని ఎక్కువ సర్వీసులను నడిపించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈ క్రమంలో కొంత ఆలస్యం కావచ్చని బ్రిటిష్ ఎయిర్‌వేస్ వెల్లడించింది.

▪ 2లక్షల మందికి అసౌకర్యం..

హీత్రో ఎయిర్‌పోర్టుకు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో వందలాది విమాన సర్వీసులు రద్దయ్యాయి. దీంతో సుమారు 2లక్షల మంది ప్రయాణికులపై ప్రభావం పడినట్లు అంచనా. దీంతోపాటు 4వేల టన్నుల కార్గో రవాణా కూడా నిలిచిపోయింది. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు రావద్దని, రీషెడ్యూల్ కోసం సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. విమాన సర్వీసులు పునరుద్ధరించినప్పటికీ.. సాధారణ పరిస్థితులు ఏర్పడేందుకు రెండు, మూడు రోజులు పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

డాలర్‌ను బలహీనపరిచే ప్రయత్నం

భారత్ చేయలేదు: కేంద్ర మంత్రి

ఢిల్లీ: డాలర్‌ను బలహీనపరిచే ప్రయత్నం భారత్ చేయలేదని విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్వెల్లడించారు. అటువంటి ప్రయత్నాల్లో తమ జోక్యం లేదని స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో హెచ్చరించారు. "బ్రిక్స్.. రెండు దశాబ్దాల కాలంగా సభ్యత్వం, ఎజెండా ఆధారంగా విస్తరిస్తోన్న వేదిక. అంతర్జాతీయ సమాజంలో బ్రిక్స్ కార్యకలాపాలపై అవగాహన పెంచేలా మా ప్రయత్నాలు ఉన్నాయి. ఈ కూటమి తన సభ్యుల ఉమ్మడి ఆందోళనను ప్రతిబింబిస్తుంది. ప్రపంచ దేశాలతో కలిసి ముందుకువెళ్తుంది. ఈ గ్రూప్ సమావేశాలు, చర్చలు ప్రపంచ క్రమాన్ని రూపొందించి, కలిసి పనిచేయడంపై లక్ష్యంగా ఉంటాయి. డాలర్ బలహీనపరిచే ప్రయత్నాల్లో, బ్రిక్స్‌కు కామన్ కరెన్సీని తీసుకురావడంలో భారత్ ప్రమేయం లేదు" అని ట్రంప్ సుంకాల ముప్పు గురించి పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు జైశంకర్ సమాధానం ఇచ్చారు. డాలర్‌పై దాడి చేయడం భారతదేశ ఆర్థిక, రాజకీయ, వ్యూహాత్మక విధానంలో భాగం కాదని అమెరికాతో జరిపిన ద్వైపాక్షిక చర్చలలో భారత్ ఇదివరకే స్పష్టం చేసింది. గతేడాది అక్టోబరులో రష్యాలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరిగిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీ రూపొందించడంపై దృష్టిసారించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం కూటమిలోని దేశాలు డిజిటల్ కరెన్సీ వాడుకునేందుకు భారత్‌తో కలిసి రష్యా పని చేస్తోందన్నారు. సభ్య దేశాలు కొత్త ఆర్థిక సాధనాలను వినియోగించుకోవాలని పుతిన్ కోరారు. దీనిపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నామన్నారు. కాగా అట్లాంటిక్ కౌన్సిల్‌కు చెందిన జియో ఎకనామిక్స్ సెంటర్ గత సంవత్సరం చేసిన అధ్యయనంలో బ్రిక్స్ దేశాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా డాలర్‌పై ప్రపంచ దేశాలు ఆధారపడటాన్ని పూర్తిగా తగ్గించలేవని వెల్లడించింది. ఈ నేపథ్యంలో బ్రిక్స్ సభ్యులు డాలర్‌కు బదులు మరో కరెన్సీని తీసుకొస్తే ఆ దేశాలపై 100 శాతం సుంకం విధిస్తానని ట్రంప్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు చేశారు.

రెవెన్యూ జేఏసీ కృషి ఫలితంగానే 10,954 జీపీఓ పోస్టుల మంజూరు: జేఏసీ చైర్మన్

విశ్వంభర, హైదరాబాద్: రెవెన్యూ జేఏసీ కృషి ఫలితంగానే 10,954 జీపీఓ పోస్టుల మంజూర అయ్యాయని జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి అన్నారు. సీఎంకు, రెవెన్యూ మంత్రికి ధన్య వాదాలు తెలిపారు. తెలంగాణ రెవెన్యూ జేఏసీ కృషి ఫలితంగానే రాష్ట్రంలో 10,954 గ్రామ పాలన అధికారుల(జీపీఓ) పోస్టులు మంజూరు అయ్యాయని చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ పాలన అధికారుల వ్యవస్థను అందు బాటు లోకి ప్రభుత్వం తెస్తుందన్నారు. పొంగులేటిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదం.. అడిషనల్ డీసీపీ మృతి

విశ్వంభర, హైదరాబాద్: హయత్‌నగర్‌లోని లక్ష్మారెడ్డిపాలెం వద్ద శనివారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో అడిషనల్ డీసీపీ బాబ్జి మృతి చెందారు. లక్ష్మారెడ్డిపాలెం మైత్రి కుటీర్‌లో నివాసముంటున్న బాబ్జి.. ఉదయపు నడకకు వెళ్లారు. ఈ క్రమంలో విజయవాడ జాతీయ రహదారి దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీపీ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డీలిమిటేషన్ పై కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు: ఎంపీ ఈటెల

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : డీలిమిటేషన్ మీద ఇప్పటివరకు కేంద్రం ఎలాంటి ప్రకటన చేయలేదు, పిల్ల పుట్టకముందే కుళ్ళ కుట్టినట్టు ఉంది ప్రతిపక్షాల తీరు అని ఎంపీ ఈటెల రాజేందర్? విమర్శించారు. ప్రాంతీయ పార్టీలు ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను కేంద్రప్రభుత్వం మీద ఎగదోసి పబ్బం గడుపుకొనే ప్రయత్నం తప్ప మరోటి కాదన్నారు. వీరికి నిజాయితీ, చిత్తశుద్ధి లేదు. స్వార్థ రాజకీయాలకోసం రెచ్చగొాడుతున్నారని వీరికి నీతి జాతి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిఆర్?ఎస్? ఒకే తాను ముక్కలు అధికారం కోసం అర్రులు చాచే వాళ్లు అని, బీజేపీ ప్రజలకోసం ఆలోచన చేస్తే వీళ్లు సొంత ప్రయోజనాల కోసం ఆలోచన చేస్తారని పేర్కొన్నారు. జనాభా నియంత్రణ చేసిన దక్షిణ భారతదేశ రాష్ట్రాలకి ప్రోత్సహించే విధంగా నిర్ణయాలు ఉంటాయి తప్ప, నిరుత్సాహపరిచే విధంగా ఉండవని, ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే మాట్లాడడం మంచిపద్ధతి కాదన్నారు. కేంద్రం విధి విధానాలు ప్రకటించినప్పుడు మాట్లాడితే మంచిదని, దేశ పురోగమనంలో పాలుపంచుకోవాలని పిలుపునిస్తున్నామన్నారు. దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశం కోణంలో ఆలోచన చేయాలి తప్ప సంకుచిత ఆలోచన చేయవద్దని, కాంగ్రెస్ కూడా ప్రాంతీయ పార్టీ స్థాయికి దిగజారింది. బీజేపీ ప్రోగ్రసివ్‌గా ఆలోచిస్తుందని ప్రోగ్రసివ్ స్టేట్స్‌కి మద్దతుగా ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రచారాలను నమ్మి సభలు పెట్టడం సరికాదన్నారు. హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలు చేసి కుప్పకూలిపోయిందని, తెలంగాణలో కూడా ఈ అబద్ధపు ప్రచారాలు నిలవరించే ప్రయత్నం చేశామన్నారు. గొప్ప రాష్ట్రంగా ఉన్న కర్ణాటకని కాంగ్రెస్ ఖతం పట్టించిందని, రాష్ట్రాలను దిగజార్చి ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసి అప్పులు పుట్టని రాష్ట్రాలలుగా చేశారని మండి పడ్డారు. అదిలాబాదు పార్లమెంట్ లో 14 లక్షల ఓట్లు ఉన్నారని, మల్కాజిగిరిలో 38 లక్షల ఓట్లు ఉన్నారని, పట్టణీకరణ చాలా వేగంగా జరుగుతుందని,ఈ అంతరాన్ని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మారుస్తారంటూ అబద్ధపు ప్రచారాలు చేశారు. ఆ శక్తి ఎవరికీ లేదు సాధ్యం కాదని తెలిసినా కూడా మోసకా రులు, డిలిమిటేషన్ మీద చేస్తున్నది తప్పుడు ప్రచారం, మోసపు మాటలు నమ్మవద్దని సూచించారు.

ఓటమి భయంతో స్టాలిన్‌విభజన కుట్రలు : ఎంపీ అరవింద్?

తమిళనాడు ఎన్నికలలో డీఎంకే పార్టీ ఓడిపోబో తుందని, అందుకే డీలిమి టేషన్ పై సీఎం స్టాలిన్ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఎంపీ ధర్మపురి అరవింద్ మండి పడ్డారు. శనివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన దక్షిణ భారత దేశం వెనుకబడి పోతుందంటున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు నష్టమని మాట్లాడుతున్నారు. డీలిమిటేషన్? తతో తమిళనాడుకు కొద్దిమేర మాత్రమే నష్టం జరుగుతుంది. తమిళనాడు మినహా దేశంలో, ఏ దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగదని పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్ర అంశాన్ని మాత్రమే బూచిగా చూపి దక్షిణాదికేదో జరుగుతున్నట్టు స్టాలిన్ ప్రచారం చేయడం కోడిగుడ్డు మీద ఈకలు పీకడమేన్నారు. 1971 దేశ జనాభా 41 కోట్లు ఉంటే, ఇప్పుడు సుమారు 140 కోట్లకు పెరిగింది. దేశంలో ముస్లిం జనాభా ఏడువందల శాతం పెరిగింది. హిందువుల జనాభా 300 శాతం పెరిగింది. అసలు సమస్య ఉత్తరాది దక్షిణాది రాష్ట్రాలు కాదని, దేశంలో ముస్లింల సంఖ్య పెరగడమే వ్యాఖ్యానించారు.

విపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు నమ్మరు : ఎంపీ లక్ష్మణ్?

కాంగ్రెస్?పార్టీ ఉనికి రోజు రోజుకు పడిపోతుండటంతో ప్రజల నుంచి సానుభూతి పొందేందుకు డిలిమిటేషన్?పేరుతో డిఎంకె, బీఆర్ఎస్? వంటి పార్టీలను వాడుకుంటుందని ఎంపీ లక్ష్మణ్?ఆరోపించారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పెంపుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించలేదని, ఎందుకు విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయో అర్ధంకావడం లేదన్నారు. గతంలో ఈ పార్టీలే కేంద్రం ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ, రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేశాయి. వాటిని ప్రజలు నమ్మకపోవడంతో ప్రస్తుతం డిలిమిటేషన్ కింద దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందంటూ కాంగ్రెస్ సరికొత్త కుట్రలకు తెరలేపింది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను ముందు పెట్టి ఉత్తర-దక్షిణ భారతదేశం మధ్య విభజన తీసుకొచ్చేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత ఉండాలి

కె. నరసింహ ఎస్పీ

విశ్వంభర, సూర్యాపేట : బహిరంగంగా మద్యం తాగడం, ధూమపానం (సిగరెట్) చేయడం, ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మడం, లాంటివి చట్టరీత్య నేరం అని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచాం అని, అక్రమ సిట్టింగ్ లు, బహిరంగంగా మద్యం తాగడం, సిగరెట్ తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది అని ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మకాలు చేయవద్దు. ఇలాంటి వాటికి పిల్లలు అలవాటు పడి తప్పుడు మార్గం లోకి వెళ్ళే అవకాశం ఉన్నది అని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరికీ సామాజిక బాధ్యత ఉండాలని ఇలాంటివి బహిరంగంగా చేయడం మానుకోవాలని అన్నారు. బహిరంగంగా మద్యం తాగడం ఎదుటివారికి ఇబ్బంది కరంగా ఉంటుంది ఇలాంటివి చేయడం బాధ్యతగల పౌరుల లక్షణం కాదు అన్నారు. పట్టణ న్యూసెన్స్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తాం అన్నారు.మైనర్ పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తుల లాంటి మత్తు పదార్థాలను అమ్మవద్దు అని హెచ్చరించారు. వీటి వల్ల పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నదని, పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది అని గుర్తు చేశారు.

శాంతినికేతన్ అప్పర్ ప్రైమరీ స్కూల్ 35వ వార్షికోత్సవం

విశ్వంభర, హైదరాబాద్ : పాతబస్తీ గౌలిపుర డివిజన్ అంబికా నగర్ శాంతినికేతన్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 35వ వార్షికోత్సవం ప్రిన్సిపల్ విమల. రంగారావు ఆధ్వర్యంలో పలు సాంస్కృ తిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ పాఠశాల హెడ్ మాస్టర్లు. రామ్మోహన్. హరి. శివ ప్రసాద్ హాజరయ్యారు. పలువురు మాట్లా డుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అనంతరం ఆరవ, ఏడవ తరగతి విద్యార్థులు ప్రధాన ఉపాధ్యా యులు మధుసూదన్‌కు ఘనంగా సన్మానించారు. ఈఉపాధ్యా యులు సిద్ధ రామేశ్వర శర్మ. లక్ష్మీ .సారిక. రేణుక. పాల్గొన్నారు.

స్టేట్ కౌన్సిల్ మెంబర్‌కు ఘన సన్మానం

విశ్వంభర, చేవెళ్ల : భారతీయ జనతా పార్టీ నూతనంగా ఎన్నుకోబడ్డ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొలను ప్రతాపరెడ్డినీ కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భవి ష్యత్తులో ఇంక ఎన్నో ఉన్నత పదవులు పొందాలని అన్నారు. బిజెపి నాయకులు జయశంకర్, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు భాజపా న్యాయం చేస్తుంది

-కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

విశ్వంభర, హైదరాబాదు: ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజ్యసభ ఎంపీ డా లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ కార్పొరేటర్లతోతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ డీలిమిటేషన్ పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయిఅన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నా పార్టీ బీజేపీ దక్షిణ భారతదేశానికి ఎక్కడ? అన్యాయం జరగదు దక్షిణ భారత అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది. దక్షిణ భారతదేశానికి సంబంధించి వీళ్ల సర్టిఫికెట్ అవసరం లేదు అన్ని ప్రాంతాలకు బీజేపీ సమ న్యాయం చేస్తోంది. స్టాలిన్ కు దురద పుడితే రేవంత్, కేటీఆర్ వెళ్లి గొకుతున్నారు. డీలిమిటేషన్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే లేని పోని హడావుడి చేస్తున్నారు .తమ స్వార్థ రాజకీయాల కోసం కేంద్రం మీద బురద చల్లుతున్నారు.

ఉత్తర భారతీయ సమాజ సేవ సంఘం ప్రజలకు అండగా ఉంటుంది

విశ్వంభర, హైదరాబాదు : ఉత్తర భారతీయ సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో హోలీ మిలన్ కార్యక్రమాన్ని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రవికుమార్ భగేల్ అధ్యక్షతన జరిగింది. ఉత్తరప్రదేశ్ బీహార్ ఒరిస్సా కి చెందిన ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో వివిధ పనులు చేసుకుంటూ వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు, వారి సంక్షేమాన్ని గురించి ఈ ఉత్తర భారతీయ సమాజ సేవ సంఘం ఏర్పడడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిషన్ కన్నయ్య పాల్ సుప్రీం కోర్ట్ అడ్వకేట్ నేషనల్ ప్రెసిడెంట్ సమాజ్ వాది అడ్వకేట్ ఫారం, జక్కుల వంశీకృష్ణ న్యాయవాది, ప్రొఫెసర్ వెంకట్ రాజయ్య, పి వై మల్లేశం. పొట్ట చేతిలో పట్టుకొని వాళ్ల రాష్ట్రాల ని వదిలి తెలంగాణ రాష్ట్రానికి వచ్చి వివిధ పనులు చేసుకుంటూ వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు వారి సంక్షేమం కోసం వారితో పాటు ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో .రాజేందర్ రవికుమార్ బాఘే. మునా యాదవ్. హరికేష్ యాదవ్. కమలేష్ యాదవ్. శశి ప్రభ బఘేల్. వివేక్ కుమార్ బఘేల్. చావి బఘేల్. ధృవ్ బఘేల్, రవీందర్ పాల్. అరుణ్ పాల్. మాజీ సైనికోద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష కిలోమీటర్ల రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

విశ్వంభర, సిద్దిపేట : తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ, డీఎస్పీ అధినేత విశారదన్ మహారాజు నేతృత్వంలో ఏప్రిల్ 14న అదిలాబాద్ నుంచి లక్ష కిలోమీటర్ల 'మా భూమి' రథయాత్ర ప్రారంభం కానుందని ఆ పార్టీ జిల్లా రీజినల్ ఇన్‌ఛార్జి శ్రీకాంత్ మహారాజ్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లక్ష కిలోమీటర్ల రథయాత్ర పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీ పీడిత ప్రజలు రథయాత్రకు అన్నివిధాలుగా సహకరించాలని కోరారు. విశారదన్ ఆధ్వర్యంలోనే బహుజన రాజ్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. భ్రష్టుపట్టిన అగ్రకుల రాజకీయాలను చీల్చిచెండాడే సమయం ఆసన్నమైందన్నారు. బాధిత వర్గాలు నిరంతరం మేల్కొనే ఉండాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర నాయకురాలు మంద జ్యోతి, ప్రసన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి డీబీ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చందు, అరుణ్ యాదవ్, భిక్షు, ఎల్లన్న, దీపక్, బాబు, డీఎస్‌యూ జిల్లా కన్వీనర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నిరంతర ప్రక్రియగా అన్నదానం

ప్రశంసలు అందుకుంటున్న మనం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు

విశ్వంభర, నార్కెట్‌పల్లి : మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతిరోజు నిరుపేదలకు, నిస్సహాయకులకు వందమంది ఆకలి తీరుస్తుంది. మనం స్వచ్ఛంద సంస్థ ఎంతోమంది కడుపు నింపుతూ సంస్థ మెదలు పెట్టినప్పటి నుంచి తన వంతుగా రావుల శ్రీను 20 బస్తాల బియ్యం సంస్థకి దానం చెయ్యడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. తన భార్య పుట్టినరోజు సందర్భంగా ఇంకా ఈ మహా పుణ్యం అన్నదానం కార్యక్రమం కి ఎంత వీలు ఐతే అంత చెయ్యానికి నేను సిద్ధం అని తెలియజేశారు. మనం స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకుడు దైదా నాగరాజు రావుల శ్రీను కి అభినందలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుంటూరి ఈశ్వర్, అభి, నరేందర్, నవీన్, మనోజ్ తదితులున్నారు.

విద్యాశాఖకు 15% బడ్జెట్ కేటాయించాలని ఏబీవీపీ డిమాండ్

విశ్వంభర, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మేడ్చల్ జిల్లా మైసమ్మగూడ అఖిల భారతీయ, శాఖ అధ్వర్యంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టినటువంటి విద్యారంగ బడ్జెట్ 7.53 శాతం ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ రేగోడ్ నగేష్ మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా విద్య వ్యవస్థలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సవరించి 15% నిధులు విద్యారంగానికి కేటాయించాలి అలాగే పెండింగ్ లో ఉన్న బకాయలను కూడా విడుదల చేయాలి అని విద్యార్థుల కోసం డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మృత్యుంజయ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగేంద్ర భాగ్యనగర కార్యవర్గ సభ్యుడు వివేక్ తదితరులు కార్యకర్తలు వినయ్,కొండల్,శివ పాల్గొన్నారు.

సికిల్ సెల్ అనిమియాపై అవగాహన

విశ్వంభర, నెల్లికుదురు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సికిల్ సెల్ అనీమియా పై మెడికల్ ఆఫీసర్ డా.రమ్య శనివారం ఏఎన్ఎం లకు ఆశ వర్కర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమ్య పలు సూచనలు చేస్తూ.. సికిల్ సెల్ అనిమియా వ్యాధి సోకిన వారికి కీళ్ల వద్ద,చాతి వద్ద,నడుము దగ్గర నొప్పులు అధికంగా ఉంటాయని,చేతులు కాళ్లు పాపులకు గురవుతాయని,పెరుగుదలలో జాప్యం ఆవహిస్తుందని తెలిపారు.ఈ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శాంతమ్మ, పిహెచ్ఎన్ రజని,సూపర్వైజర్లు వసంత షాహిన్ సుల్తానా పాల్గొన్నారు. 54

చేనేత బడ్జెట్ సవరించాలని కార్మికుల నిరసన

- చేనేత సంక్షేమానికి, హామీల అమలుకు తగిన నిధులు కేటాయించాలి వనం శాంతికూమార్
- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు

విశ్వంభర, మోత్కూర్ : చేనేత సంక్షేమానికి, హామీల అమలుకు ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవని, వెంటనే సవరించి తగిన నిధులు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికూమార్ డిమాండ్ చేసారు. శనివారం రోజున మోత్కూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఉపాధి కల్పిస్తామని, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేతన్న కుటుంబాలను ఆదుకుంటామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమానికి, హామీల అమలుకు దాదాపు రెండు వేలకోట్ల రూపాయలు కేటాయించ వలసిన ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేవలం, రూ 371 లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని, ఈ కొద్దిపాటి బడ్జెట్ తో ఇచ్చిన హామీలు ఎట్లా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. అధికారం కోసం హామీలు ఇవ్వడం తప్ప, కార్మికులకు ఉపాధి కల్పించి సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలనే చిత్త శుద్ధి ప్రభుత్వానికి లేదని నిమర్శించ్చారు. ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్న తరుణంలో కార్మికులను ఆదుకోవలసిన భాద్యత ప్రభుత్వం పై ఉందని, వెంటనే బడ్జెట్ సవరించి ఇచ్చిన హామీల అమలుకు కావలసిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, చేనేత నాయకులు పసునూరి యాదయ్య, తాటి లక్ష్మణ్, రేగోటి శ్రీనివాస్, పసునూరి రమేష్, రవి, పోచం నర్సింహా, జెల్ది సోమయ్య, తవిటి హరినాద్, గుర్రం అంబదాస్, పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి సేవ

విశ్వంభర, పరిగి: వైభవంగా పల్లవి సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాం బండ ఆలయ ఈవో బాల నర్సయ్య , చైర్మన్ మహిపాల్ రెడ్డి తెలిపారు. కుల్క చర్ల మండల పరిధిలోని పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం వైభవంగా స్వామివారి పల్లకి సేవ కార్యక్ర మం కొనసాగించారు. భక్తులు అత్యంత భక్తి భవంతో పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో బాల నర్సయ్య, చైర్మన్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తులు అత్యంత భక్తి భవంతో పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. దైవభక్తితో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు. అర్చకులు పాండు శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజ్ పనులను వెంటనే ప్రారంభించాలి

బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈరోజు జరిగిన చర్చలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ నిర్మాణ పనులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం 20 ఎకరాల స్థలాన్ని సేకరించడం జరిగిందని, దానికి సంబంధించి హెచ్ఎండిఏ పరిధిలో ఉండగా ఇప్పటికే జీవో కూడా విడుదల చేయడం జరిగిందని, కాబట్టి ప్రభుత్వం వెంటనే కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

AYUSHMAN REHABILITATION CENTER
RESTORE - RENEW - REJOICE
AYUSHMAN
REHABILITATION CENTER
Neuro Rehab | Cardio Rehab | Ortho Rehab
Geriatric Care | Long Term Acute Care | Palliative Care
Grand Opening
Hearty Welcome
MAR 23
Dr. GVKR Goud
M.B.B.S. (Osmania)
MD Gen. Medicine (Gandhi)
DM Neuro (NIMS)
Consultant Neuro Physician
Dr. M.Rajender Reddy
M.B.B.S, MD Anaesthesiologist
Fellowship in Pain Medicine
Fellowship in Critical Care
Consultant Pain Medicine & Critical Care Specialist
Dr. B.Vijay Kumar
BPT,MPT, Neuro (NIMS),
COMT, NDT,
Consultant Neuro Physiotherapist
Dr. K.Krishna Reddy
M.B.B.S, DA, FUGRA, FIPM
Consultant Anaesthesiologist &
Critical Care Specialist
PLOT NO 97, FCI COLONY -7,VANASTHALIPURAM, HYD-70
Contact: 9010105108 | www.ayushmanrehab.com